ఈనాడు కర్నూలు

మంగళవారం 15 ఆగస్టు 2017 16 పేజీలు





త్యాగధనుల స్ఫూర్తి పతాక.. ఆడాలి రెపరెప: కర్నూలులో కోల్స్ చర్చి యూత్ ఆధ్వర్యంలో 100 మీటర్ల జాతీయ పతాకంతో ర్యాలీ, స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు సిద్ధమైన పోలీసు కవాతు మైదానం 16లో


వెన్న దొంగవయ్యా.. వెన్నెల వెలుగు నీవయ్యా..



కృష్ణాష్టమి పర్వదినాన్ని జిల్లావాసులు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. సోమ, మంగళవారాల్లో ఈ పండుగను జరుపుకొంటున్నారు. పలుచోట్ల అబాలగోపాలం ఉట్టి వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. చిన్ని కృష్ణులు, గోపికలు కుటుంబసభ్యులను మురిపిస్తున్నారు.

పారదర్శకతకు సెలవిచ్చేశారు




Proceeding of Mandal Educational Officer,Peapully
Present: K.Srinivasulu M.A.B.Ed.,

సీసీఎల్ మంజూరుకు ప్యాపిలి విద్యాధికారి ఇచ్చిన ప్రొసీడింగ్ కాపీ

- ✦ రెండేళ్ల క్రితం ప్రజాసాధికార గణన విధులు
- ✦ నిబంధనలకు వ్యతిరేకంగా సీసీఎల్ మంజూరుకు ప్రొసీడింగ్స్
- ✦ పట్టించుకోని విద్యాశాఖ ఉన్నతాధికారులు

కర్నూలు విద్య, న్యూస్‌టుడే: విద్యాశాఖలో నిబంధనల ఉల్లంఘన యథేచ్ఛగా జరుగుతోంది. విద్యావ్యవస్థను బలోపేతం చేయడంలో మండల విద్యాధికారుల(ఎంఈవో) పాత్ర కీలకం. వీరితీరు తరుచూ వివాదాస్పదమవుతుండటంతో వ్యవస్థపైనే ఆ ప్రభావం పడుతోంది. 2015లో ప్రజాసాధికార గణనలో పాల్గొన్న ఉపాధ్యాయులు ఆదివారం, ప్రభుత్వ సెలవు రోజుల్లోనూ విధులు నిర్వహించారంటూ సీసీఎల్ మంజూరు చేశారు. రెండేళ్ల క్రితం విధుల్లో భాగంగా పనిచేసిన వారికి ఇప్పుడు సెలవులు మంజూరు చేయడం ఏమిటని ఇతర మండల విద్యాధికారులు మండిపడుతున్నారు. ఇలాంటి సెలవులు మంజూరు చేసేటప్పుడు కచ్చితమైన సమాచారం సంబంధిత అధికారికి ఉన్నప్పుడు మాత్రమే చేయవచ్చు. విధుల్లో పాల్గొన్నట్లు గుర్తించిన రోజు నుంచి ఆరు నెలలలోపు కాంపెన్సేటరీ క్యాజువల్ లీవ్(సీసీఎల్) ఇచ్చే అధికారం డ్రాయింగ్ అధికారికి ఉంటుంది. గుట్టుచప్పుడు కాకుండా ఇచ్చిన ప్రొసీడింగ్ బహిర్గతం కావడంతో ఇతర మండలాలకు చెందిన ఉపాధ్యాయులు, ఎంఈవోలపై ఒత్తిడి తీసుకొస్తున్నారు. ఈ విషయం జిల్లా విద్యాధికారులకు తెలిసినా పట్టించుకోవడం లేదని ఉపాధ్యాయ సంఘాలు విమర్శిస్తున్నాయి. నిబంధనలకు వ్యతిరేకంగా ఇచ్చిన ప్రొసీడింగ్‌కు అడ్డుకట్ట వేయకపోతే విద్యార్థులు ఉపాధ్యాయుల బోధనకు దూరమయ్యే అవకాశం ఉందని విద్యావేత్తలు, తల్లిదండ్రులు పేర్కొంటున్నారు.

■ సర్వేలో విద్యాశాఖ నుంచి సుమారుగా రెండువేల మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు. వీరందిరికీ ఒక్కొక్కరికి ఏడు రోజులు సీసీఎల్ మంజూరు చేస్తే, మొత్తంగా 14 వేల రోజులు ఉపాధ్యాయులు బోధనకు దూరమయ్యే అవకాశం ఉంది.

■ జిల్లా వ్యాప్తంగా 2016 యుడైస్ ప్రకారం ప్రాథమిక పాఠశాలల్లో 5,552 మంది, ప్రాథమికోన్నతలో 2,130 మంది, ఉన్నత పాఠశాలల్లో 7,454 మంది ఉపాధ్యాయులు విధులు నిర్వహిస్తున్నారు. ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు (మిగతా 10లో)

రేపు బాలకృష్ణ పర్యటన ఖరారు



నంద్యాల పాతపట్టణం, న్యూస్‌టుడే: నంద్యాల ఉప ఎన్నికల సందర్భంగా సినీ నటుడు, హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ పర్యటన ఈ నెల 16న బుధవారం ఖరారైంది. నంద్యాల మండలంలో ఉదయం 9 గంటలకు వెంకటేశ్వరాపురం, అక్కడి నుంచి 9:30 గంటల బొమ్మలసత్రం, 9:40 గంటలకు కోవెలకుంట్ల జంక్షన్, రైతునగరం 10 గంటలకు, అక్కడి నుంచి కానాల గ్రామంలో 10:20కు చేరుకుంటారు. గోస్పాడు మండలంలోని చింతకుంట్లకు 9:40 గంటలకు, జూలేపల్లె, పసురపాడు మీదుగా గోస్పాడులో 11:45 గంటలకు చేరుకుంటారు. అక్కడి నుంచి జిల్లెల గ్రామానికి మధ్యాహ్నం 12:30 గంటలకు కానాలపల్లె 1:00, దీబగుంట 1:30 గంటలకు చేరుకుంటారు. అక్కడి నుంచి నంద్యాల మండలం అయ్యలూరుమెట్టకు 2:30 గంటలకు, పట్టణంలోని నూనెపల్లె, రైల్వేస్టేషన్, వై జంక్షన్, పద్మావతినగర్, సంజీవనగర్, గాంధీచౌక్, నడిగడ్డ, ఎన్టీఆర్ షాదీఖానాకు రాత్రి 7:30 గంటలకు చేరుకుంటారు.

శిల్పా.. మౌనమేలనోయి

✦ ప్రచారానికి దూరం.. వైకాపా శ్రేణుల్లో గుసగుసలు



నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: నంద్యాల ఉప ఎన్నికల ప్రచారానికి వైకాపా అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డి సోదరుడు శిల్పా చక్రపాణిరెడ్డి గత కొన్ని రోజులుగా దూరంగా ఉంటున్నారు. ఈ నెల 2న తెదేపాను వీడి వైకాపాలో చేరుతున్నట్లు ప్రకటించిన ఆయన మరుసటి రోజు నంద్యాల పట్టణంలో వైకాపా అధ్యక్షుడు జగన్ నిర్వహించిన బహిరంగ సభలో ఆ పార్టీలో చేరి ఏకంగా తన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఇక అంతటితో ఊరుకోకుండా 'ఆట మొదలైందని' చెప్పారు. కానీ ఆ తర్వాత వైకాపా ప్రచారంలో ఎక్కడా కనిపించడం లేదు. దీనిపై ఆ పార్టీ శ్రేణుల్లో గుసగుసలు మొదలయ్యాయి. తమ పార్టీ అధినేత జగన్ నియోజకవర్గంలో నిర్వహిస్తున్న రోడ్ షోల్లో ఎక్కడా ఆయన కనిపించడం లేదని అనుకుంటున్నారు. తెర వెనుక కీలక రాజకీయం చేస్తున్నట్లు పార్టీ నాయకులు చెబుతున్నా, అదే పార్టీలోనే భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అన్న వెంటనే ఉంటానని చెబుతూ అధికార పార్టీని, పదవిని వీడిన చక్రపాణి ప్రచారానికి దూరంగా ఉండటమేమిటని కార్యకర్తలు అనుకుంటున్నారు. ఆరు రోజులుగా జగన్ రోడ్ షోతో పాటు ఎక్కడ కూడా ఇంటింటి ప్రచారం చేయడంగాని, సభలు, సమావేశాల్లో పాల్గొనకపోవడంపై వైకాపాలోనే చర్చ జరుగుతోందని ఆ పార్టీ నాయకులు అంటున్నారు. పార్టీలో చేరిన తర్వాత మూడు, నాలుగు సందర్భాల్లో తప్ప ఎక్కడా బయట కనపడకపోవడంపై పార్టీలో పెద్ద చర్చ సాగుతోంది.

కుంగుబాటుకు గ్రహపాటు



- ✦ పెద్దాసుపత్రిలోని మానసిక వైద్య విభాగం నిర్వహణ ఘోరం
- ✦ వైద్యులు లేక రెండేళ్లుగా ఇబ్బందులు
- ✦ కనీసం వార్డు నిర్వహించలేని దుస్థితి
- ✦ మానసిక జబ్బులతో బాధపడుతున్నవారేమో జనాభాలో 15 శాతం

కర్నూలు వైద్యాలయం, న్యూస్‌టుడే : సర్వజన వైద్యశాలలో మానసిక వైద్యం లోపించింది. ఇక్కడి పరిస్థితులను చూస్తే రోగులు మరింత కుంగుబాటుకు గురవడం ఖాయం. మెరుగైన చికిత్సలు అందించే వైద్యులు లేకపోవడం తోడు వార్డులో కనీస పారిశుద్ధ్యం.. ఆహ్లాదకర వాతావరణం కనిపించడం లేదు. చిరిగిన పరుపులు దర్శనమిస్తుండటంతో రోగులు లోపలకు అడుగు పెట్టకుండానే పరుగుతీసే దుస్థితి.. ఓపీలోనూ మెరుగైన వైద్యం అందించలేని పరిస్థితి చూస్తే ఈ విభాగంపై వైద్యాధికారులకు ఎంత శ్రద్ధ ఉందో అర్థమవుతుంది.

జిల్లా జనాభా సుమారు 43 లక్షలు. ఈ జనాభాలో మానసిక జబ్బులబారిన పడుతున్నవారు కనీసం 15 శాతం మంది ఉంటారని అంచనా. వీరిలో పూర్తిగా డిప్రెషన్‌కు గురైన వారు, ఒత్తిడి తట్టుకోలేనివారు 5 శాతం ఉంటారని, వీరంతా మానసిక వైద్యుల వద్దకు చికిత్సల కోసం వెళ్తున్నట్లు చెబుతున్నారు.

వీరిలో న్యూరో, ఇతర విభాగాల చికిత్సలతో నయం అయ్యేవారు 10 శాతం వరకు ఉంటారు. జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల్లో నిత్యం 300 నుంచి 400 మంది వరకు మానసిక వైద్యుల దగ్గరికి చికిత్సల కోసం వెళుతున్నారు. వీరిలో పెద్దాసుపత్రిలోని మానసిక విభాగానికి నిత్యం 60 మంది వరకు వైద్యం కోసం వస్తున్నారు. రాయలసీమ జిల్లాలతోపాటు కర్ణాటక, తెలంగాణ పరిధిలోని సరిహద్దు జిల్లాల బాధితులు ఇక్కడికి వైద్యం కోసం వస్తుంటారు.

● మానసిక చికిత్సల విభాగంలో పనిచేస్తున్న డా. రంజిత్ కుమార్ రెండు సంవత్సరాల క్రితం రాజీనామా చేయడంతో అప్పటి నుంచి వైద్యుల కొరత వేధిస్తోంది. గతంలో ఇక్కడ సహాయకుడిగా పనిచేసిన అనుభవం ఉండటంతో మరోవైద్యుడు బాధ్యతలు నిర్వరిస్తున్నారు. 60 మందికిగాను ఒక్కొక్కరికి 5 నుంచి 10 నిమిషాల సమయం వెచ్చించాల్సి వస్తోంది. అష్టకష్టాలు పడుతూ ఓపీలో రోగులను చూస్తున్నా వార్డులో ఉండి వైద్యం అందించడానికి వీలుకావడం లేదు. వార్డులో (మిగతా 2లో)

కుంగుబాటుకు గ్రహపాటు



పరుపుల దుస్థితి ఇలా..

(మొదటిపేజీ తరువాయి) చేరేవారు గతంలో 20 మంది ఉంటే ఇప్పుడు నలుగురైదుగురికి మించడం లేదు. స్టాఫ్ నర్సులు ఇతర వార్డుల నుంచి మొక్కుబడి సేవలు అందిస్తున్నారు. ఇక్కడి పరిస్థితిని చూసిన రోగులు, వారి సహాయకుల్లో కొందరు విధిలేని పరిస్థితుల్లో అప్పులుచేసి ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్తుండగా ఆర్థిక స్థోమతలేనివారు అసౌకర్యాల నడుమే కాలం వెళ్లదీస్తూ మరింత కుంగుబాటుకు గురవుతున్నారు.

వార్డు నిర్వహణ ఘోరం: మానసిక విభాగం వార్డును ప్రత్యేక శ్రద్ధతో నిర్వహించాల్సి ఉంటుంది. ఇక్కడి వాతావరణం మరింత ఆహ్లాదంగా ఉన్నప్పుడే రోగులు త్వరగా కోలుకొనే అవకాశం ఉంటుంది. ఇక్కడ చికిత్సపొందే మానసిరక రోగులు ఏ సమయంలో ఎలా ప్రవర్తిస్తారో తెలియని పరిస్థితి. ఇక్కడేమో కనీసం సరైన పడకలు లేవు. రక్షణ సిబ్బంది ఉండరు. పైగా వార్డు ఆసుపత్రికి ఓ మూలన విసిరేసినట్లు ఉండటంతో అటువైపు తొంగిచూసేవారు కరవయ్యారు. పాడైన పరుపులు మీదనే పడుకోవాల్సి వస్తోంది. మరుగుదొడ్లు, స్నానపు గదులకు కనీసం తలుపులు లేవు. ఆరుబయట పిచ్చిమొక్కలు పెరిగి పందులు, దోమల ఉద్ధృతి నెలకొంది. 'న్యూస్‌టుడే' ప్రతినిధి ఈ విభాగం పరిశీలనకు వెళ్లాకగాని ఇక్కడి సిబ్బంది పరిశుభ్రతకు చర్యలు చేపట్టలేదు. వైద్యులు, స్టాఫ్‌నర్సులు, రక్షణ సిబ్బంది లేకపోవడంతో బయటి నుంచి వచ్చినవారు బిక్కుబిక్కుమంటూ గడపాల్సి వస్తోంది. రెండేళ్లుగా ఇదే దుస్థితి ఉన్నా ఆసుపత్రి అధికారులు, వైద్యులను నియమించాలని పైఅధికారుల దృష్టికి తీసుకెళ్లిన దాఖలాలు కనిపించడం లేదు. రోగుల ఇబ్బందులు తొలగిద్దామనే ఆలోచన లేకపోవడం దారుణం.

రాత్రిపూట ఉండలేక పోతున్నాం



– మహేష్, గోస్పాడు

నా భార్య మానసిక జబ్బుతో ఇబ్బందులు పడుతుంటే ఇక్కడ చేర్పించాం. ఇక్కడ రాత్రిపూట వైద్యులు, స్టాఫనర్సులు ఉండరు. బెడ్లు అన్నీ చిరిగిపోయాయి. వాటిపైనే కొత్త దుప్పటి కప్పి ఉంచుతున్నారు. బయటికి మాత్రం బాగా కనిపిస్తున్నా వాటి మీద పడకోవాలంటే నరకం కనిపిస్తోంది. మరుగుదొడ్లు వినియోగించలేని దుస్థితి. పందులు, దోమలతో నిద్రపోలేక పోతున్నాం. మురుగునీటి నిల్వతో దుర్వాసన సరేసరి. వార్డు శుభ్రంగా ఉంచడంతోపాటు రాత్రిపూట సిబ్బంది, వైద్యులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలి.

డీఎంఈ దృష్టికి తీసుకెళ్లాం

– డా.చంద్రశేఖర్, ఆసుపత్రి పర్యవేక్షకులు

మానసిక విభాగంలో వైద్యులు లేని విషయాన్ని డీఎంఈ దృష్టికి తీసుకెళ్లాం. ఈ విభాగంలో వైద్యం అందించడానికి కొత్తగా ఎవరూ ముందుకు రావడం లేదని చెబుతున్నారు. తాత్కాలికంగా ఇతర విభాగాల వైద్యులను నియమించాం. వార్డుతోపాటు పరిసరాల్లో ఆహ్లాదకరణ వాతావారణం ఉండేలా చర్యలు తీసుకుంటాం.

కర్నూలుకు నీటిని విడుదల చేయాలంటూ లేఖ

కర్నూలు జలమండలి, న్యూస్‌టుడే: కర్నూలు నగర తాగునీటి అవసరాలు పెరుగుతున్నాయి. సుంకేసుల జలాశయం ఎండిపోవడం.. ఇతర జలవనరులు లేకపోవడంతో తాగునీటి సమస్య అధికారులకు సవాలుగా మారుతోంది. ఎక్కడ నీటి లభ్యత ఉందో అక్కడి నుంచి తీసుకువచ్చేందుకు జిల్లా యంత్రాంగం అన్ని చర్యలు చేపడుతోంది. ఇపుడున్న పరిస్థితుల్లో కర్నూలు నగర ప్రజల దాహార్తి తీర్చేందుకు తుంగభద్ర జలాశయం నుంచి నీటివిడుదల చేయించాలని సోమవారం కలెక్టరు సత్యనారాయణ రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాశారు. కేసీ వాటాలో 2 టీఎంసీలను నదికి విడుదల చేయాలని కోరారు. ఇదే విషయమై ఈనెల 11న కలెక్టరు ఆధ్వర్యంలో అధికారుల బృందం బళ్లారి కలెక్టరును సంప్రదించింది. తుంగభద్ర జలాశయం నుంచి దిగువకాల్వకు ఈనెల 15 నుంచి పది రోజుల పాటు 500 క్యూసెక్కుల చొప్పున నీటిని విడుదల చేయాలని ఎస్ఈ ఎస్. చంద్రశేఖర్‌రావు సోమవారం బోర్డుకు రెండోసారి లేఖరాశారు. ఎల్లెల్సీకి నీటిని విడుదల చేయాలని ఈనెల 4న బోర్డుకు లేఖ రాసినా ఇంతవరకు నీటిని విడుదల చేయలేదు. గాజులదిన్నె జలాశయానికి చేరిన కొద్దిపాటినీటిని కర్నూలు తాగునీటి అవసరాలకు మళ్లిస్తున్నారు. ఇటీవల కురిసిన వర్షానికి జలాశయంలోకి 0.100 టీఎంసీలు నీరు చేరింది. వీటిలో 50 క్యూసెక్కుల ప్రకారం సోమవారం నుంచి నీటిని విడుదల చేసినట్లు జీడీపీ డీఈఈ వై. రఘురాంరెడ్డి తెలిపారు. ఈనీరు మరో 10 రోజుల వరకు వచ్చే అవకాశముంటుందని తెలిపారు. ఎస్ఈ చంద్రశేఖర్‌రావు సోమవారం ఎండిపోయిన సుంకేసుల జలాశయాన్ని పరిశీలించారు. నాలుగు రోజులుగా వర్షాలు కురవడంతో జలాశయానికి వస్తున్న వరదనీరు పరిశీలించేందుకు ఎస్ఈ సందర్శించారు. జలాశయానికి నీరు చేరలేదని ఏఈఈ శ్రీనివాసరెడ్డి తెలిపారు. వరదనీటిపై అప్రమత్తంగా ఉండాలని ఎస్ఈ ఆదేశించారు.



సుంకేసులను పరిశీలిస్తున్న ఎస్ఈ

మిగతా క్లాసిఫైడ్స్ 3వ పేజీలో



మంత్రులంతా స్వాతంత్ర్య వేడుకలకు పయనం

నంద్యాల గ్రామీణం, న్యూస్‌టుడే: ఆగస్టు 15కు జెండా ఎగురవేయడానికి నంద్యాల పట్టణంలో గత కొన్ని రోజులుగా ప్రచారం నిమగ్నమైన రాష్ట్ర మంత్రులు ఒక్కసారిగా సోమవారం సాయంత్రం వారు ఇన్‌ఛార్జిలుగా ఉన్న జిల్లాలకు వెళ్లారు. నెల్లూరు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రిగా ఉన్న పరిశ్రమల శాఖ మంత్రి అమరనాథరెడ్డి నెల్లూరుకు, కడప జిల్లాకు ఇన్‌ఛార్జి మంత్రిగా ఉన్న వ్యవసాయ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డితోపాటు మంత్రి ఆదినారాయణరెడ్డి కడపకు వెళ్లారు. సమాచార శాఖ మంత్రి కాల్వ శ్రీనివాసులు కర్నూలుకు వెళ్లారు. దాంతో వారు బస చేస్తున్న వసతి గృహాలు బోసిపోయాయి. నిత్యం కిటకిటలాడుతున్న వసతి గృహాల వద్ద మంత్రుల కోసం వచ్చిన వారితో సందడిగా ఉన్న ప్రాంతం బోసిపోయినట్లు కనిపించింది. పట్టణంలో పర్యటిస్తున్న వైకాపా అధినేత జగన్‌మోహన్‌రెడ్డి మాత్రం ఇక్కడే పట్టణంలోని ఓ జెండావందనంలో పాల్గొననున్నట్లు సమాచారం. మంత్రి భూమా అఖిలప్రియ మాత్రం ఆళ్లగడ్డలో జెండా వందనానికి హాజరవుతున్నట్లు తెలిసింది.

రాజకీయ పార్టీలకు అనుమతులు

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే: నంద్యాల ఉప ఎన్నికకు సంబంధించిన ప్రచారంలో భాగంగా ఆయా రాజకీయ పార్టీలు కేబుల్ టీవీల ద్వారా, మొబైల్‌వ్యాన్లలో ఎల్‌ఈడీల ద్వారా ప్రచారం కోసం అనుమతులు పొందేందుకు మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ టీం(ఎంసీఎంసీ) కి దరఖాస్తు చేసుకున్నారు. కమిటీ సభ్యులు రెండో జేసీ రామాస్వామి, క్షేంద్ర ప్రభుత్వ ప్రచార అధికారి శివ హరినాయక్, ఐఅండ్ పీఆర్ డీఈఈ బాలకొండలు రాజకీయ పార్టీలు చేసుకున్న దరఖాస్తులను క్షుణ్నంగా పరిశీలించారు. పరిశీలన అనంతరం ఎంసీఎంసీ కమిటీ ఛైర్మన్ కలెక్టర్ అనుమతులు జారీ చేశారు. తెలుగు దేశం పార్టీ, వైఎస్ఆర్ కాంగ్రెస్, రాయలసీమ పరిరక్షణ సమితి పార్టీలకు ఈ అనుమతులు జారీచేశారు. ఈనెల 14 నుంచి ఈనెల 21 వరకు ఈ అనుమతులు వర్తించనున్నాయి. నిబంధనల మేరకు నడుచుకోవాలని, లేనిపక్షంలో ఎన్నికల సంఘం ఆదేశానుసారం మార్పులు, చేర్పులు చేయరాదని, అలా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎన్నికల అధికారి హెచ్చరించారు.

నంద్యాల అభివృద్ధిని నాకు వదిలేయండి: జగన్



రోడ్‌షోలో మాట్లాడుతున్న జగన్

గడివేముల, న్యూస్‌టుడే: నంద్యాల అభివృద్ధిని తనకు వదిలేయాలని వైకాపా అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. నంద్యాల ఎన్నికల ప్రచారంలో సోమవారం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఓటు వేస్తే అభివృద్ధి జరగదు, నష్టపోతామని అనుకోవద్దన్నారు. ఇప్పటి ఎన్నికలు వచ్చే కురుక్షేత్ర మహాసంగ్రామానికి నాంది కావాలని కోరారు. పులివెందుల మాదిరిగా నంద్యాలను అభివృద్ధి చేస్తానన్నారు. అభివృద్ధి అంటే ప్రతి ఇంట్లో మార్పు రావాలి, ప్రతి పేదవాడి కళ్లలో ఆనందం చూడాలన్నారు. ఉప ఎన్నికల్లో ముఖ్యమంత్రి ఓటు కోసం మారుతీ కారు, కిలో బంగారం కొనిస్తాడంటారని విమర్శించారు. మీరు వేసే ప్రతి ఓటు మూడున్నరేళ్ల పాలనకు వ్యతిరేకమని, ముఖ్యమంత్రి చేసిన మోసానికి వ్యతిరేకమన్నారు. సమస్యల పరిష్కారం కోసం ముఖ్యమంత్రి చుట్టూ తిరిగామని బుడగజంగాలు అంటున్నారని తెలిపారు. ధ్రువీకరణ పత్రాలు రాక ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. కేవలం ఒక్క సంతకంతో బుడగజంగాల సమస్య పరిష్కారమవుతుందని చెప్పారు. అయినా పట్టించుకోవడం లేదన్నారు. ముఖ్యమంత్రిపై ఒత్తిడి తెచ్చే కార్యక్రమం చేద్దామన్నారు. అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లో బుడగజంగాల సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి ఆగస్టు 15, 2014లో ఇచ్చిన ఒక్క మాట నెరవేర్చలేదన్నారు. మాట తప్పిన వారిని ప్రజలు కాలర్ పట్టుకుని ప్రశ్నించినప్పుడే రాజకీయాల్లో మార్పు వస్తుందన్నారు. కార్యక్రమంలో వైకాపా అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డి, ఎమ్మెల్సీ ప్రభాకరరెడ్డి, ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, వైకాపా జిల్లా కన్వీనర్ గౌరు వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జగన్ నోటి దురుసే మాకు కలిసొస్తోంది



సమావేశంలో మాట్లాడుతున్న సోమిశెట్టి వెంకటేశ్వర్లు

కర్నూలు (నగరపాలక సంస్థ), న్యూస్‌టుడే: ఓటమి భయంతోనే వైకాపా అధినేత జగన్ నంద్యాలలో తిష్ట వేసి ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నారని తెదేపా జిల్లా అధ్యక్షులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు విమర్శించారు. సోమవారం పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జగన్ రోడ్‌షోలు విజయవంతం కాలేదని, వాటికి అనుకున్నంత ప్రజాదరణ లేకపోయినా సాక్షి పత్రికలో జనం భారీగా వచ్చినట్లు పాత చిత్రాలు పెట్టారని, దీనిపై ప్రధాన ఎన్నికల కమిషనర్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు సోమిశెట్టి తెలిపారు. ఉప ఎన్నికలు పూర్తయ్యేవరకు సాక్షి ప్రసారాలను నిలిపివేయాలని కోరతామన్నారు. జగన్‌నోటి దురుసే మాకు కలిసొస్తోందని, ఆయన దురుసు ప్రవర్తనతో తెదేపా ఓట్ల శాతం మరింత పెరుగుతోందన్నారు. జగన్ దిగజారి ఎన్ని ఆరోపణలు చేసినా, ముఖ్యమంత్రి చంద్రబాబు హుందాగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. మంత్రి ఆదినారాయణరెడ్డికి కేశవరెడ్డి బంధువు అయినంత మాత్రన ఆయన అప్పులకు ఎలా బాధ్యుడు అవుతారని సోమిశెట్టి ప్రశ్నించారు. వైకాపా ఓటమి ఖాయమయినందునే ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు అంటూ ప్రకటన చేసిందన్నారు. శిల్పా సోదరలకు పదవులు ఇస్తే ఏ పార్టీలోనైనా ఉంటారని సోమిశెట్టి విమర్శించారు. డోన్ నియోజకవర్గ బాధ్యులు కేఈ ప్రతాప్ మాట్లాడుతూ ఉప ఎన్నికల్లో వైకాపా, కాంగ్రెస్ పార్టీలు సంప్రదాయానికి విరుద్ధంగా పోటీ పెట్టారని, ఇది సబబు కాదన్నారు. గతంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, శోభానాగిరెడ్డి చనిపోతే తమ పార్టీ ఎవరినీ పోటీ పెట్టలేదని గుర్తు చేశారు. నంద్యాలను మరో కుప్పంలా అభివృద్ధి చేయాలని స్థానికులు కోరుకుంటున్నారని. అందుకే తెదేపా అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపిస్తారన్నారు. కార్యక్రమంలో నాగేశ్వర యాదవ్, మల్లికార్జునరెడ్డి, పర్వేజ్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఓటు వేయండి

చాగలమర్రి, న్యూస్‌టుడే: నంద్యాల అభివృద్ధిని చూసి ప్రతి ఒక్కరూ తెదేపాకు ఓటేయాలని అటవీ శాఖ మంత్రి అటవీ శాఖ మంత్రి శిద్దా రాఘవరావు పేర్కొన్నారు. సోమవారం నంద్యాల ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా రాష్ట్ర సినీ పరిశ్రమ అభివృద్ధి ఛైర్మన్ అంబికా కృష్ణతో కలసి 41వ వార్డులో పర్యటించారు. పాండురంగస్వామి దేవాలయ సమీపంలో కార్యకర్తలతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఎన్నో పథకాలను తీసుకొచ్చిందని తెలిపారు. తెదేపా చేస్తున్న అభివృద్ధిని చూసి ఓటు వేయాలని కోరారు. ప్రతి ఒక్క మహిళా 25 ఓట్ల చొప్పున వేయించి తెదేపాను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలూరు తెదేపా ఇన్‌ఛార్జి వీరభద్ర గౌడ్, చీరాల ఎమ్మెల్సీ పోతుల సురేష్, తెదేపా నాయకులు విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఓటుపై అపోహలు వద్దు: కలెక్టర్

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: ఓటరు వేసిన ఓటు వీవీ ప్యానల్‌లో ఓటరుకు మాత్రమే తెలుస్తుందని, ఇతరులకు తెలుస్తుందనే అపోహలు వద్దని జిల్లా కలెక్టర్, ఎన్నికల రిటర్నింగ్ అధికారి ప్రసన్న వెంకటేశ్ తెలిపారు. స్థానిక ఆర్డీవో కార్యాలయంలో సోమవారం వారు ఎన్నికలు నిర్వహించే అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఎన్నికల విధుల్లో ఉన్న సిబ్బంది బాధ్యతతో వ్యవహరించి అతి జాగ్రత్తగా విధులు నిర్వహించాలని సూచించారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద బూత్ స్థాయి అధికారి పేరు, చరవాణి కూడా రాయాలన్నారు. సమస్యాత్మక ప్రాంతాల్లో గట్టి దనంతో అదనపు ఏర్పాట్లు చేయాలన్నారు. సర్వశిక్షా అభియాన్ వెబ్‌సైట్ కెమెరాలు, విద్యుత్తు సరఫరా పాయింట్లను పరిశీలించి నిర్మించాలన్నారు. పంచాయతీరాజ్ శాఖ ర్యాంపులు, ఆర్‌డబ్ల్యూఎస్ తాగునీటి సౌకర్యాలు, మరుగుదొడ్ల ఏర్పాటు చేయాలన్నారు. పట్టణ ప్రాంతాల్లో ఈ బాధ్యతలు మున్సిపల్ శాఖ నిర్వహించాలన్నారు. డీఆర్‌డీఏ పీడీ సిబ్బందికి భోజన వసతులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

కర్నూలు సచివాలయం: నంద్యాల ఉప ఎన్నికకు సంబంధించి పోలింగ్ రోజున విధులు నిర్వర్తించనున్న సిబ్బందికి ఈనెల 18న రెండో దఫా శిక్షణ ఇవ్వనున్నారు. ఈనెల 10వ తేదీన మొదటి దఫా శిక్షణ నిర్వహించగా 32 మంది పీఓలు, 12 మంది ఏపీఓలు గైర్హాజరయ్యారు. వీరికి జిల్లా ఎన్నికల అధికారి ఎస్. సత్యనారాయణ తాఖీదులు జారీ చేశారు. నంద్యాల నియోజకవర్గంలో మొత్తం 255 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. వీటికి పీవోలు 289మంది, ఏపీవోలు 305 మందిని నియమించారు. ఈనెల 18న నగరంలోని టౌన్ మోడల్ పాఠశాలలో రెండో దఫా శిక్షణ ఇవ్వాలని జిల్లా ఎన్నికల అధికారి ఆదేశించారని, హాజరు కావాలని పీవోలకు, ఏపీవోలకు ఉత్తర్వులు పంపినట్లు ప్రత్యేక నోడల్ అధికారులు జడ్పీ సీఈవో ఈశ్వర్, ఉపకలెక్టర్ శశిదేవిలు పేర్కొన్నారు. ఎన్నిక విధులు నిర్వర్తించేందుకు మొత్తం 255 పోలింగ్ కేంద్రాలకు 278 మంది సూక్ష్మపరిశీలకులను ఎంపిక చేశారు. వీరికి ఈనెల 12న మొదటి దఫా శిక్షణ ఇవ్వగా 72 మంది గైర్హాజరయ్యారు. వీరందరికి జిల్లా ఎన్నికల అధికారి ఎస్.సత్యనారాయణ తాఖీదులు జారీ చేశారు. 19వ తేదీన సూక్ష్మపరిశీలకులకు కర్నూలులో రెండో దఫా శిక్షణ ఇవ్వనున్నారు.



సమీక్ష నిర్వహిస్తున్న కలెక్టర్

నగదు పట్టివేత

నంద్యాల గ్రామీణం, న్యూస్‌టుడే: పట్టణ శివారులోని నంది డెయిరీ వద్ద సోమవారం గడివేముల మండలం కొరటమద్ది గ్రామానికి చెందిన బంగి భాస్కర్ బొలేరో వాహనంలో అక్రమంగా తరలిస్తున్న రూ. 1.70 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నట్లు గ్రామీణ ఎస్ఐ రమేష్‌బాబు తెలిపారు. అనంతరం నగదును స్క్వాడ్ బృందం సభ్యుడు సత్యరాజుకు అందజేశారు. అలాగే సోమవారం గిద్దలూరు నుంచి కారులో కర్నూలుకు వెళ్తున్న నారాయణరావును అయ్యలూరుమెట్ట చెక్ పోస్టు వద్ద తనిఖీ చేయగా ఎలాంటి ఆధారం లేకుండా ఉన్న రూ. 1.10 లక్షల నగదును స్వాధీనం చేసుకుని ఫ్లయింగ్ స్క్వాడ్ రఘురాజవర్మకు అప్పగించినట్లు ఎస్సై తెలిపారు. ఈ కార్యక్రమంలో నంద్యాల గ్రామీణ పోలీసులు పాల్గొన్నారు.



నగదును స్క్వాడ్ బృందానికి అందజేస్తున్న ఎస్ఐ రమేష్‌బాబు

రెండు పార్టీలవి ప్రలోభాల ప్రచారం

నంద్యాల, న్యూస్‌టుడే: నంద్యాలలో తెదేపా, వైకాపాలవి ప్రలోభాల ప్రచారమేనని పీసీసీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి ఆరోపించారు. నంద్యాలలో ఆరో రోజు ఆయన ప్రచార పాదయాత్ర నిర్వహించారు. భరతమాత దేవాలయం నుంచి శ్రమదానం వంతెన వరకు నిర్వహించిన పాదయాత్రలో పలు సభల్లో ఆయన మాట్లాడారు. మోదీ, చంద్రబాబు, జగన్‌లు దేశానికి, రాష్ట్రానికి పట్టిన అరిష్టం మని పేర్కొన్నారు. రెండు పార్టీలు ఉప ఎన్నికల్లో కోట్ల డబ్బులు కుమ్మరిస్తున్నాయని, దీంతోపాటు ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. 2019 ఎన్నికల్లో ఈ రెండు పార్టీలను ప్రజలు తిరస్కరిస్తారన్నారు. జగన్ ప్రకటించిన నవరత్నాలు, చంద్రబాబు నంద్యాలలో చేపట్టిన అభివృద్ధి పనులు రెండు మోసపూరితమేనని తెలిపారు. మైనార్టీలు రెండు పార్టీలపైనా విశ్వాసం కోల్పోయారన్నారు. ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ సత్తా చూపుతామన్నారు. మంగళవారం నంద్యాల నియోజకవర్గంలోని ఏడు రోజుల పాదయాత్ర ముగుస్తుందని ఆయన తెలిపారు. వెంట కాంగ్రెస్ అభ్యర్థి అబ్దుల్ ఖాదర్, డీసీసీ అధ్యక్షుడు లక్కసాగరం లక్ష్మీరెడ్డి పాల్గొన్నారు.



నంద్యాల పాదయాత్రలో పాల్గొన్న పీసీసీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి

శ్రీశైలం

కూరగాయల ధరలు (సోమవారం, కిలో రూ.లలో):

ఆత్మకూరు పట్టణం: టమోటా 40, పచ్చిమిర్చి 40, వంకాయ 35, బెండకాయ 30, ఉల్లిగడ్డ 40, క్యారెట్ 40, బీట్‌రూట్ 40, చౌళికాయ 30, కాలిఫ్లవర్ 50, బీన్స్ 120, బీరకాయ 30, కాకరకాయ 40, నిమ్మకాయలు వంద 200, అల్లం 60, చిక్కుడు 60, ముల్లంగి 50, దొండకాయ 30, బంగాళదుంప 30.

నిత్యావసర వస్తువుల ధరలు (కిలో రూ.లలో)

ఆత్మకూరు పట్టణం: సోనామసూరి బియ్యం 52, జొన్నలు 27, పామాయిల్ 64, వేరుశనగ నూనె 110, చక్కెర, 52, కందిబేడలు 58, తాండూరు బేడలు 70, శనగబేడలు 90, ఉప్మారవ్వ 40, బాంబేరవ్వ 38, మైదాపిండి 32, గోధుమపిండి 28, పప్పులు 90, వేరుశనగ విత్తనాలు 100, బెల్లం 54, కొబ్బెర 160, ధనియాలు 140, చింతపండు 160, వెల్లుల్లి 80, మినుప బేడలు 100

ఊరిస్తూ ..ఉసూరుమనిపిస్తూ

● చెరువుల వెలవెల... రైతుల విలవిల ● వర్షం కోసం ఎదురు చూపులు ● సాగు సాగేనా... ఆగేనా

ఖరీఫ్ ప్రారంభంలో ఊరించిన వర్షాలు ఇప్పుడు ఉసూరుమనిపిస్తున్నాయి. వర్షాభావంతో చెరువుల వెలవెలబోతున్నాయి. మొదట్లో కురిసిన వర్షాలతో రైతులు ముందస్తు విత్తు జల్లారు. పంటలు ఎండుతూ, పండుతూ అయోమయంలో కొనసాగుతున్నాయి. పంట ఎండే దశకు వచ్చేసరికి అడపాదడపా కురిసిన వర్షాలు పైర్లకు ప్రాణం పోయడం, మళ్లీ పంట బెట్టకొచ్చేదాకా ఎండబెట్టడం ఇలా రైతు జీవితం వరుణుడికి చలగాటమైంది. పంటను తొలగించలేక, కొనసాగించలేక సంకట స్థితిలో రైతన్న కొట్టుమిట్టాడుతున్నారు. చెరువులు బావుల్లోను నీరు చేరక ఇబ్బందులు పడుతున్నారు. ఆత్మకూరు వ్యవసాయ డివిజన్ పరిధిలో పంటల దుస్థితిపై 'న్యూస్‌టుడే' ప్రత్యేక కథనం.

- న్యూస్‌టుడే, ఆత్మకూరు గ్రామీణ



మొక్కజొన్న పొలం

ఈ ఏడాది ఖరీఫ్ పంటల సాగులో విచిత్ర పరిస్థితి నెలకొంది. వర్షాభావంతో పంటలు ఎండటం చివర్లో అడపాదడపా కురిసే వర్షంతో ప్రాణం లేసిరావడం జరుగుతోంది. డివిజన్ పరిధిలో మొక్కజొన్న సాగు అగ్రస్థానంలో ఉండగా ఇతర పంటలు అడపాదడపా సాగయ్యాయి. ఖరీఫ్ ప్రారంభంలో కురిసిన వర్షాలతో రైతన్నలు కోటి ఆశలతో పంటల సాగు సకాలంలో చేపట్టారు. ఆ తరువాత వరుణుడు ముఖం చాటేస్తుండటంతో పంటలు బెట్టకు రావటం.. చివర్లో కొద్ది పాటి వర్షాలు పంటకు ఊపిరిపోయడం మళ్లీ వర్షాభావం ఇలా రైతు పరిస్థితి ముందు నుయ్యి... వెనుక గొయ్యిలా తయారైంది. ఆత్మకూరు వ్యవసాయ డివిజన్ పరిధిలో ఇప్పటిదాకా వర్షపాతం వివరాలు ఇలా. మేలో సాధారణం, జూన్, జులై నెలల్లో సాధారణం కన్నా కాస ఎక్కువ, ఆగష్టులో అతి తక్కువ వర్షపాతం నమోదైంది.

చెరువుల కింద ఆయకట్టు వివరాలు ఇలా..

గ్రామం పేరు	చెరువు	ఆయకట్టు (హెక్టార్లలో)
కరివేన	కరివేన	80.94
వడ్లరామాపురం	చిన్న, పెద్ద మల్లెలమ్మ చెరువు	2126.11
కురుకుంద	మాచా వీరప్ప చెరువు	363.82
సిద్దాపురం	సిద్దాపురం చెరువు	1214.57
నాగలూటి	గోసాయికట్ట చెరువు	39.21
పిన్నాపురం	కృష్ణాపురం చెరువు	43.71
ఇందిరేశ్వరం	మాచావీరప్ప చెరువు	164.76
ఇందిరేశ్వరం	పద్మరాజ చెరువు	348.01

చెరువులు వెల వెల... : జూన్‌లో సాధారణ వర్షపాతం నమోదైన్పటికి డివిజన్ పరిధిలో ఇప్పటిదాకా చెరువులు, బావుల్లోకి నీరు చేరలేదు. సిద్దాపురం చెరువుతో పాటు మరికొన్ని చెరువుల కింద కొందరు ఇప్పటికే వరి సాగు చేపట్టగా మరి కొందరు నారు సిద్ధం చేసుకున్నారు. నారు ముదిరిన వారు దాన్ని తొలగించి మళ్లీ నారు వేశారు. మొక్కజొన్న ఇతర పంటలు బెట్టకు రావటం, వర్షంతో చిగురించటం సాధారణమైంది. అయితే వర్షాబావం పంట ఉత్పత్తులపై ప్రబావం చూపుతుందని రైతన్నలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



సిద్దాపురం చెరువు

డివిజన్ పరిధిలో ప్రధాన పంటల సాగు వివరాలు మండలాల వారీగా హెక్టార్లలో ఇలా..

పైరు	ఆత్మకూరు అంచనా - విస్తీర్ణం	వెలుగోడు అంచనా - విస్తీర్ణం	పాములపాడు అంచనా- విస్తీర్ణం	కొత్తపల్లి అంచనా- విస్తీర్ణం	డివిజన్ అంచనా - విస్తీర్ణం
వరి	2246 - 1324.2	3430 - 0	2019 - 80	1498 - 1387	9193 - 2801.16
మొక్కజొన్న	2522 - 2929.2	455 - 146	3293 - 4756	2733 - 1443	9003 - 9524.15
పత్తి	124 - 140	65 - 0	370 - 297.8	974 - 1189	1533 - 1626.8
మినుము	259 - 178	49 - 10	106 - 151	183 - 78.4	597 - 264.4
కంది	364 - 178	45 - 5	636 - 234	867 - 507	1912 - 924

వర్షం కోసం ఎదురు చూస్తున్నాం

- శివశంకర్‌నాయక్, సంజీవనగర్‌తండా



సిద్దాపురం చెరువు కింద కొద్ది మంది రైతులు వరి గొర్రుతో వేయగా మరి కొద్దిమంది నారువేసి వర్షం కోసం ఎదురు చూస్తున్నాము. కొద్ది మంది కంది మినుము పంటలు సాగుచేశారు. వర్షం కురిసి చెరువుకు నీరొచ్చేదాకా కష్టకాలమే. ఇటీవల అడపాదడపా వర్షాలు పంటలు ఎండకుండా కాపాడుతునాయి. ఒక మంచి వర్షంతోపాటు చెరువు నీరు రావాలి. వారం పది రోజుల్లో మంచి వర్షం కురవక పోతే నారు ముదిరి పనికిరాండా పోతుంది. నారు వేసి రెండు నెలలు కావస్తోంది.

పంటలు బెట్టకొస్తూ.. - రాము రైతు, కరివేన



ఈ ఏడాది విచిత్ర పరిస్థితి నెలకొంది. ముందస్తు వర్షాలతో రైతులు మొక్కజొన్న ఎక్కువగా సాగుచేశారు. వర్షాభావంతో పంటలు బెట్టకు రావటం చివిరి దశలో వర్షం కురవటంతో పైరు జీవం పోసుకోవటం కొనసాగుతూ వస్తోంది. అయితే వర్షాబావ పరిస్థితులు పంటలపై ప్రబావం చూపొచ్చు. దిగుబడులు ఎక్కడ తగ్గుతాయోనని ఆందోళనగా ఉంది.

ఎర్రగులాబి ఆశించకుండా జాగ్రత్త పడాలి

- సాలురెడ్డి, ఏడీఏ



ప్రస్తుతం డివిజన్ పరిధిలో పంటలు బాగానే ఉన్నాయి. అడపాదడపా వర్షాలు పంటలను బెట్ట నుంచి రక్షించాయి. పత్తిలో ఎర్రగులాబి పురుగు ఆశించకుండా రైతులు జాగ్రత్తలు పాటించాలి. సాధారణంగా పురుగు ఉనికి కనిపించదు, పంటను దెబ్బతీశాక కాని ఇబ్బంది తెలియదు. జిల్లాలో పత్తికొండ మరికొన్ని ప్రాంతాల్లో ఎర్రగులాబి పురుగు ఉనికి గుర్తించాం. కనుక పత్తి రైతులు పొలాల్లో ఫిరోమోన్ క్యాప్స్ ఏర్పాటు చేసుకోవాలి. వాటిలో రోజుకు 8 వరకు పురుగులు పడితే ఉధృతి తెలుస్తుంది. ముందుగా గుడ్డను నివారించేందుకు వేప నూనె ఒక లీటరు నీటికి 5 మి.లీ.ల చొప్పున కలిపి పిచికారి చేయాలి. క్యూరాక్రాన్ ఒక లీటరు నీటికి 2 మి.లీ.లు కలిపి పిచికారి చేయాలి. వెలుగోడు రిజర్వాయర్, కేసీ కెనాల్ చెరువుల కింద తప్ప వర్షాధారంగా పంటసాగు పర్వాలేదు. రైతులు అధికారుల సూచనలు సలహాలు పాటించాలి.



క్యూలైన్లలో భక్తులకు అల్పాహారం

భక్తులకు అన్న ప్రసాదం

శ్రీశైలం, న్యూస్‌టుడే: వరుస సెలవులు రావడంతో ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైల మహాక్షేత్రం సోమవారం భక్తులతో కిటకిటలాడింది. రద్దీకి అనుగుణంగా భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా దర్శనం విషయంలో దేవస్థానం ఈవో భరత్‌గుప్తా ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. ఉదయం 6 గంటల నుంచి క్యూలైన్లలో అల్పాహారం, నీటి ప్యాకెట్లు అందజేశారు. అన్నదాన భవనంలో 9 గంటలకు ప్రారంభించిన అన్నప్రసాదం సాయంత్రం వరకు కొనసాగింది. భక్తులకు రుచికరమైన భోజనం అందజేయడంతో పాటు క్యూలైన్లలో మజ్జిగ ప్యాకెట్లను ఉచితంగా ఇచ్చి సహకరించారు.

గో పూజతో ముక్కోటి దేవతారాధన ఫలితం

ఆత్మకూరు గ్రామీణ, న్యూస్‌టుడే: గోమాతను పూజించటం ద్వారా ముక్కోటి దేవతలను పూజించిన ఫలితం దక్కుతుందని తితిదే హిందూ ధర్మ ప్రచార పరిషత్ కార్యకర్త వెంకటస్వామి అన్నారు. శ్రీ కృష్ణ జన్మాష్టమి సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని కోదండ రామాలయంలో గోపూజా కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. గోపూజా ఫలంతో వర్షాలు సమృద్ధిగా కురుస్తాయని ప్రధాన అర్చకులు దేవరపల్లి భీమాచార్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్చకులు కమలాకరశర్మ, మోహనప్ప, భక్తులు పాల్గొన్నారు.

వెలుగోడు: శ్రీకృష్ణజన్మాష్టమిని పురస్కరించుకొని ఇందిరా నగర్‌లో గోపాలస్వామి ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు ఆదివారం నిర్వహించారు. ముందుగా గోమాతకు పూజలు చేశారు. సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ఆ సంఘం మండల కన్వీనర్ బీవీ సత్యనారాయణ మాట్లాడుతూ గోమాత గొప్పతనాన్ని వివరించారు. శ్రీకృష్ణ జన్మాష్టమి విశిష్టతను, ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో జయచంద్ర గౌడ్, జ్యోత్స్న, నాగలక్ష్మి, లక్ష్మీదేవి, కాలనీ వాసులు పాల్గొన్నారు.



ఆత్మకూరు కోదండ రామాలయంలో గోపూజా కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు

పల్లె కబుర్లు

ఎ.కోడూరు: స్థానిక ఎస్సీ కాలనీలో వీధిదీపాలు ఏర్పాటు చేయాలని అక్కడివారు కోరుతున్నారు. దీపాలు వెలగక ఆరునెలలు కావస్తోందరి. పంచాయతీ సిబ్బంది పట్టించుకోవడంలేదని వాపోయారు. ఇప్పటికైనా వీధిదీపాలు వెలిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

ఈర్నపాడు: ఈర్నపాడు- శింగవరం గ్రామాలకు వెళ్లే ప్రధాన రహదారి గోతులమయమైంది. రాకపోకలకు చాలా ఇబ్బంది పడుతున్నామని గ్రామస్థులు తెలిపారు. గత పుష్కరాలకు ఈ రహదారి నిర్మించారని, అయినా అప్పుడే గోతులు పడ్డాయని చెప్పారు. **-న్యూస్‌టుడే, బండి ఆత్మకూరు**



మొక్కు తీర్చుకొనేందుకు వెళ్తూ..

అఖండ దీపంతో మల్లన్న చెంతకు

శ్రీశైలం, న్యూస్‌టుడే: గుంటూరు జిల్లాకు చెందిన ఓ కుటుంబం సాక్షి గణపతి ఆలయం నుంచి శ్రీశైల మల్లన్న ఆలయం వరకు అఖండ దీపంతో దారి పొడుగునా వస్త్రాలపై నడుచుకుంటూ వచ్చి సోమవారం మొక్కులు తీర్చుకొన్నారు. మల్లన్న వర ప్రసాదంతో పుట్టిన తమ కుమారుని మొక్కును ఈ విధంగా తీర్చుకొన్నట్టు ఆ కుటుంబ సభ్యులు తెలిపారు.

24 గంటల వైద్య సలహాలకు 104కు ఫోన్ చేయండి

భజరంగ్‌దళ్ జిల్లా కో కన్వీనర్‌గా శివాజీ నియామకం

శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే: భజరంగ్‌దళ్ జిల్లా కో కన్వీనర్‌గా లింగాలగట్టు గ్రామానికి చెందిన చెల్లూరి శివాజీని ఎన్నుకున్నట్లు విశ్వహిందూ పరిషత్తు రాష్ట్ర అధ్యక్షుడు సాయిరెడ్డి తెలిపారు. కడప జిల్లా రాయచోటిలో జరిగిన రాష్ట్ర భజరంగ్‌దళ్ సమ్మేళనంలో ఈ నిర్ణయం తీసుకున్నారన్నారు. చెల్లూరి శివాజీ మాట్లాడుతూ.. హిందూ ధర్మ పరిరక్షణ కోసం గ్రామస్థాయి నుంచి భజరంగ్‌దళ్‌ను బలోపేతం చేస్తానని చెప్పారు.

తెరపై ఈనాడు

లక్ష్మీరంగా: నేనే రాజు నేనే మంత్రి, **రంగమహల్:** జయ జానకి నాయక, **షిర్డీసాయి:** లై

ఏడు గంటల విద్యుత్తు కోత


తిమ్మాపురం (మహానంది), న్యూస్‌టుడే: నంద్యాల, మహానంది మండలాల్లో సోమవారం ఏడుగంటల సమయం విద్యుత్తు అంతరాయం ఏర్పడింది. నంద్యాల మండలం పెద్దకొట్టాల, మహానంది మండల కేంద్రం యం.తిమ్మాపురం, తమడపల్లె, బొల్లవరం, బుక్కాపురం, అల్లినగరం, శ్రీనగరం, అబ్బీపురం, పుట్టుపల్లె గ్రామాలలో ఇళ్లు, వ్యవసాయ బావులు, బోర్లకు సరఫరా నిలిచిపోయింది. సోమవారం మండల ఏఈ శ్రీనివాసులు ఆధ్వర్యాన సిబ్బంది ఐదు బృందాలుగా ఏర్పడి 33 కేవీ విద్యుత్తు లైన్లను పెట్రోలింగ్ పద్ధతి ద్వారా పరిశీలించారు. తీగలకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను నరికివేసి అడ్డు తొలగించారు. ఉదయం 8 గంటలకు విద్యుత్తు సరఫరా నిలిచిపోగా మధ్యాహ్నం 3 గంటల తరువాత సరఫరా పునరుద్ధరించారు.

నాటి శిలాక్షరాలు... చరితకు సాక్ష్యాలు




మండల పరిషత్ కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన స్థూపం

ఆత్మకూరు గ్రామీణ, న్యూస్‌టుడే: స్వాతంత్ర్యం సిద్ధించి ఏడు దశాబ్దాలు కావస్తున్నాయి. . మండల పరిషత్ కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన శిలా స్తూపంపై నాటి ఉద్యమంలో పాల్గొన్న నాయకుల పేర్లతో చెక్కిన శిలాక్షరాలు గత చరిత్రను భావి తరాలకు తెలియజేస్తున్నాయి. నాటి శాసనాలు, శిలాక్షరాలతో ప్రభుత్వ కార్యాలయాల వద్ద వేసిన ఫలకాలు, నేటికీ స్వాతంత్ర్య సమరయోధుల తీపి గుర్తులుగా మిగిలివున్నాయి. స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద ఉన్న స్తూపంపై వివరాలు పరిశీలిస్తే.. 1972 ఆగస్టు 15వ తేదీ నుంచి 1973 ఆగస్టు 14వ తేదీ మధ్య స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద స్వాతంత్ర్య సమర యోధుల స్మారక స్థూపం ఏర్పాటు చేశారు. ఆత్మకూరు పట్టణంలో నల్లటి రాతితో చేసిన ఈ స్థూపం పైభాగంలో అశోకచక్రం, జాతీయ చిహ్నాలైన పెద్దపులి, నెమలి, తామర పుష్పం బొమ్మలు ఆకర్షణీయంగా కనిపిస్తున్నాయి. కింది భాగంలో హిందీ, తెలుగు భాషల్లో భారత సంవిధానం, ఉద్దేశ్యం రాసి ఉంది. ఫలకానికి రెండో వైపున ఈ ప్రాంత స్వాతంత్ర్య సమర యోధులు వెంకటరెడ్డి, తిప్పయ్య, చిన్న వెంకటరెడ్డి, ప్రసాద్, కె.యన్. శర్మ, చెంచురెడ్డిల పేర్లు ముద్రించారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఈ ప్రాంత సమరయోధులను ఒకసారి స్మరించుకొందాం.



స్థానిక స్వాతంత్ర్య సమర యోధుల పేర్లు



భారత సంవిధానం ప్రతిజ్ఞ

త్యాగధనుడు... వెంకటరత్నం



నెహ్రూ, మౌలానా అబుల్ కలాంలతో వెంకటరత్నం

ఆత్మకూరు గ్రామీణం, న్యూస్‌టుడే: బ్రిటీష్ కబంధ హస్తాల నుంచి దేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చిన త్యాగధనుల సేవలు చిరస్మరణీయం. మహాత్మాగాంధీ పిలుపు మేరకు దోర్నాల వెంకటరత్నం ఉద్యమ బాటలో పయనించారు. జిల్లాలోని పత్తికొండ ప్రాంతానికి చెందిన ఆయన ఆత్మకూరు మండలం సిద్దాపురంలో నివాసం ఏర్పాటు చేసుకుని మాజీ నేరస్థుల పరివర్తనకు కృషిచేశారు. విద్య ఆవశ్యకతను గుర్తించి ఆ రోజుల్లోనే అతిథులు ఎవరైనా ఇంటికి వస్తే విలువైన గ్రంథాలందించి విద్యాభివద్ధికి జీవం పోశారు. స్వాతంత్ర్య సంగ్రామ సమయంలో దోర్నాల వెంకటరత్నం, బెజవాడ గోపాలరెడ్డి, నివర్తి వెంకటసుబ్బయ్య, ఎర్నేని నీలిమారావు, వంటి మహనీయులతో కలిసి ఉద్యమ బాటలో పాల్గొన్నారు. వారితో కలిసి జైలు జీవితాన్ని అనుభవించారు.

★ **వినోబాభావే స్ఫూర్తితో:** ఆచార్య వినోబాభావే ఇచ్చిన స్ఫూర్తితో దోర్నాల వెంకరత్నం మద్దికెర, తుగ్గలి, పత్తికొండ, గుంతకల్లు, ఆత్మకూరు ప్రాంతాల్లో పాదయాత్ర చేశారు. వందల ఎకరాల భూములను భూదాన బోర్డుకు అప్పగించారు. రూ.కోట్లు విలువ చేసే ఆయిల్ మిల్లు, వందల ఎకరాల భూములను దానం చేసిన దోర్నాల వెంకటరత్నంను ప్రభుత్వం సత్కరించింది. 1953లో మద్రాసు ప్రభుత్వం హయాంలో కర్నూలు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షునిగా కూడా పనిచేశారు.

★ **ప్రముఖుల సహచరుడిగా:** స్వాతంత్ర్య సమర యోధుడిగా గుర్తింపు పొందినా సహచరులతో సంఘ సేవా కార్యక్రమాల్లో పాల్గొనేవారు. అప్పట్లో 1953 జనవరి 18న హైదరాబాద్ నీలోఫర్ చిన్న పిల్లల వైద్యశాల ప్రారంభించారు. ఆ సందర్భంగా మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ , పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ, ఇడ్లి రామలింగయ్య, నెహ్రూ సోదరి విజయలక్ష్మి పండిట్‌తో కలిసి తీయించిన నాటి చిత్రంను ఆయన కుటుంబ సభ్యులు పదిలంగా భద్రపరిచారు. పత్తికొండ మండల అభివృద్ధి కార్యాలయంలో వెంకటరత్నం పేర్లను సూచించే శిలాక్షరాలు చరితకు సాక్ష్యాలుగా దర్శనమిస్తున్నాయి.

★ ఆయన జీవిత చరమాంకంలో విలువైన గ్రంథాలను తితిదేకు బహూకరించారు. 1996 అక్టోబరు 8న తనువు చాలించిన ఆయన ఆత్మకూరు, పత్తికొండలతో పాటు జిల్లాలో పలు ప్రాంతాల్లో విశేష సేవలందించారు.

భక్తిశ్రద్ధలతో శ్రీకృష్ణాష్టమి వేడుకలు

ఆత్మకూరు గ్రామీణ, న్యూస్‌టుడే: పట్టణంతో పాటు మండల పరిదిలోని గ్రామాల్లో సోమవారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మండల పరిధిలోని కరివేన గ్రామంలో మొదటి రోజు ఉదయం గోపూజ, సాయంత్రం ఉత్సవ మూర్తితో పల్లకిలో ఊరేగింపు చేశారు. మంగళవారం కృష్ణపూజ రథోత్సవం, అన్నదానం ఉంటాయని చెప్పారు. పట్టణంలోని గాంధీ వీధిలో గోకుల నంద యాదవ సంఘం అధ్యక్ష కార్యదర్శులు తిరుపతయ్య, చంద్రశేఖర్, శివరామ్, వేణుగోపాల్‌ల ఆధ్వర్యంలో గోపూజ, కృష్ణపూజ నిర్వహించి ఉట్టి కొట్టే కార్యక్రమం జరిపారు. తెదేపా నాయకులు వంగాల శివరామిరెడ్డి టెంకాయ కొట్టి పూజా కార్యక్రమాలు ప్రారంభించారు. గోపికా కృష్ణుల వేషధారణలో చిన్నారులు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కిషన్‌సింగ్ వీధిలో ప్రేమ్‌సింగ్, గిరిధర్‌సింగ్, మణిసింగ్, మైపాల్‌సింగ్‌ల ఆధ్వర్యంలో కృష్ణపూజ, ఉట్టి కొట్టే కార్యక్రమం జరిగాయి.

బండి ఆత్మకూరు: మండల కేంద్రమైన బండిఆత్మకూరులో శ్రీకృష్ణ జయంతిని అంగరంగవైభవంగా నిర్వహించారు. యాదవసంఘం, గ్రామస్థులు కలసికట్టుగా వీటిని నిర్వహించారు. స్థానిక లక్ష్మీ జనార్ధన స్వామి ఆలయంలో నిర్వహించిన ఈ వేడుకల్లో మొదట వినాయకుని పూజ, గోపూజ నిర్వహించారు. తర్వాత శ్రీకృష్ణుని జయంతి వేడుకల ప్రాముఖ్యాన్ని పురోహితులు వివరించారు. యువకులు ఉత్సాహంగా ఉట్టికొట్టే కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామస్థులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కృష్ణుని విగ్రహాన్ని ట్రాక్టర్‌లో ఉంచి గ్రామంలో మేళతాళాల మధ్య ఊరేగింపు నిర్వహించారు. చిన్నారులు కృష్ణుడు, గోపికల వేషాలతో అలరించారు.





ఆత్మకూరు కిషన్‌సింగ్ వీధిలో..




గాంధీ వీధిలో ఉట్టి కొట్టే కార్యక్రమం..



కరివేనలో ఉత్సవ విగ్రహానికి పూజలు నిర్వహిస్తున్న భక్తులు








ఆశలన్నీ ఎగువనే..!

- ఐఏబీ సమావేశానికి సిద్ధమవుతున్న అధికారులు
- కోడ్ అమలుతో ప్రజాప్రతినిధులు దూరం
- తుంగభద్ర జలాల్లో తాగునీటికి ప్రాధాన్యం

కర్నూలు జలమండలి, కోసిగి గ్రామీణ, న్యూస్‌టుడే: తాగు, సాగు అవసరాలకు నీటి విడుదల ఆలస్యమవుతోంది. ఎగువ రాష్ట్రాల దయాదాక్షిణ్యాల మీద ఆధారపడాల్సి వస్తోంది. కర్ణాటక పరిధిలోని తుంగభద్ర జలాశయానికి 50 టీఎంసీలు వస్తే దిగువ రాష్ట్రాలైన ఆంధ్ర, తెలంగాణలకు నీటిని విడుదల చేయాల్సి ఉంది. ఈ విషయంలో అక్కడి బోర్డు పాలక వర్గం మొండికేస్తుండగా మన నేతలు, ప్రజాప్రతినిధులు ఒత్తిడి తీసుకురాలేకపోవడంతో నీటి విడుదల మరింత ఆలస్యమవుతోంది. జిల్లాలోని పశ్చిమ ప్రాంతాలతోపాటు కర్నూలు నగరం తాగునీటి అవసరాలకు రెండు టీఎంసీల నీటిని విడుదల చేయాలని కోరి పది రోజులు దాటుతున్నా బోర్డు నుంచి ఎటువంటి స్పందన లేదు. గత 4-5 రోజులుగా ఒక మోస్తారుగా జిల్లాలో వర్షాలు కురవడంతో గాజులదిన్నె జలాశయానికి కొంత వరదనీరు వచ్చి చేరింది. తుంగభద్ర జలాశయం దిగువన పడిన వర్షాలతో వరదనీరు మంత్రాలయం వరకు చేరిందని అధికారులు చెబుతున్నారు. వర్షాలు కొనసాగితే నదిలో ప్రవాహం పెరిగి సుంకేసుల జలాశయానికి వరదనీరు పెరుగుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు.



ఆర్డీఎస్ వద్ద నీటి ప్రవాహం

తుంగభద్రలో 49 టీఎంసీలు

తుంగభద్ర జలాశమయంలో ప్రస్తుతం 49 టీఎంసీలు నిల్వ ఉన్నాయి. దిగువ కాల్వ కోటా 24 టీఎంసీలు కాగా ఇప్పుడున్న నిల్వల ప్రకారంకనీసం 6-7 టీఎంసీలు, కేసీ కాల్వకు 4-5 టీఎంసీలు వచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇటీవల బెంగళూరులో జరిగిన ఐఏబీ సమావేశం మినిట్స్ వెల్లడి కావాల్సి ఉంది. కాల్వల కింద ఆరుతడి పంటలు వేసుకొనేందుకు మాత్రమే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. శ్రీశైలం జలాశయంలో 215 టీఎంసీలకు 20 టీఎంసీల నీటిమట్టం నిల్వ ఉండటంతో జిల్లాలోని హంద్రీనీవా, పోతిరెడ్డిపాడు ద్వారా ఇప్పట్లో నీటి విడుదలకు అవకాశం లేదని తెలుస్తోంది.

ఐఏబీ సమావేశం సాధ్యమేనా?

ఇదే సమయంలో నీటిపారుదల సలహా మండలి (ఐఏబీ) సమావేశం నిర్వహించేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. అయితే జిల్లాలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ప్రజాప్రతినిదులు హాజరయ్యేందుకు అవకాశం లేదు. దీంతో సంబంధిత శాఖల అధికారులు కలెక్టరుతో సమావేశం కానున్నారు. తుంగభద్ర జలాశయంలో చేరిననీరు, కేసీసీ, ఎల్లెల్సీలకు ఎంతనీరు విడుదల చేసే అవకాశముందో అంచనా వేసి సమావేశంలో ప్రకటించనున్నారు. ప్రజాప్రతినిధులు లేకుండా ఐఏబీ సమావేశం నిర్వహించేందుకు ప్రణాళిక చేస్తున్నామని, కలెక్టరుతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని జలవనరుల శాఖ ఎస్ఈ ఎస్. చంద్రశేఖర్‌రావు 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ తెలిపారు. తుంగభద్ర నుంచి నీటివాటాను సాధిస్తామని స్పష్టం చేశారు.

అహోబిలాన్ని సందర్శించిన మంత్రి కొల్లు రవీంద్ర

ఆళ్లగడ్డ గ్రామీణ, న్యూస్‌టుడే: అహోబిలం లక్ష్మీనృసింహ స్వామి ఆలయాన్ని సోమవారం చట్ట, న్యాయ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర దర్శించుకున్నారు. దిగువ, ఎగువ అహోబిలాల్లో వెలసిన లక్ష్మీనృసింహ స్వామి, ఉగ్రనృసింహ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు అతిథి మర్యాదలతో సత్కరించి తీర్థప్రసాదాలను అందించారు. అనంతరం ఆయన దిగువ అహోబిలంలో ఉన్న బెస్త అన్నదాన సత్ర స్థలాన్ని పరిశీలించి మత్స్యకారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా మత్స్యకారులు తమకున్న సమస్యలను మంత్రికి వివరించారు. గండ్లేరు రిజర్వాయర్ లో చేపలు పట్టుకునేందుకు సౌకర్యంగా మత్స్యకారులకు సొసైటీ ఏర్పాటు చేయాలని కోరారు. తమ కుటుంబాలు, పిల్లల విద్యాభివృద్ధికి కృషి చేయాలన్నారు. బెస్త అన్నదాన సత్రానికి కేటాయించిన స్థలం సమస్యల్లో ఉందని దీనికి గుర్తింపు కల్గించి పట్టాలు అందజేయాల్సిందిగా సత్ర నిర్వాహకుడు గొడుగు వీరభద్రుడు విన్నవించగా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు.



మంత్రి కొల్లు రవీంద్రకు ప్రసాదాలు అందిస్తున్న అర్చకులు

తప్పు చేస్తే తప్పించుకోలేరు

- పంచాయతీరాజ్ కమిషనరు రామాంజనేయులు

ఆలూరు పట్టణం, న్యూస్‌టుడే : విధి నిర్వహణలో తప్పులు చేస్తే ఎంతటివారైనా తప్పించుకోలేరని రాష్ట్ర పంచాయతీరాజ్ కమిషనరు రామాంజనేయులు అన్నారు. ఆలూరులోని తన స్వగృహంలో విలేకరులతో మాట్లాడారు. ఉపాధి పనుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన పలువురు సాంకేతిక సహాయకులపై చర్యలు తీసుకున్న విషయమై ఆయన్ను అడగ్గా నిరుపేదలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం ఉపాధిహామీ పథకాన్ని ప్రవేశపెట్టిందని, ఇందులో అవకతవకలకు పాల్పడాలని చూస్తే చర్యలు తీసుకోవాల్సి వస్తుందని స్పష్టం చేశారు. సాంకేతిక సహాయకులు ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా విధులను సక్రమంగా నిర్వహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. తీవ్ర కరవు పరిస్థితుల దృష్ట్యా అన్ని గ్రామాల్లో ఉపాధి పనులు కల్పిస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరికి ఉపాధి కల్పించాలని అధికారులను ఆదేశించినట్లు పేర్కొన్నారు. రూర్బన్ పథకం కింద ఆలూరు మండలానికి మొదటి విడతగా రూ.10 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ పథకం కింద మొత్తం రూ.100 కోట్లు రావాల్సి ఉండగా విడతలవారీగా నిధులు విడుదల చేస్తారని వెల్లడించారు. ఆలూరు మండలాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దాలనే ఉద్దేశంతో రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాలతోపాటు ఆలూరు మండలాన్ని రూర్బన్ పథకం కింద ఎంపిక చేసినట్లు చెప్పారు. ఈ నిధులతో సీసీ రోడ్లు, భూగర్భ మురుగు కాల్వలతోపాటు ఇతర అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు.



ఆలయ పరిసరాల్లో భక్తులు, (అంతర్‌చిత్రంలో) పూజలందుకుంటున్న ఈరన్న స్వామి

నమో నారసింహ.. నమో వీరభద్ర

- శ్రావణమాస ఉత్సవాల్లో కిక్కిరిసిన భక్తులు

ఉరుకుంద(కౌతాళం), న్యూస్‌టుడే: నమో నారసింహ... నమో వీరభద్ర.. ఈరన్న మహరాజుకు జై అనే భక్తుల నామస్మరణతో ఉరుకుంద క్షేత్రం మారుమోగింది. శ్రావణమాస ఉత్సవాల్లో స్వామివారి విశేష రోజు నాలుగో సోమవారాన్ని పురస్కరించుకొని రాష్ట్రంతోపాటు కర్ణాటక, తెలంగాణ ప్రాంతాల నుంచి వేల సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఆదివారం రాత్రి నుంచి సోమవారం సాయంత్రం వరకు 50 వేల మందికి పైగా భక్తులు స్వామి సన్నిధికి చేరుకున్నట్లు అంచనా. ప్రత్యేక పూజలు, నైవేద్యాలు, అభిషేకాలు, భక్తుల పుణ్యస్నానాలతో ఆధ్యాత్మికత వెల్లువిరిసింది.

వెండి తొడుగులో మూలవిరాట్: స్వామివారి ఇష్ట వారం పురస్కరించుకొని స్వామివారి మూలవిరాట్‌ను వెండి కవచం, పూలతో ప్రత్యేకంగా ముస్తాబు చేశారు. తెల్లవారుజామున సుప్రభాత సేవ, పంచామృతాభిషేకాలు, ఆకుపూజలు, గోపూజ, నాగపూజ, వృక్షపూజ, నైవేద్యం, మంగళహారతి చేపట్టారు.



ఆట యంత్రాల వద్ద ...

భక్తుల సందడి : గత సోమవారం చంద్రగ్రహణం ప్రభావంతో భక్తుల సంఖ్య తగ్గినా ఈ సారి అధిక సంఖ్యలో రావడంతో సందడి నెలకొంది. వరసగా సెలవులు రావడంతో ఆదివారం రాత్రి నుంచే రద్దీ పెరిగింది. దీంతో నిరంతర దర్శనాలు కొనసాగించారు. భక్తులు దిగువ కాల్వలో, షవర్లు, బావి వద్ద పుణ్యస్నానాలు ఆచరించి ఆలయ పరిసరాల్లో వంటలు చేసి నైవేద్యాలు సమర్పించుకున్నారు. కోసిగి మార్గంలో కొండపై, ఆదోని మార్గంలోని దిగువ కాల్వ వద్ద, కౌతాళం మార్గంలోని ఆట యంత్రాల వద్ద అధిక రద్దీ నెలకొంది.

స్వామి సన్నిధిలో ప్రముఖులు - కానుకలు: ఉత్సవాలను పురస్కరించుకుని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రముఖులు స్వామివారిని దర్శించుకున్నారు. రాష్ట్ర పంచాయతీరాజ్ కమిషనర్ రామాంజనేయులు ముందు రోజు రాత్రే ఆలయం వద్దకు చేరుకొని నిద్రించారు. ఉదయం స్వామి సన్నిధిలో పూజలు నిర్వహించారు. జిల్లా వైద్యాధికారి నరసింహులు, కర్ణాటకలోని రాయచూరు జిల్లా ఎస్పీ పాటిల్, మాజీ ఎమ్మెల్సీ మసాల పద్మజ వేరు వేరు సమయాల్లో స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులు నైవేద్యాలతో పాటు కానుకలు సమర్పించుకున్నారు. కర్ణాటకలోని బళ్లారికి చెందిన ధనుంజయ రూ.35 వేలు, గద్వాలకు చెందిన పరిమళమ్మ రూ.10వేలు, గుడూరుకు చెందిన జనార్దన్ రెడ్డి రూ.10 వేలు అన్నదానానికి విరాళంగా సమర్పించుకున్నారు. ఆలయ పాలకమండలి అధ్యక్షుడు చెన్నబస్సప్ప, కార్యనిర్వహణ అధికారి మల్లికార్జున ప్రసాద్, ఎస్సై సుబ్రహ్మణ్యంరెడ్డి ఉత్సవాల పర్యవేక్షణ చేపట్టారు.

శ్రీగిరిపై ఉప్పొంగిన భక్తజన తరంగం

శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే: శ్రీశైల మహాక్షేత్రం సోమవారం భక్తజన సంద్రాన్ని తలపించింది. ఉవ్వెత్తున తరలివచ్చిన భక్తుల రద్దీతో క్షేత్రం అంతా కిటకిటలాడింది. రద్దీని దృష్టిలో ఉంచుకొని ఆలయవేళల్లో మార్పులు చేశారు. స్వామివారికి రుద్రాభిషేకం, అమ్మవారికి కుంకుమార్చన పూజలు నిర్వహించుకొని భక్తజనం ఆధ్యాత్మిక పరవశం చెందారు. శ్రావణమాస సోమవారంతో పాటు వరుస సెలవు రోజులు కావడంతో ఊహించినట్లుగానే భక్తజనం శ్రీశైలానికి పోటెత్తారు. మల్లికార్జునస్వామి స్పర్శదర్శనానికి భక్తులు ఎక్కువమక్కువ చూపారు. రద్దీ గంట గంటకు పెరుగడంతో దేవస్థానం, ప్రైవేటు సత్రాల్లోని గదులన్నీ భక్తులతో నిండిపోయాయి. గదులు లభించని భక్తులు డార్మెంటరీలు, సత్రాల ఆవరణలో బస చేశారు. సోమవారం తెల్లవారుజామున 3 గంటలకు ఆలయ ద్వారాలు తెరచారు. సుప్రభాతసేవ, ప్రాతఃకాలపూజలు, మహామంగళహారతి సేవలు నిర్వహించిన అనంతరం 4.30 గంటల నుంచి భక్తులను దర్శనాలకు అనుమతించారు. 5.15 గంటలకు ఆర్జిత అభిషేకాలు ప్రారంభమయ్యాయి. కల్యాణమండపంలో, అక్కమహాదేవి మండపాల్లో భక్తులు రూ.1,500 రుద్రాభిషేకాలు విడతల వారీగా జరుపుకున్నారు. రద్దీ అధికంగా ఉండడంతో రూ.5 వేల అభిషేకం టిక్కెట్లను సైతం భక్తులు తీసుకున్నారు. 1,000కి పైగా రుద్రాభిషేకాలను భక్తులను జరిపించుకున్నారు. రూ.150 టిక్కెట్టు దర్శనానికి 3 గంటలు, ఉచిత దర్శనానికి 6 గంటల సమయం పట్టింది. భక్తులకు ఉదయం నుంచి అల్పాహారాన్ని దేవస్థానం ఏర్పాటు చేసింది. క్యూలైన్లలోనే భక్తులకు అల్పాహారం అందజేశారు. భక్తులు శ్రీస్వామి అమ్మవార్లను దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. అన్నపూర్ణభవన్‌లో భక్తులకు ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం, సాయంత్రం అల్పాహారాన్ని ఏర్పాటు చేశారు. తెల్లవారుజాము నుంచి సాయంత్రం 3.30 గంటల వరకు భక్తులు ఏకధాటిగా స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. భక్తుల రద్దీతో ఆలయ క్యూకాంప్లెక్స్‌లోని 10 కంపార్టుమెంట్లు నిండిపోయాయి. చివరకు ఆలయ పరిసరాల్లోని రహదారులపై భక్తులు దర్శనం కోసం బారులు తీరారు. ఆలయం ఎదురుగా ఉన్న క్లాక్ రూంలో సామాన్లు భద్రపరుచుకోవడానికి కనీసంగా అరగంటసేపు భక్తులు వరుస కట్టి ఎదురుచూడాల్సి వచ్చింది. అభిషేకాలు జరిపించుకోవడంతో పాటు స్వామిఅమ్మవార్ల దివ్యమంగళస్వరూపాన్ని దర్శించుకునేందుకు భక్తులు ఆసక్తి చూపుతున్నారు. సోమవారం రాత్రికి 70 వేలకు పైగా భక్తులు దర్శనం చేసుకొని ఉంటారని అంచనా. మంగళవారం కూడా శ్రీశైలంలో భక్తుల రద్దీ కొనసాగే అవకాశం ఉంది.

అన్నదానానికి రూ.2 లక్షల విరాళం: శ్రీశైల దేవస్థానం నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి సోమవారం అనంతపురానికి చెందిన శ్రీదుర్గా ఆటోమోటీస్‌కు చెందిన ఎస్.వెంకటేశ్వరరావు రూ.2 లక్షల విరాళం అందజేశారు. దాతకు పర్యవేక్షకులు సూర్యనారాయణరెడ్డి స్వామి అమ్మవార్ల శేషవస్త్రం, ప్రసాదాలను అందజేసి సత్కరించారు.

వైభవంగా గోకులాష్టమి పూజలు: ద్వాదశ జ్యోతిర్లింగక్షేత్రమైన శ్రీశైల మహాక్షేత్రంలోని భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామివార్ల ఆలయ ప్రాంగణంలో సోమవారం వైభవంగా గోకులాష్టమి పూజలు జరిగాయి. ఈ సందర్భంగా ఉదయం 9.30 గంటలకు ఆలయ ప్రాంగణంలోని గోకులం వద్ద ఏఈవో కృష్ణారెడ్డి, స్థానాచార్యులు పూర్ణానందస్వామి 11 గోవులకు, 11 గోవత్సవము(ఆవుదూడలు)లకు శాస్త్రోక్తంగా పూజాదికాలు జరిపారు. అర్చకులు, వేదపండితులు లోకకల్యాణాన్ని ఆకాక్షింస్తూ..సంకల్పం పఠించారు. శ్రీసూక్తంతోనూ, గో అష్టోత్తర మంత్రంతోనూ, గోవులకు షోడశోపచార పూజలు జరిపారు. గోవులన్నింటికీ వస్త్రం, పుష్పాలను సమర్పించారు. కొందరు భక్తులు గోవు కాళ్ల మధ్య నుంచి దూరి దర్శనం చేసుకున్నారు. ఇలా చేయడం వల్ల శుభం కలుగుతుందన్నది భక్తుల విశ్వాసం.



రుద్రాభిషేకం జరుపుకొనేందుకు బారులు తీరిన భక్తులు



గోవుకు పూజలు చేస్తున్న అర్చకులు, అధికారులు



చీనీ చెట్లను నరికిన కేసు వివరాలు వెల్లడిస్తున్న ఎస్సై సోమ్లానాయక్

ఆస్తి పంచి ఇవ్వనందుకు సొంత పొలంలో ఘాతుకం

చీనీ చెట్లు నరికిన కేసులో వ్యక్తి అరెస్టు

కోయిలకొండ (కృష్ణగిరి,) న్యూస్‌టుడే: తండ్రి ఆస్తి పంచి ఇవ్వలేదన్న అక్కసును కొడుకు పచ్చని పొలంపై చూపాడు. సొంత పొలంలోనే చీనీ చెట్లను ధ్వంసం చేసి కటకటాల పాలయ్యాడు. మండలంలోని కోయిలకొండలో చీనీ చెట్ల నరికివేత కేసులో బోయ రాజు అనే వ్యక్తిని సోమవారం అరెస్టు చేసినట్లు ఎస్సై.సోమ్లానాయక్ తెలిపారు. గ్రామానికి చెందిన బోయపెద్దరంగప్ప అనే రైతుకు చెందిన 101 చీనీ చెట్లు, అతని తమ్ముడు వెంకటేష్‌కు చెందిన 10 మామిడి చెట్లు మంగళవారం రాత్రి నరికివేసిన సంగతి తెలిసిందే. బాధితుడు బోయ పెద్దరంగప్ప కుమారుడే ఈ ఘాతుకానికి పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు. బాధిత రైతు ముగ్గురు సంతానంలో రెండో కుమారుడు బోయ రాజు. ఇతను తనకు పొలం పంచి ఇవ్వాలని తండ్రితో చాలా సార్లు గొడవపడ్డాడు. కొడుకు ప్రవర్తన బాగా లేకపోవడంతో తండ్రి నిరాకరిస్తూ వచ్చారు. పొలం నాశనం చేస్తాడన్న ఆందోళనతో తండ్రి పంచివ్వలేదు. తనకు పొలం ఇవ్వడం లేదన్న కసితో గత మంగళవారం రాత్రి నిందితుడు బోయరాజు చీని చెట్లను నరికి వేసినట్లు ఎస్.ఐ. తెలిపారు. సోమవారం కోయిలకొండ ఉన్నత పాఠశాల సమీపంలో ఉండగా అదుపులోకి తీసుకుని రిమాండుకు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

ఈటీవీలో ఈనాడు

స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా ఈటీవీ ప్రత్యేక కార్యక్రమాలు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: కుజ, రాహు, కేతు గ్రహాలు అనుకూలించాలంటే... మంగళవారంరోజు ఏం చేయాలి?, ఆరోగ్యసిద్ధికి వాస్తురీత్యా ఏం చేయాలి?, 08-30: టాలీవుడ్ టైమ్: 09-00: స్పెషల్ ఈనాడు సినిమా: సర్దార్ పాపారాయుడు (ఎన్టీఆర్, శ్రీదేవి, శారద).

మధ్యాహ్నం

12-00: స్పెషల్ అభి'రుచి': సింగర్ దినకర్ అతిథిగా ఘుమఘుమలు 'కొబ్బరి క్యారెట్ పలావు', మీచేతివంట 'చాక్లెట్ కాఫీ', 'డ్రైఫ్రూట్ కస్టర్డ్ బిస్కెట్స్', జస్ట్ ఏ మినిట్ 'బేబీకార్న్ శాండ్‌విచ్' తయారుచేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు, 01-00: స్పెషల్ స్టార్ మహిళ: (మెగా గేమ్ షో) చైల్డ్ ఆర్టిస్ట్స్ స్పెషల్ ఎపిసోడ్..., 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి–2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: వసంతం (డైలీ సీరియల్), 04-30: జబర్దస్త్ (రిపీట్), 05-30: జబర్దస్త్ జల్సా టైం (రిపీట్), 06-00: శ్రీ భాగవతం (భక్తి రసాత్మక దృశ్య కావ్యం), (డైలీ సీరియల్), 06-30: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్)

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతిచినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: వీర – చిన్నారుల టాలెంట్ షో..., 10-30: 'ఫన్' డే (స్పెషల్ కామెడీ ప్రోగ్రాం).

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్
మధ్యాహ్నం 12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 అమ్మాయి క్యూటు అబ్బాయి నాటు రిపీట్
01:15 టాప్స్ రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు
03:00 తారక్ మామా అయ్యో రామ రిపీట్
03:30 సినిమా చూపిస్త మావ రిపీట్
సాయంత్రం
04:30 నా షో నా ఇష్టం
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా
రాత్రి
07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 హంగామా
09:00 పటాస్
09:30 అల్లరే అల్లరి
10:00 సరదాగా కాసేపు
10:30 తారక్ మామా అయ్యోరామ రిపీట్
11:00 పటాస్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

★ మానస (ఉ.6:00, సా. 6.00, రా. 11.00)
★ డా. ఈటీవి (ఉ. 6:30, 11:00, మ. 3:30. రా. 7:30)
★ యోగమంత్ర (ఉ.7:00, సా.5:30, రా. 10:30, 11:30)
★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 5:00, రా. 10:30)
★ అమృతం (ఉ.8:00, మ.12:30, రా.8:00)
★ హెల్దీ & టేస్టీ – (ఉ.8:30, మ.01:00, రా.8:30)
★ ఆరోగ్యమస్తు (ఉ.09:00, 10:30, మ.3:00, సా.4:00, రా.09:00)
★ జీవనరేఖ – విమెన్స్ హెల్త్ (ఉ.9:30, మ.2:00, రా.7:00)
★ బాడీ మైండ్ & సోల్– అంతరంగం (ఉ.10:00, మ.2:30, రా.9:30)
★ విహారి (మ.12:00, సా.6:30, రా.10:00)
★ హెల్దీ డయాబెటిక్ (మ.1:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: ధర్మయుద్ధం (రజనీకాంత్, శ్రీదేవి), 10-00: మార్నింగ్ షో: ప్రమీలార్జునీయం (ఎన్టీఆర్, బి.సరోజ), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: చిత్రం భళారే విచిత్రం (నరేశ్, రాజీవి), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: ఐ లవ్ ఇండియా (శరత్‌కుమార్, ప్రియారామన్), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: రాజసింహ (కాంతారావు, వాణిశ్రీ), 10-00: మై ఛాయిస్ (స్పెషల్ ప్రోగ్రాం).

ఈటీవీ అభిరుచి

ఇండిపెండెన్స్ డే స్పెషల్స్

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - ట్రై కలర్ కేసరి, స్వీట్ కార్న్ అండ్ క్యారట్ రైస్, ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో – ఫ్రూట్ అండ్ నట్ ప్యాన్ కేక్, ట్రై కలర్ స్వీట్ బేసిల్ దోస (ఇన్‌స్పెక్టర్ మాధవిలత), ఉ.10.00: ఆహారవీధిలో – ఫ్రోజెన్ డెసర్ట్ - ఎన్.యమ్.రాజేశ్వరీ - ఫౌండర్ ఆఫ్ "తోడు నీడ" ఆర్గనైజేషన్, ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు – తిరంగా ప్యూరీ, ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ – జండా దోశ శశికళ స్వామి సోషల్ వర్కర్, ఉ.11.30, రా.8:00: బాబాయ్ హోటల్ - బాదుషా, సింగర్ సాహితి, మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా - ట్రై కలర్ పేడ - సీఐ ధనలక్ష్మీ, మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్ – తిరంగా ఇడ్లీ - సింగర్ ధనుంజయ్, మ.12.30, రా.8.45: సూపర్ చెఫ్ - సపోటా లడ్డు, మ.12.45: సూప్స్ & స్టార్టర్స్ - ట్రై కలర్ పనీర్ టిక్కా, మ.1.00: వావ్ ఏమి రుచి (స్క్వేర్స్ స్పెషల్) – తిరంగ్ పన్నీర్ స్క్వేర్స్, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) - తిరంగా కోకోనట్ స్వీట్ - జ్ఞానప్రసూన - సోషల్ వర్కర్, మ.1.45: ట్రెండీ ట్రీట్స్ – ట్రై కలర్ బిస్కెట్స్, మ.2.15: డిజైనర్ డిష్ – గిల ఫిలదోస్ - సిఐడి ఆఫీసర్ - ఉషశ్రీ, మ.2.30: చోటా చెఫ్ – ట్రై కలర్ ఖీర్.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360⁰, 08-30 యువ (రిపీట్), 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ **రాధారాస్ బిహారీజీ మందిరం, జుహులా, ముంబాయి,** 5-00 ఘంటారావం, 05-30 అంతర్యామి (రిపీట్), 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360⁰, 08-30 యువ (రిపీట్), 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ **రాధాగోవింద్‌జీ మందిరం, జైపూర్, రాజస్థాన్,** **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి (రిపీట్), 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 15-08-2017

SVBC

ఉదయం: 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 ఇండిపెండెన్స్ డే సెలబ్రేషన్స్ - టీటీడీ విష్ణుసహస్రనామ స్తోత్రం, 07-30 లైవ్ ఇండిపెండెన్స్ డే సెలబ్రేషన్స్ - టీటీడీ - శ్రీవారి సేవలు(అష్టాదళ పాద పద్మారాధనసేవ), 08-00 శతమానంభవతి, 08-30 శ్రీకృష్ణ పూజాఫలం, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 రా..రా.. కృష్ణయ్య, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 ప్రత్యేక వార్తలు + ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 కృష్ణం వందే జగద్గురు -శ్రీ మైలవరపు శ్రీనివాసరావు, 03-30 మురళీరవం, **సాయంత్రం:** 04-00 శ్రీదేవీ కటాక్షం, 04-30 మంగళగౌరివ్రత వైశిష్ట్యం - వద్దిపర్తి పద్మాకర్, 05-00 లైవ్ ఎస్.డి.సేవ - తిరుమల + ప్రత్యేక వార్తలు, అళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 శ్రీకృష్ణలీలామృతం, 08-00 భక్తి చైతన్యం, 08-30 శ్రీకృష్ణావతారం - చాగంటి, 09-00 శ్రీకృష్ణక్షేత్రం -ఉడిపి 09-30 శ్రీ క్రిష్ణతత్వం - శ్రీ సామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 గోకులాష్టమి.

భక్తి TV

ఉదయం: 06-00 ద్వారక జన్మాష్టమి (లైవ్), 07-00 అర్చన, 07-30 జయకృష్ణముకుందా మురారీ, 08-00 పుణ్యక్షేత్రం, 08-30 శ్రీకృష్ణ శృంగార హారతి (లైవ్), 09-00 భజరే నందబాలం (లైవ్), 11.00 శ్రీకృష్ణహారతి (లైవ్), **సాయంత్రం:** 04-30 పుణ్యక్షేత్రం, 05-00 తారంగం..తారంగం, 05-30 జయకృష్ణముకుందామురారీ, 06-00 శ్రీలలితాసహస్రం, **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 హరేకృష్ణ (లైవ్), 08-00 జన్మాష్టమి మహోత్సవం (లైవ్), 09-00 భజరే నందబాలం, 09-30 బృందావనం, 10-00 జన్మాష్టమి వైభవం, 11-30 మధురాభిషేకం (లైవ్).

Zee తెలుగు

ఉదయం: 07-00 టెలిషాపింగ్, 07-30 ఓంకారం, 08-00 సినిమా: లౌక్యం, 11-00 కామెడి ఖిలాడీలు రిపీట్, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్ రష్, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం (రిపీట్), 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడి ఖిలాడీలు, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమ భాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా..., **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మీ, 08-30 పున్నాగ, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా: తడాఖా.

maa

ఉదయం: 07-00 మహాభారతం, 08-00రాశి ఫలాలు, 08-30 ఫన్ టైమ్, 09-00 సినిమా: ఎమ్.ఎస్.ధోని, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 సంసారం ఒక చదరంగం, 02-00 కుంకుమ పువ్వు, 02-30 బిగ్ బాస్ రిపీట్, **సాయంత్రం:** 04-00 సినిమా: మర్యాద రామన్న, 05-30 ఒకె జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీకళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమపువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ రిపీట్.

GEMINI

ఉదయం: 06-00 టెలి షాపింగ్ 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం రిపీట్, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: కృష్ణగాడి వీర ప్రేమగాథ, 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి 02-30 నాగిని 2 రిపీట్, 03-00 సినిమా: లయన్, 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని 2, 08-00 నువ్వు నాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 అగ్నిపూలు, 10-00 సినిమా: ఊపిరి.

HBO

ఉదయం: 06-00 బ్లాక్ రెయిన్, 08-05 ది గాడ్‌ఫాదర్, 08-23 రష్ అవర్ 2, 10-03 టీనేజ్ మ్యూటంట్ నింజా టర్టిల్స్ : అవుట్ ఆఫ్ ది షాడోస్, మధ్యాహ్నం: 12-00 ట్రిపుల్ ఎక్స్, 02-08 బ్యాట్‌మ్యాన్ వర్సెస్ సూపర్‌మ్యాన్ : డాన్ ఆఫ్ జస్టిస్, సాయంత్రం: 04-49 సూసైడ్ స్క్వాడ్, 06-55 జాక్ రీచర్ : నెవర్ గో బ్యాక్, రాత్రి: 09-00 ఐరన్ మ్యాన్, 11-15 ది ట్రాన్స్‌పోర్టర్ రీఫ్యూల్డ్.

అన్నదాతలో...

రేపు ఉదయం 6.30 గం.లకు

1. వర్షాకాలంలో చేపల చెరువుల్లో తీసుకోవలసిన జాగ్రత్తలు
2. వేరుశనగను ఆశించే చీడపీడలు - నివారణ
3. కందిలో పోషకాల యాజమాన్యం, సస్యరక్షణ

ఉచిత హెల్ప్‌లైన్ నెం.1800-425-4085కు ఉ.10-11 గం.ల మధ్య ఫోన్ చేయవచ్చు

రైతేరాజు

జైకిసాన్‌లో...

నేటి సాయంత్రం 6.30 గంటలకు

1. వర్షాభావం నేపథ్యంలో ప్రత్యామ్నాయ పంటలు- ప్రణాళిక సిద్ధం చేసిన సర్కార్
2. లాభాలు తెచ్చిన దానిమ్మ- కరువులో ఉపశమనం పొందిన కడప రైతులు

జైకిసాన్ కార్యక్రమాన్ని www.youtube.com/etv2jaikisan ద్వారా కూడా వీక్షించవచ్చు.

బొప్పాయి సాగులో మెలకువలు

తక్కువ ఖర్చుతో రెండేళ్ల పాటు దిగుబడి నిచ్చే ఈ పండ్ల తోటల సాగుకు ప్రస్తుతం అనుకూల సమయమని టి.నరసాపురం ఉద్యాన అధికారిణి ఎం.రత్నమాల వివరించారు.

★ ముందుగా బొప్పాయి గింజలను ఎంపిక చేసుకుని పాలిథిన్ సంచులలో పెంచుకోవాలి. చౌడు, రాతి, నీటి నిల్వలు ఉన్న భూములు సాగుకు పనికిరావు. ఇతర నేలల్లో ఎకరాకు వెయ్యి మొక్కలను రెండు మీటర్ల ఎడంతో నాటుకోవాలి. నాటడానికి 15 రోజుల ముందు 40 సెం.మీ. లోతు, వెడల్పు, పొడవు గల గుంతలను తీసుకోవాలి. తీసిన మట్టికి 20 కిలోల పశువుల ఎరువు, కిలో వేపపిండి, 20 గ్రాముల అజోస్పిరిల్లమ్, 20 గ్రాముల ఫాస్ఫోబ్యాక్టీరియాలను వేసి కలిపి గుంత నింపాలి. 40 నుంచి 60 రోజుల వయసున్న 15 సెం.మీ. పొడవున్న మొక్కలను సాయంత్రం పూట నాటుకోవాలి.



మేలైన రకాలు

పూసా జెయింట్: ఈ రకానికి చెందిన పండు ఆకర్షణీయంగా ఉండి, పెద్ద సైజులో దృఢంగా ఉంటుంది. గాలివానలకు తట్టుకుంటాయి. కూరలకు ఉపయోగపడతాయి.

రెడ్‌లేడీ: ఇది తైవాన్ రకం. పండ్లు ఆకర్షణీయంగా, పెద్దవిగా ఉండి నారింజ రంగు గుజ్జు కలిగి తియ్యగా ఉండటంతో పాటు నిల్వ ఉంటాయి. దూర ప్రాంత రవాణాకు అనుకూలం. తెగుళ్లను తట్టుకోలేదు.

సన్‌రైజ్ సోలో: నారింజ రంగు గుజ్జు కలిగి దిగుబడి బాగుంటుంది.

నీటి యాజమాన్యం: మొక్క దగ్గర నీరు నిల్వకుండా చూడాలి. బిందు సేద్యం ద్వారా అధిక దిగుబడులు పొందవచ్చు. చిన్న మొక్కలకు రోజుకు రెండు లీటర్లు, పెద్ద మొక్కలకు కాలానుగుణంగా రోజుకు 20 నుంచి 25 లీటర్ల నీటిని అందించాలి.

ఆకుముడత తెగులు: ఇది వైరస్ వలన వస్తుంది. ఈ తెగులు సోకిన మొక్కల ఆకులు ముడుచుకుని, కాయలు సహజ ఆకారం కోల్పోయి వంకరగా కాస్తాయి. కాయలు పక్వానికి రావు. దీని నివారణకు లీటరు నీటికి ఎసిఫేట్ 1.5 గ్రాములు కలిపి పిచికారి చేయాలి.

పాలసేకరణ: ఔషధాలకు ఉపయోగించే బొప్పాయి పాలను తీసేందుకు 70 నుంచి 90 రోజుల వయసు గల కాయకు పొడవునా నాలుగు వైపులా మూడు మి.మీ. లోతు ఉండేలా పదునైన వెదురు పుల్లతో గాటు పెట్టాలి. ఉదయం ఎనిమిది నుంచి తొమ్మిది గంటల లోపు అలా చేయాలి. పాలను కొబ్బరి చిప్పలో లేదా అల్యూమినియం పాత్రలో సేకరించాలి. జులై, ఆగస్టు నెలలో పాల ఉత్పత్తి అధికంగా ఉంటుంది.

– న్యూస్‌టుడే, టి.నరసాపురం.

పుదీన సాగుకు సూచనలు

పుదీనా తైలం ఉత్పత్తిలో మన దేశం అగ్రస్థానంలో ఉంది. పుదీనాలో నాలుగు రకాలు ఉన్నాయి.అవి జపనీస్ పుదీనా, స్పియర్ పుదీనా, పిప్పర్‌మెంట్ పుదీనా, బర్గామెట్ పుదీనా. మన దేశంలో జపాన్ పుదీనాకు మంచి గిరాకి ఉంది. దీని తైలాన్ని సుగంధ పరిమళాలు, పాన్ మసాలా, దగ్గు, జలుబు, నొప్పులను తగ్గించే ఔషధాల తయారీలో వినియోగిస్తారని, ఈ పంట సాగు వివరాలను వ్యవసాయ సహాయ సంచాలకులు రాజశేఖర్ తెలిపారు.

★ పుదీనా ఉష్ణ వాతావరణంలో బాగ పెరుగుతుంది. చలి, మంచు ప్రాంతాలు అనుకూలించవు. ఎర్రనేలలు, నల్ల నేలలు అనుకూలం. ఉదజని సూచిక 6.0 నుంచి 7.5 ఉన్న భూములు అనుకూలం.

★ దీనిని వేర్ల ద్వారా, కాండపు ముక్కల ద్వారా వ్యాప్తి చేస్తారు. ఎకరానికి 3-4 క్వింటాళ్ల తీగ ముక్కలు అవసరం. తీగ ముక్కలను 45 సెం.మీ. దూరంలో, వరుసలలో నాటుకొని మట్టితో కప్పాలి. ఇవి చిగుర్లు తొడిగి తీగలు సాగుతాయి.

రకాలు: శివాలిక్, హిమాలయ, కోసిమైయసక్షమ్ అనే రకాలు జపాన్ పుదీనాలో ముఖ్యమైనవి..

ఎరువులు: అఖరి దుక్కిలో 5 టన్నుల పశువుల ఎరువు, 50 కిలోల నత్రజని, 25 కిలోల భాస్వరం, 15 కిలోల పొటాష్ వేసుకోవాలి. నత్రజనిని 3 దఫాలుగా అనగా అఖరి దుక్కిలో సగం, 40 రోజులు, 80 రోజులకు మిగతా నత్రజని ఎరువు వేసుకోవాలి.


★ ప్రతి 7-10 రోజులకు తప్పనిసరిగా నీరు పెట్టాలి. పంటకాలంలో కనీసం 15 తడులు ఇవ్వాలి.

★ నాటిన తర్వాత 120 రోజులకు మొదటిసారిగా, తదుపరి 60-70 రోజులకు కోతలు తీసుకొని నూనెబట్టి ద్వారా తైలాన్ని తీయాలి. కోత తరువాత 4-5 గంటలు నీడలో ఆరబెడితే నాణ్యత బాగుంటుంది. రెండు లేదా మూడు కోతల తర్వాత పైరును తీసేసి మళ్లీ నాటుకోవాలి.

★ ఎకరాకు దిగుబడి 15-20 టన్నులు, తద్వారా 70-75 కిలోల తైలం లభిస్తుంది. ఎకరాకు ఖర్చు రూ.8 వేల నుంచి రూ.10 వేలు (మొదటి సంవత్సరం) నికరాదాయం రూ.15 వేల వరకు ఉంటుంది.

–న్యూస్‌టుడే, హాలహర్వి

ఒక మాటపై ఉందాం.. గెలుపు బాట వేద్దాం


ప్రచారంలో పాల్గొన్న మంత్రులు శిద్దా రాఘవరావు, అఖిలప్రియ, మాజీ మంత్రి బండారు సత్యనారాయణ

నిఘా నీడలో నంద్యాల

- 60 సీసీ కెమెరాల ఏర్పాటు



నంద్యాల గ్రామీణం, న్యూస్‌టుడే: నంద్యాల పట్టణంలో 60 సీసీ కెమెరాలను సమస్యాత్మక ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తున్నారు. పోలీసులు గుర్తించిన కేంద్రాల్లో సోమవారం వాటిని అమరుస్తున్నారు. గతంలో నంద్యాల పురపాలక ఆధ్వర్యంలో రూ.20 లక్షలతో 60 సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. వాటిని పట్టణంలోని రెండో పట్టణ పోలీస్‌స్టేషన్ నుంచి పర్యవేక్షిస్తారు. గతంలో అమర్చిన వాటిలో కొన్ని మరమ్మతులకు గురయ్యాయి. ప్రస్తుతం పోలీసు శాఖ ఆధ్వర్యంలో మరో 60 కెమెరాలను పట్టణంలో అమర్చేందుకు ఏర్పాట్లు చేశారు. మొత్తం 120 కెమెరాలను రెండో పట్టణ పోలీస్‌స్టేషన్‌లోని కమాండ్ కంట్రోల్ రూం నుంచి పర్యవేక్షిస్తుంటారు. సీసీ కెమెరాల ఏర్పాటు పూర్తయితే పట్టణంలో ఏ చిన్న సంఘటన చోటుచేసుకున్నా వెంటనే కమాండ్ కంట్రోల్ రూంలో ఉన్న పోలీసులు గుర్తించి సంబంధిత ఏరియాలో ఉన్న బ్లూకోట్ సిబ్బందికి సమాచారం ఇస్తారు. వారు వెంటనే సంఘటనా స్థలానికి వెళ్లి అక్కడ జరుగుతున్న కార్యకలాపాలను అదుపు చేయడం, అక్కడ ఉన్న నిందితులను అదుపులోకి తీసుకోవడం చేస్తారు. ఈ నెల 23న జరగనున్న ఉప ఎన్నికల కంటే ముందే పూర్తిగా పట్టణంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలనుకుంటున్నామని డీఎస్పీ గోపాలకృష్ణ న్యూస్‌టుడేతో పేర్కొన్నారు.

ప్రచారం ఎలా సాగుతోంది..!


ప్రచారం చేస్తున్న టీజీ వెంకటేశ్

అఖిలమ్మ.. అచ్చం శోభమ్మలా ఉన్నావమ్మా


మంత్రి భూమా అఖిలప్రియను ఆప్యాయంగా పలకరిస్తున్న మహిళ

పచ్చ చొక్కా.. గెలుపు ఎంచక్కా


పచ్చ చొక్కాలు వేసుకుని ప్రచారానికి వచ్చిన యువకులు

అన్న పార్టీకి జై


మూడు చక్రాల సైకిల్‌పై ప్రచారానికి వచ్చిన దివ్యాంగుడు

అవ్వ.. నీకు దండం.. నీ ఓటెంతో ప్రియం


వృద్ధురాలికి నమస్కరిస్తున్న శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి

అఖిలక్కతో ఓ సెల్ఫీ


అఖిలప్రియతో సెల్ఫీ తీసుకుంటున్న యువతి


'బ్రహ్మన్న'కు అక్కల మద్దతు


ర్యాలీలో విక్టరీ చూపుతున్న మహిళలు

శిల్పాను గెలిపించండి


మహిళలను ఓటు అడుగుతున్న శిల్పా మోహన్‌రెడ్డి కుమార్తె శిల్పా

'బహుళ' అంతస్తు.. ఆకర్షణకు ఓ ఎత్తు



■ అపార్ట్‌మెంట్ కమిటీలతో నాయకుల చర్చలు
■ రంగంలోకి దిగిన నిర్మాణదారులు

బహుళ అంతస్తులకు ఉప ఎన్నికల 'సెగ' తగిలింది. ఉన్నత కులాలు, వర్గాలు ఎక్కువగా నివసించే ఈ సముదాయాల్లో ఇప్పుడిప్పుడే ప్రధాన రాజకీయ పార్టీలు అడుగుపెట్టి ఓటర్లను ఆకర్షిస్తున్నాయి. ఒక వైపు ప్రచారం నిర్వహిస్తూనే నివాసితుల పేర్లు సేకరిస్తున్న పార్టీ బాధ్యులు వినూత్నంగా మద్దతు కోరే ప్రయత్నాలు చేస్తున్నాయి. ఇక్కడ ఇంటింటి ప్రచారం కంటే ఈ ఓట్లను లాక్కోవడానికి తమ మార్కు రాజకీయాలను మొదలుపెట్టాయి. దీంతో ఈ రాజకీయం కాస్త ఆసక్తికరంగా మారింది. - న్యూస్‌టుడే, నంద్యాల పట్టణం

నంద్యాలలో పెద్ద ఎత్తున బహుళ అంతస్తుల సముదాయాలున్నాయి. పట్టణంతోపాటు శివారు ప్రాంతాల్లో 82 బహుళ అంతస్తుల సముదాయాలు ఉన్నాయి. ఇక్కడ సుమారు 14 వేల మంది వరకు ఓటర్లున్నారు. పట్టణ ఓటర్లు 1,42,628 మంది కాగా, ఇందులో 12 శాతం ఓటర్ల వరకు ఈ బహుళ అంతస్తుల సముదాయంలోనే ఉన్నారు. ప్రత్యేక శ్రేణి మున్సిపాల్టీ అయినా ఇక్కడ కనిష్ఠంగా 20 ఫ్లాట్ల నుంచి గరిష్ఠంగా 100 ఫ్లాట్ల వరకు ఉన్నాయి. ఒక్కొక్క బహుళ అంతస్తు సముదాయంలో సరాసరి 200 నుంచి 600 వరకు ఓటర్లు ఉన్నారు. ఇక్కడ నివాసితులు చాలా వరకు ఉద్యోగులు, వ్యాపారులు, బడా భూస్వాములు, వృత్తి నిపుణులు, వివిధ స్థాయి ప్రజాప్రతినిధులు ఉన్నారు. ఎగువ మధ్య తరగతి, సంపన్న శ్రేణి వర్గాలు ఇందులో ఓటర్లుగా నమోదై ఉన్నారు. తమకున్న పరిమితుల దృష్ట్యా రాజకీయ పార్టీలకు బహిరంగంగా మద్దతు తెలిపే స్థితుల్లో ఈ వర్గాలు లేవు. 'ఓటు'తో జవాబు చెప్పే విధంగా ఈ వర్గం ఉన్న నేపథ్యంలో ప్రధాన రాజకీయ పార్టీలు ఇక్కడ 'పాగా' వేయడానికి ప్రయత్నాలు సాగిస్తున్నాయి. ఇందులో భాగంగా మూడు రకాల ప్రణాళికలు అమలు చేస్తున్నాయి. ఆ క్రమంలోనే చాలా సముదాయాల్లో మొదటి మెట్టును దాటుకుని ముందుకు పోయాయి.

బహుళ 'ఓటర్లు' ఎక్కడంటే..: పట్టణంలో బహుళ అంతస్తుల సముదాయాలు బాలాజీ కాంప్లెక్స్, ఎస్బీఐ కాలనీ, ఎన్జీవో కాలనీ, పద్మావతినగర్, సరస్వతీనగర్, సంజీవనగర్, శ్రీనివాసనగర్, మూలసాగరం ప్రాంతాల్లో ఉన్నాయి. ఒక్క ఎన్జీవో కాలనీలోనే చిన్నా, పెద్ద సముదాయాలు 20 వరకు ఉన్నాయి. ఎస్బీఐ కాలనీలో 10, బాలాజీ కాంప్లెక్స్‌లో 8, సంజీవనగర్, శ్రీనివాసనగర్‌లో 15, పద్మావతినగర్‌లో 7, సాయిబాబా నగర్‌లో 4, టెక్కెలో 2 తదితర ప్రాంతాల్లో ఉన్నాయి. ఈ సముదాయాల్లో ఎక్కువగా ఆళ్లగడ్డ, కోవెలకుంట్ల, బనగానపల్లె ప్రాంతాలకు చెందిన రైతులు, వ్యాపారులతోపాటు పట్టణానికి చెందిన ఉద్యోగులు, వ్యాపారులు, ప్రైవేటు సంస్థల అధికారులు ఉన్నారు. వీరి వ్యాపారం, విధులు, అవసరాల నేపథ్యంలో ఏ రాజకీయ పార్టీ పక్షాన నేరుగా ప్రచారం చేయడంగాని, మద్దతు తెలపడంగాని చేయడం లేదు. గుంభనంగా వ్యవహరిస్తూ గత కొన్నేళ్లుగా తమ తీర్పును పోలింగ్ రోజు వెల్లడిస్తున్నారు. శరవేగంగా పట్టణం అభివృద్ధి చెందుతుండటంతో బహుళ అంతస్తుల సముదాయాల ఓట్లు కీలకంగా మారాయి. 2004 నుంచి ఈ ఓట్లు ప్రధాన పార్టీల గెలుపు ఓటములపై ప్రభావం చూపుతున్నాయి. ప్రత్యేకించి ఈ సముదాయాల్లోని నివాసితుల్లో ప్రధానంగా రెండు సామాజిక వర్గాల ఓట్లు పెద్ద ఎత్తున ఉన్నాయి. ఎన్జీవో కాలనీతోపాటు ఎస్బీఐ, మూలసాగరం, బొమ్మలసత్రం, సాయిబాబా నగర్, బాలాజీ కాంప్లెక్స్, పద్మావతినగర్, సరస్వతినగర్, శ్రీనివాసనగర్‌లోని సముదాయాల్లో 65 శాతం నుంచి 70 శాతం వరకు ఒక సామాజిక వర్గం ఓటర్లు ఉన్నారు. మరో సామాజిక వర్గం ఓటర్లు సంజీవనగర్, బాలాజీ కాంప్లెక్స్, టెక్కె, ఎస్బీఐ కాలనీ ప్రారంభం ప్రాంతంలో నిర్మించిన సముదాయాల్లో ఉన్నారు. ఈ విషయాన్ని గుర్తించిన తెదేపా, వైకాపాలు ఇక్కడ ప్రచారానికి మంచి ప్రాధాన్యం ఇస్తూనే ఓటర్లను తమ వైపు తిప్పుకోవడానికి అష్టకష్టాలు పడుతున్నారు.

మూడంచెల ప్రణాళిక అమలు: బహుళ అంతస్తుల సముదాయాల్లోకి రాజకీయ పార్టీల ప్రచారం దశాబ్ద కాలం క్రితం ఉండేది కాదు. ఒక్క కౌన్సిలర్ స్థాయి ఎన్నికలకు మాత్రమే వార్డులో నిల్చుండే అభ్యర్థులు ప్రచారానికి వచ్చేవారు. ఇక్కడ పార్టీల సమావేశాలు, సభలు నిర్వహించడానికి బహుళ అంతస్తుల సముదాయం కమిటీ నిరాకరించేది. ఎవరికి ఇష్టమైన పార్టీకి వారు ఓటు వేసుకోవచ్చు కానీ రాజకీయ సమావేశాలు, సభలు, ప్రచారానికి సుముఖత చూపేవారు కాదు. మారుతున్న కాలాన్నిబట్టి ఒకటి, రెండు చోట్ల ప్రచారానికి నాయకులు పోవడంతో 2009 నుంచి స్వల్పంగా కొన్ని సముదాయాల్లో ప్రచారానికి అనుమతి వచ్చింది. ఒక 2014లో అన్ని సముదాయాల్లోకి ప్రధాన పార్టీలు వెళ్లి ప్రచారం చేశాయి. కానీ ఇప్పటికీ చాలా సముదాయాల్లో బయట వ్యక్తులుగాని, నాయకులుగాని సభలు నిర్వహించడం లేదు. దీంతో తెదేపా, వైకాపాలు ముందుగా సముదాయాల నివాసితులను గుర్తించడం ప్రారంభించారు. బంధువులుగాని, మిత్రులుగాని పరిచయస్తులుగాని పార్టీల సానుభూతిపరులను గుర్తించి వారితోనే స్థానికులతో మాటామంతీ కలుపుతున్నారు. అక్కడి తమ వారితోనే ప్రచారం నిర్వహించడం వంటి రెండో పద్ధతిని అమలు చేస్తున్నారు. అన్నీ అనుకూలిస్తే అక్కడే సభలు, సమావేశాలు పెట్టి మద్దతు తీసుకోవడం వంటి మూడో పద్ధతిని ప్రయోగిస్తున్నారు. తెదేపా, వైకాపాలు బహుళ అంతస్తుల ఓటర్ల మద్దతు పొందే క్రమంలో ఆ నిర్మాణదారులతో కూడా చర్చిస్తున్నారు.

నంద్యాల ఉప సంగ్రామం

పరిస్థితులు ఎలా ఉన్నాయంటే..

- 2014 ఎన్నికల్లో ఎన్జీవో-ఎస్బీఐ కాలనీల మధ్య ఉన్న ఒక బహుళ అంతస్తుల సముదాయంలో ఉన్న 80 ఫ్లాట్ల ఓట్లను ఒక పార్టీకి వేయించిన నాయకుడు ఒకరు ప్రస్తుతం పార్టీలు మారి పోటీ చేస్తున్న అభ్యర్థుల వెంట నడవకుండా గతంలో పని చేసిన పార్టీకే మద్దతు తెలిపారు. ప్రధాన పార్టీ అభ్యర్థిని పిలిపించి సభ పెట్టడంతోపాటు విందు భోజనం ఏర్పాటు చేశారు.
- మూడేళ్ల క్రితం అసెంబ్లీ ఎన్నికలో ఒక పార్టీకి మద్దతు తెలిపిన ఎన్జీవో కాలనీలోని ఒక సముదాయం ప్రస్తుతం మరో పార్టీ వెంట నడుస్తోంది.
- పద్మావతినగర్‌లోని ఒక సముదాయంలో నంద్యాల మండలంలోని ఒక గ్రామానికి చెందిన సర్పంచి నివసిస్తున్నారు. ఈయన నేరుగా రెండు రోజుల క్రితం పార్టీ జెండాను పెట్టుకుని తమ సామాజిక వర్గం, పరిచయస్తుల ఇళ్లకు వెళ్లి మద్దతు కోరారు.
- బాలాజీ కాంప్లెక్స్‌లోని ఒక బహుళ అంతస్తు సముదాయం నిర్మాణానికి తన స్థలాన్ని ఇచ్చిన చోటా నాయకుడు ఒకరు ప్రస్తుతం ఈ ఓట్లను తాను పని చేసే పార్టీ వైపు తీసుకురావడానికి విశ్వప్రయత్నాలు చేస్తున్నారు.

జాగ్రత్త మీది.. భద్రత మాది


పట్టణ శివారులో తనిఖీలు చేస్తున్న పోలీసులు

బంగి.. ఓటరు కాళ్లకు వంగి


ఓటరు కాళ్లకు నమస్కరిస్తున్న మాజీ మేయర్ బంగి అనంతయ్య

యువకులతోనే హస్తగతం కావాలి


పట్టణంలో యువకులతో మాట్లాడుతున్న పీసీసీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి

పైసలిస్తే ఇక వెళ్తాం



ఓ హోటల్ వద్ద ప్రచారానికి వచ్చిన మహిళలు

అమ్మా.. మామయ్యకు మద్దతివ్వండి


9వ వార్డులో మహిళలను ఓటు అడుగుతున్న శిల్పా కోడలు నాగినిరెడ్డి

రాయలసీమ వాదాన్ని వినిపించండి


ప్రచారం చేస్తున్న రాపస అధ్యక్షుడు బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి

కింద చూసుకోండి.. 'సెల్ఫీ'గోల్ కాకండి


నంద్యాల 15వ వార్డులో వైకాపా ప్రచారంలో ప్రమాదకరంగా సెల్ఫీ తీసుకుంటున్న యువకులు

మోగిన ప్రెషర్ 'కుక్కర్' విజిల్


ప్రచారం చేస్తున్న నవతరం పార్టీ అభ్యర్థి

ఏడాదిన్నర బాదుడుకు అర్సమని బాదేస్తాంద్రు

ఎన్నికల చి(సి)త్రాలు

నంద్యాల సాంస్కృతికం, న్యూస్‌టుడే: పొద్దుగాల వచ్చినోండ్లు మాపట్యాల అవుతున్నా కొంప దిక్కు పట్టల్యా. పొద్దు గూకేటపుడు టోకెన్లిస్తుంద్రు. టోకెన్లిస్తేనే అన్న లెక్కిస్తడు. ఈల్లందరు పని చేయించుకోనీకి ముందుంటరు. చీటీలిచ్చేకాడ అర్సలేదని ఎన్నిసొడ్లు పెడతరో గట్టిగరిసేటోల్లకు బాగ సూస్కుంటరు. ఎగస్పార్టీ వాళ్లైతే మరీ ఒయ్యారంగా ఉంది యవ్వారం. ఎన్ని గీతలు గిరిగీస్తరో. అందుకే ఆడికైతే మొగోల్లే పోతరు. యాడైనా యాలకు పోకపోతే రేపటి సంది రావొద్దు పొమ్మంట్రు. పొద్దుగూకుతంది. బడి నుంచి పిల్లొల్లొచ్చుంటారు. వాళ్లకు బువ్వొండి పెట్టాల పెనిమిటేమో ఎగస్పార్టీ పెచారానికి పొయిండు. తూలుకొంటు వచ్చాడేమోనన్న గుబులు ఇంగ నిలబడనీడం లేదు. అట్టొస్తే గోలతో రాత్రంతా జాగారమే. మల్లా పొద్దుటే పనికి పోటం కష్టం. తొందరగా చీటీ డబ్బులిస్తే బాగుండు. ఇంటికెల్లొచ్చు. అన్న ఇంగొక్క ఈధిలో జై కొట్టాలన్నడు తిరగాలన్నడు. కొంపకు ఎల్లేటపుడే గట్టిగా జైకొడితేనే రేపటి సంది నర్సమ్మక్కా పెచారానికి రా అంటరు. లేకపోతే అంతే సంగతులు. నడెండకాడ కడుపులో పడ్డ నాల్గు మెతుకులు అర్సిన అర్పులకు ఎపుడో ఆవిరైపోనయ్. ఇంకాస్త ఓపిక తెచ్చుకొని అరిస్తే అయిపోద్ది. ఎంత ఓపిక తెచ్చుకొన్నా మాట పెగల్టంల్యా.. గొంతు సన్న బడ్డాది. ముందున్నాయన మందు మీదున్నట్టుండు. అర్సు నర్సమ్మక్కో అర్సు అని కేకేసిండు. ఈ పద్దినాలు కష్టపడి తిరిగితే ఎట్టోకట్ట ముగ్గురు పిల్లలకు బడి సంచులు, కొత్త బట్టలు కొనొచ్చు. ఎలచ్చన్లలో ఎవరు గెలుస్తారేమోగాని వాల్లవాల్ల ఏడాదిన్నర బాదుడుకు ఇపుడే బాదటం మొదలు పెట్టింద్రు, నెత్తిమీద టోపి, బుజాన జెండా మొయటం, అర్సిందే అరవటం... సూసెటోల్లకు ఎంత అభిమానమొ అనుకొన్నా నా గుండెల్లో మాట ఎవరికెరుక. ఈ నాల్దినాల సంది ఎలచ్చన్లయిపోతే మల్లా పని కోసం ఎత్తుక్కోవాల. చేతి పనులకు కాలం చెల్లె.. కుటీర పరిశ్రమల్లేకపాయె ఇన్ని ఏల మంది కూలీలు పని చెయ్యనీకి ఫ్యాక్టరీలు పరిశ్రమలు ఎన్నటికి పెడతరో. సెయ్యనీకి పని కావాలయ్యా అంటే అయిదేళ్లకోసారి ఇలాంటి పనులు సెపుతరు. అసలు ఆళ్లకి జయ్ కొట్టే జనం కావాల. జెండా పట్టే జనం కావాల. అందరికి పని దొరికితే ఈళ్లకు పని సేసేటోల్లు దొరకరేమోనన్న బయమేమో మరి. ఆ మాట బయటికి సెపితే ఛీ బానిసలు... బానిసకింత అహంకారమా అంటారేమో. ఇంకా మాట్లాడితే రేషన్ కార్డు తీస్తారేమో, కొంప కూలుస్తారేమో... అందుకే కూలీ జనానికి నాయకులంటే భయం భయం ఎమైనా సేస్తరు. అందుకే

జై కొడదాం.

జై జై నాయకా..!



పారదర్శకతకు సెలవిచ్చేశారు

(మొదటిపేజీ తరువాయి) మండల విద్యాధికారి, మిగిలినవారు ఉపవిద్యాధికారి ఆధీనంలో ఉంటారు.



అసలేం జరిగింది

విధుల్లో భాగంగా 2015 నవంబరు 26 నుంచి డిసెంబరు 26 వరకు(నెలరోజులు) ఉపాధ్యాయులు సాధికార గణనలో పాల్గొన్నారు. విధులు నిర్వహిస్తున్న గ్రామంలోనే ఇంటింటికి తిరిగి కుటుంబ వివరాలను సేకరించారు. గ్రామ జనాభాను బట్టి ఒక్కో పాఠశాల నుంచి ఒకరు లేక ఇద్దరు ఉపాధ్యాయులు పాల్గొనేలా చర్యలు తీసుకున్నారు. సర్వేలో భాగస్వాములైన ఉపాధ్యాయులకు సంబంధిత మండల రెవెన్యూ తహసీల్దార్ పాల్గొన్నట్లు ధ్రువపత్రం అందజేశారు. నెలరోజుల్లో ఆదివారం, ప్రభుత్వ సెలవుల్లో పనిచేసినందుకుగాను అదనంగా ఏడు రోజులు సీసీఎల్ ఇవ్వాలని కోరినప్పటికీ అప్పట్లో అనుతులు ఇవ్వలేదు. రెండేళ్ల తరువాత ఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టిన 36 మంది మండల విద్యాధికారులు సీసీఎల్ మంజూరు చేస్తూ ప్రొసీడింగ్ ఇస్తున్నారు. రెండు సంవత్సరాల తరువాత సీసీఎల్ మంజూరు చేయడం ఏమిటని ఇతర ఉపాధ్యాయులు మండిపడుతున్నారు. వాస్తవానికి ఎంఈవో గుర్తించిన రోజు నుంచి ఆరు నెలలలోపు మాత్రమే సీసీఎల్‌ను వినియోగించుకోవాల్సి ఉంటుంది. నిబంధనలకు వ్యతిరేకంగా ఇచ్చిన ప్రొసీడింగ్‌ను జిల్లా విద్యాధికారులు ఇంతవరకు ప్రశ్నించకపోవడంపై విమర్శలు ఎదురవుతున్నాయి.

● ప్యాపిలి మండలానికి చెందిన విద్యాధికారి గణనలో పాల్గొన్న ఉపాధ్యాయులకు సీసీఎల్ మంజూరు చేస్తున్నట్లు 2017 జూన్‌లో ప్రొసీడింగ్స్ ఇచ్చారు. ఇది ఇక్కడికే పరిమితం కాకుండా ఇతర మండలాలకు విస్తరించి జిల్లా వ్యాప్తగా ఉన్న ఎంఈవోలపై ఒత్తిడి పెరిగింది. గోనెగండ్ల, కృష్ణగిరి, ఓర్వకల్లు మండలాల్లోని ఉపాధ్యాయులకు సీసీఎల్ మంజూరు చేసేందుకు రంగం సిద్ధమైనట్లు సమాచారం.

● వాస్తవానికి పనిదినాల్లోనే గణన సక్రమంగా సాగలేదని, గ్రామస్థులను పాఠశాలలకు పిలిపించి సమాచారం సేకరించినట్లు తమ దగ్గర ఆధారాలు ఉన్నాయని.. అలాంటిది సెలవు రోజుల్లో ఏవిధంగా పనిచేస్తారని.. ఇది నమ్మశక్యంగా లేనందువల్ల అప్పట్లో కొందరు అధికారులు సీసీఎల్ మంజూరు చేయలేదని చెబుతున్నారు.

మెప్పు పొందడానికేనా?

పాఠశాలలు సక్రమంగా నిర్వహిస్తూ సమయపాలన పాటించేలా చర్యలు తీసుకోవడం, పర్యవేక్షణ, నిత్యం తనిఖీలు చేపట్టి విద్యాశాఖ బలోపేతానికి కృషి చేయాల్సిన మండల విద్యాధికారులు ఈ చర్యతో పరోక్షంగా బడి ఎగ్గొట్టడానికి అవకాశం ఇచ్చినట్లు ఉందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఒకవైపు ప్రభుత్వ సెలవు రోజుల్లోనూ ప్రత్యేక తరగతులు నిర్వహించి విద్యార్థుల నైపుణ్యాలు పెంచాలని ప్రభుత్వం పదేపదే చెబుతుండగా ఇంకోవైపు నూతనంగా బాధ్యతలు చేపట్టిన మండల విద్యాధికారులు ఉపాధ్యాయుల మెప్పు పొందడానికి ఇలా చేస్తున్నట్లు చెబుతున్నారు. ఉపాధ్యాయులు ప్రొసీడింగ్ ఇచ్చిన రోజు నుంచి ఆరు నెలల్లోపు ఏడు రోజుల సెలవులు సద్వినియోగం చేసుకోవాలని ఉత్తర్వులు ఇవ్వగా ఎంఈవోలు తాము చేసిన తప్పులను ఎవరూ ప్రశ్నించకుండా ఉండటానికే ఇలా ఎత్తుగడ వేస్తున్నారని సంఘాలు ఆరోపణలు ఎక్కుపెడుతున్నాయి.

క్రమబద్ధీకరణకు ఉద్యమాలే శరణ్యం

ఆదోని పట్టణం, న్యూస్‌టుడే : విద్యుత్తు కాంట్రాక్టు కార్మికుల క్రమబద్ధీకరణకు ఉద్యమాలే శరణ్యమని యూఈఈయూ (యునైటెడ్ ఎలక్ట్రికల్ ఎంప్లాయీస్ యూనియన్) రీజనల్ అధ్యక్షుడు భాస్కర్, కాంట్రాక్టు కార్మికల సంఘం డివిజన్ అధ్యక్షుడు సత్యనారాయణ పిలుపునిచ్చారు. ఆదోనిలో సోమవారం జరిగిన సమావేశంలో మాట్లాడారు. విద్యుత్తు శాఖలో ఏళ్ల తరబడి చాలీచాలని జీతాలతో పలువురు ఒప్పంద కార్మికులుగా కాలం వెళ్లదీస్తున్నారని చెప్పారు. ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు కనీస వేతనాలు అమలు కావటంలేదన్నారు. ఒప్పంద కార్మికులను క్రమబద్ధీకరణ చేస్తామంటూ ఎన్నికల ముందు హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి సైతం కార్మికుల గోడు పట్టించుకోవటంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులను క్రమబద్ధీకరించాలంటూ 16వ తేదీన సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన చలో విజయవాడను జయప్రదం చేయాలన్నారు.

మెట్టినింటి వేధింపులకు వివాహిత ఆత్మహత్య

పందిర్లపల్లె (కృష్ణగిరి) న్యూస్‌టుడే: పందిర్లపల్లెకు చెందిన చంద్రమ్మ (24) అనే మహిళ మెట్టినింటి వేధింపులు భరించలేక ఆత్మహత్య చేసుకున్నారు. ఎస్సై.సోమ్లానాయక్ తెలిపిన వివరాల మేరకు.. దేవనకొండకు చెందిన చంద్రమ్మకు కృష్ణగిరి మండలం పందిర్లపల్లెకు చెందిన బాలకృష్ణతో తొమ్మిదేళ్ల క్రితం పెళ్లయ్యింది. వారికి ఇద్దరు కుమారులు ఉన్నారు. కొన్నిరోజులుగా బాలకృష్ణ, భార్య చంద్రమ్మను వేధింపులకు గురిచేస్తున్నారు. నీతో కాపురం చేయడం తనకు ఇష్టం లేదని హింసిస్తుండడంతో జీవితంపై విరక్తి చెందిన ఆమె సోమవారం ఇంట్లోనే ఉరివేసుకొన్నారు. గమనించిన కుటుంబసభ్యులు కర్నూలు ఆసుపత్రికి తరలించారు. అక్కడ ఐసీయూలో చికిత్స పొందుతూ రాత్రి మృతి చెందారు. ఆదివారం రాత్రి బాలకృష్ణ తన కూతురును తీవ్రంగా కొట్టాడని ఆత్మహత్య చేసుకునేలా ప్రేరేపించడంతోనే ఆమె అఘాయిత్యానికి పాల్పడినట్లు చంద్రమ్మ తండ్రి వెంకటేశ్వర్లు పోలీసులకిచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. భర్త బాలకృష్ణ, మామ జయన్నపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తునట్లు ఎస్సై తెలిపారు.

దళితులను కించపరిస్తే సహించం



దళితులతో మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు సుభాష్‌చంద్రబోస్ మాదిగ

ఆస్పరి, న్యూస్‌టుడే : దళితులను చిన్నచూపు చూస్తే సహించమని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు సుభాష్ చంద్రబోస్ మాదిగ, రాష్ట్ర నాయకుడు గోవిందరాజులు మాదిగ అన్నారు. చిరుమాన్‌దొడ్డి గ్రామంలోని ఎస్సీ కాలనీలో సోమవారం వారు పర్యటించారు. స్థానిక దళితులతో సమావేశం నిర్వహించారు. గ్రామంలో నేటికీ రెండు గ్లాసుల పద్ధతి ఉందని, ఆలయాలు ఉన్నా ప్రవేశం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి స్పందించిన వారు మాట్లాడుతూ మీకు అండగా ఉంటామని.. దళితులకు న్యాయం చేసేలా చూస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు సంజప్ప మాదిగ, ఆంధ్రయ్య, మండల అధ్యక్షుడు సంజన్న తదితరులు పాల్గొన్నారు.

అండగా ఉంటాం

దళితులకు అండగా ఉంటామని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి, వర్గ సభ్యుడు షడ్రక్, కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆనంద్‌బాబు, దళిత హక్కుల పోరాటసమితి జిల్లా కార్యదర్శి గురుదాస్ అన్నారు. వారు సోమవారం చిరుమాన్‌దొడ్డి దళిత కాలనీలో పర్యటించారు. ఆలయ ప్రవేశం చేయకుండా అడ్డుకోవడం దారుణమన్నారు. ప్రభుత్వం వెంటనే ఆలయ ప్రవేశం చేయించేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండు చేశారు. అనంతరం ఆలూరు సీఐ గౌస్, ఆస్పరి ఎస్సై వెంకటరమణతో మాట్లాడారు. దళితుల సమస్యలను సత్వరం పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు మహానంది, హనుమంతు, రామాంజనేయులు, రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

మద్యం రవాణా.. విక్రయానికి వ్యూహం

ఆగస్టు 15న నిషేధాజ్ఞలు ఉన్నా ఏర్పాట్లు

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే: జిల్లాలో కొందరు మద్యం వ్యాపారులకు మద్యం విక్రయాలు, ఆదాయమే లక్ష్యంగా మారింది. కనీస విలువలు పాటించటం లేదు. చివరకు స్వాతంత్ర్య దినోత్సవమనే గౌరవ భావం లేకుండా వ్యవహరిస్తున్నారు. ఆగస్టు 15 సందర్భంగా మద్యం విక్రయాలపై నిషేధం ఉంది. మద్యనిషేధ, అబ్కారీశాఖ అధికారులు విక్రయాలు జరగకుండా ఈ మేరకు చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. ఈసారి అదే నిషేధాజ్ఞలు ఉండగా మద్యం వ్యాపారులు అనధికారికంగా మద్యం విక్రయించేందుకు వ్యూహం రచించారు. ముందురోజు సోమవారం పలు గ్రామాల్లోని గొలుసు దుకాణాలకు మద్యం రవాణా చేసి విక్రయించేందుకు ఏర్పాట్లు చేసుకున్నారు. నగరం, పట్టణాల పరిధిలోని కొందరు మద్యం వ్యాపారులు, బార్ల నిర్వాహకులు వారివద్ద పనిచేసే సిబ్బందితో చుట్టుపక్కల పరిసరాల్లోని చిన్నదుకాణాల్లో అమ్మకాలు సాగేలా ఏర్పాట్లు చేసుకున్నారు. దేశం కోసం ఒక్కరోజు ఆదాయాన్ని వదులుకోలేని వీరి తీరు బాధాకరం.

జిల్లాలో ప్రస్తుతం 198 మద్యం దుకాణాలు, 33 బార్లు ఉన్నాయి. ఈనెల 14 వరకు రూ.25.80 కోట్ల మద్యాన్ని వ్యాపారులు కొనుగోలు చేశారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో ఐఎంఎల్ డిపోలో పరిమితంగా మద్యం ఇస్తున్నారు. గత ఏడాది ఆగస్టులో ఎంత మద్యం తీసుకున్నారో అంతే సరకును ఇప్పుడు ఇస్తున్నారు. మద్యం వ్యాపారుల వ్యూహాన్ని మద్యనిషేధ, అబ్కారీ, పోలీసు శాఖల అధికారులు ఏవిధంగా భగ్నం చేస్తారో చూడాలిమరి.

గొలుసు దుకాణాల జోలికి వెళితే నెలసరి మామూళ్లు ఇవ్వలేం

గొలుసు దుకాణాలను నిరోధించడం ఒక్క మద్యనిషేధ, అబ్కారీ శాఖతో సాధ్యం కాని కార్యం. పోలీసు శాఖతోనే పూర్తిస్థాయిలో నిర్మూలన సాధ్యం అవుతుందన్నది అందరికీ తెలిసిన వాస్తవం. ప్రస్తుతం మద్యం వ్యాపారులకు లాభశాతం తగ్గించిన నేపథ్యంలో వ్యాపారులు గొలుసు దుకాణాల ద్వారా అధిక మోతాదులో సరకు విక్రయించుకుంటూ ఆదాయాన్ని పెంచుకుంటున్నారు. మద్యం దుకాణాలకు, పోలీసు స్టేషన్‌లకు మధ్య ఉన్న నెలసరి మామూళ్ల సంబంధం అందరికీ తెలిసిన బహిరంగ రహస్యం. ప్రస్తుతం జిల్లాలో ప్రతి మద్యం దుకాణం నుంచి పోలీసులు రూ.20 వేల నుంచి రూ.30 వేల వరకు వసూలు చేస్తున్నారు. అయితే ముఖ్యమంత్రి గొలుసు దుకాణాల నిర్మూలనను ప్రతిష్టాత్మకంగా తీసుకోవటంతో పోలీసు ఉన్నతాధికారులు సైతం వీటిపై దాడులు నిర్వహించి కేసులు నమోదు చేయాలని ఆదేశిస్తున్నారు. ఈ మేరకు పలువురు ఎస్సై, సీఐలు దాడులు చేపట్టడం మొదలు పెట్టడంతో వీటిని వ్యాపారులు ప్రతిఘటిస్తున్నారని తెలిసింది. గొలుసు దుకాణాల జోలికి వెళితే నెలసరి మామూళ్లు ఇవ్వలేమని కుండబద్ధలు కొట్టినట్లు చెబుతుండటంతో చాలామంది పోలీసు అధికారులకు దిక్కుతోచని పరిస్థితి నెలకొంది.

నాలుగేళ్లకే నూరేళ్లు


■ మిద్దె పైనుంచి పడి బాలుడి మృతి

ఆలూరు పట్టణం, న్యూస్‌టుడే : ప్రమాదవశాత్తు మిద్దెపై నుంచి పడి ఓ బాలుడు మృతి చెందిన ఘటన హత్తిబెళగల్‌లో సోమవారం జరిగింది. గ్రామానికి చెందిన బాబు, జిలాన్‌బీకి ఇద్దరు సంతానం. వీరిలో హర్షద్ (4) రెండో కుమారుడు. ఈ క్రమంలో సోమవారం హర్షద్ ఆడుకునేందుకు ఇంటి మిద్దెపైకి వెళ్లారు. ఆడుకుంటూ ప్రమాదవశాత్తు కింద పడిపోయాడు. వెంటనే తల్లిదండ్రులు ఆలూరులోని ఆసుపత్రికి తీసుకొస్తుండగా మార్గమధ్యలో ప్రాణాలు కోల్పోయారు. దీంతో కుటుంబసభ్యుల రోదనలు మిన్నంటాయి. కళ్లముందు తన చిలిపి చేష్టలతో అలరించే బాలుడు అకస్మాత్తుగా మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.



మృతి చెందిన హర్షద్

వెదుర్లు, కలప స్వాధీనం



ట్రాక్టర్లలో కలపను వేసుకొని వస్తున్న అటవీ సిబ్బంది

గాజులపల్లె (మహానంది), న్యూస్‌టుడే: మహానంది మండలం గాజులపల్లెమెట్ట, గాజులపల్లె ఆర్.ఎస్. గ్రామంలో సోమవారం తెల్లవారు జాము నుంచే అటవీశాఖ అధికారులు, సిబ్బంది విస్తృతంగా దాడులు చేశారు. సుమారు 1,500 వెదుర్లు, రెండు కోత మిషన్లు, టేకు కర్రలను స్వాధీనం చేసుకొన్నారు. వీటి విలువ సుమారు రూ.3.50 లక్షలు ఉంటుందని తెలిపారు. అనుమతులు లేకుండా తీసుకొచ్చిన వెదురు కర్రలు, టేకు కలపను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. నంద్యాల డీఎఫ్ఓ శివప్రసాద్ ఆధ్వర్యాన ఎఫ్ఆర్ఓలు గౌడు, ప్రవీణ్‌కుమార్, ఎఫ్ఎస్ఓలు రేష్మి, లక్ష్మయ్య, ఇతర సిబ్బంది ట్రాక్టర్లలో కలపను వేసుకొని గాజులపల్లె ఆర్.ఎస్.లోని అటవీశాఖ డిపోకు తరలించారు.

ఆస్తి కోసం కుమారుడు వేధిస్తున్నాడు

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే: ఎస్పీ ఆదేశాల మేరకు సోమవారం స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలో డీసీఆర్‌బీ సీఐ సుబ్రహ్మణ్యం ప్రజాదర్బార్ నిర్వహించారు. బాధితుల నుంచి వినతులు స్వీకరించి విచారణ జరిపి న్యాయం చేస్తామని తెలిపారు. వచ్చిన వినతులు కొన్ని...

● తన భర్తకు పింఛను వస్తుందన్న కారణంగా ఆయన్ను ఇంట్లో ఉంచుకొని తనను ఇంట్లో నుంచి కుమారుడు వెళ్లగొడుతున్నాడని, పైగా ఉన్న మూడు ఎకరాల పొలాన్ని తనకు రాసివ్వాలని వేధిస్తున్నాడని న్యాయం చేయాలని ఓర్వకల్లు మండలం కన్నమడకల గ్రామానికి చెందిన సుబ్బమ్మ ఫిర్యాదు చేశారు.

● తన స్థలానికి ఏర్పాటు చేసిన కంచెను కొందరు తొలగించారని, ఈ విషయంపై ప్రశ్నించిన తన భార్యను దుర్భాషలాడారని వారిపై చర్యలు తీసుకోవాలని రుద్రవరం మండలం ఎల్లావత్తుల గ్రామానికి నరసింగరావు విన్నవించారు.


● తనకు ఐదుగురు కుమార్తెలని, తన రెండో కుమార్తె షేక్‌దావత్‌కు చెందిన రెండు ఎకరాల పొలాన్ని దౌర్జన్యంగా ఆక్రమించుకొన్నారని, చర్యలు తీసుకోవాలని వెలుగోడు మండలం వేల్పనూరు గ్రామానికి చెందిన మహ్మద్ షరీఫ్ కోరారు.

● తన భర్త చనిపోయాడని, ఉన్న ఒక కుమారుడు, ఒక కుమార్తెను అత్తగారు తీసుకెళ్లారని, పిల్లలను తనకు ఇప్పించాలని పందిపాడుకు చెందిన ఉమాదేవి ఫిర్యాదు చేశారు.

● తన పొలాన్ని నాశనం చేసి ఆక్రమించుకొనేందుకు తన తమ్ముడు యత్నిస్తున్నాడని రక్షణ కల్పించాలని కోడుమూరు మండలం వెంకటగిరి గ్రామానికి చెందిన రామగిడ్డయ్య కోరారు.

ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

Advt Spl. Feature




స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

"సత్యం ఒక్కటే జీవితాన్ని సన్మార్గంలో తీసుకొని వస్తుంది"

- మహాత్మగాంధీ

జననం: 02-10-1869, మరణం: 30-01-1948



స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

"సమయానికి కొలమానం సంవత్సరాలు గడిచిపోవడం కాదు. కానీ ఆ కాలంలో మనం ఏం చేశాం, ఎలా ఉన్నాం ఏం సాధించమన్నది ముఖ్యం"

- జవహర్‌లాల్ నెహ్రూ

జననం: 14-11-1889, మరణం: 27-05-1964



స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

"దేశం అభివృద్ధి చెందడమంటే అద్దాల మేడలు, రంగుల గోడలు కాదు, పౌరుని నైతికాభివృద్ధే నిజమైన దేశాభివృద్ధి"

- బి.ఆర్. అంబేద్కర్

జననం: 14-04-1891, మరణం: 06-12-1956



స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

"జీవితాన్ని ప్రేమిస్తాం
మరణాన్నీ ప్రేమిస్తాం
మేం మరణించి
ఎర్రపూల వనంలో పూలై పూస్తాం,
ఉరికంబాన్ని ఎగతాళి చేస్తాం,
నిప్పురవ్వల మీద నిదురిస్తాం"

- భగత్‌సింగ్

జననం: 27-09-1907, మరణం: 23-03-1931



స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

"ఒక దేశం గొప్పదనం దానిలో అంతర్లీనమైన ప్రేమ, త్యాగాల ఆదర్శాలే దాని స్ఫూర్తి".

- సరోజినీ నాయుడు

జననం: 13-02-1879, మరణం: 02-03-1949




స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

"మనిషి విజ్ఞానం పొందితేనే వికాసవంతుడవుతాడు".

- చంద్రశేఖర్ ఆజాద్

జననం: 23-07-1906, మరణం: 27-02-1931



స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

"స్వాతంత్ర్యం నా జన్మసిద్ధ అధికారం, దానిని సాధించేందుకు ఏదైనా చేస్తాను".

- లోకమాన్య బాలగంగాధర్ తిలక్

జననం: 23-07-1856, మరణం: 01-10-1920



స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

"నాకు మీ రక్తాన్ని ఇవ్వండి, నేను మీకు స్వాతంత్ర్యం ఇస్తాను".

- సుభాష్ చంద్ర బోస్

జననం: 23-01-1897, మరణం: 18-10-1945



స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

"ఏ ప్రభుత్వమైతే అమాయకులైన ప్రజలపైన దాడి జరుపునో ఆ ప్రభుత్వం నాగరిక ప్రభుత్వం అనబడదు". - లాలా లజపతిరాయ్

జననం: 28-01-1865, మరణం: 17-11-1928

ప్రతిభ

ఆగస్టు 8: రాష్ట్రీయం

తెలుగు రాష్ట్రాల మధ్య బదిలీలకు అనుమతి

♦ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలు అంతర్రాష్ట్ర బదిలీలకు అనుమతినిస్తూ, దీనికి సంబంధించిన మార్గదర్శకాలను జారీ చేశాయి. భార్యాభర్తల బదిలీలు, స్థానిక (జిల్లా, జోనల్, బహుళ జోనల్), కేంద్రం ఆమోదం పొందిన రాష్ట్ర స్థాయి కేటగిరీల్లో పరస్పర బదిలీలకు అనుమతి లభించింది. ప్రభుత్వ శాఖలతో పాటు స్థానిక సంస్థల ఉద్యోగులకు కూడా ఇవి వర్తిస్తాయి. తెలుగు రాష్ట్రాల విభజన సందర్భంగా కమలనాథన్ కమిటీ ఆధ్వర్యంలో ఉద్యోగుల విభజన జరిగింది. 58, 42 శాతం దామాషాలో కేటాయింపులు జరిపారు. వివిధ కారణాలతో చాలామంది ఒక రాష్ట్రం నుంచి మరో రాష్ట్రానికి బదిలీలను కోరారు. దీనిపై గవర్నర్ నరసింహన్ నేతృత్వంలో రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం జరిగింది. ఇద్దరు సీఎంలు అంతర్రాష్ట్ర బదిలీలకు ఆమోదం తెలిపారు.

'సంకల్పం నుంచి సిద్ధి వరకు' నినాదం ఎవరిది?

కరెంట్ అఫైర్స్

జాతీయం

ఆగస్టు 4

నావిక్‌కు భారత పరమాణు గడియారాలు

♦ సొంత జీపీఎస్ వ్యవస్థ (నావిక్)లో స్వదేశీకరణ దిశగా భారత్ కీలక ముందడుగు వేసింది. నావిక్‌కు భారత పరమాణు గడియారాల ద్వారానే సమయాన్ని అందించేందుకు భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో)కు చెందిన ఇస్ట్రాక్ సెల్, దిల్లీలోని నేషనల్ ఫిజికల్ ల్యాబొరేటరీ (ఎన్‌పీఎల్) మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. దీని ప్రకారం ఇస్రోకు అత్యంత కచ్చితమైన సమయాన్ని ఎన్‌పీఎల్ అందిస్తుంది. ఇది అందించే భారత ప్రామాణిక సమయానికి (ఐఎస్‌టీ) అనుగుణంగా 'నావిక్' సమన్వయమవుతుంది.

ఆగస్టు 7

అగర్తలాలో ఎల్‌పీజీ బాట్లింగ్ కర్మాగారం



♦ రూ. 143 కోట్లతో అగర్తలాలో నిర్మించనున్న ఎల్‌పీజీ బాట్లింగ్ కర్మాగారానికి కేంద్ర చమురు శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ శంకుస్థాపన చేశారు. ఈశాన్య రాష్ట్రాలకు ఎదురవుతున్న వంట గ్యాస్ కొరతను అధిగమించడానికి చిట్టగాంగ్ నుంచి త్రిపుర వరకు సహజ వాయువు గొట్టపు మార్గాన్ని నిర్మించనున్నట్లు తెలిపారు. పశ్చిమ్ బంగలోని సిలిగురి నుంచి బంగ్లాదేశ్‌లోని పార్వతీపూర్ వరకు డీజిల్ చేరవేయడానికి గొట్టపు మార్గాన్ని నిర్మించనున్నట్లు చెప్పారు. గృహావసరాల కోసం పేదలు వినియోగించే కిరోసిన్, వంటగ్యాస్ సిలిండర్లపై రాయితీ కొనసాగుతుందని ధర్మేంద్ర ప్రధాన్ స్పష్టం చేశారు.

ఆగస్టు 8

అయోధ్యకు పరిష్కారం

♦ అయోధ్యలో వివాదాస్పద స్థలానికి సముచిత దూరంలో ముస్లింలు అధికంగా నివసించే ప్రాంతంలో మసీదును నిరభ్యంతరంగా నిర్మించుకోవచ్చంటూ ఉత్తర్ ప్రదేశ్ షియా సెంట్రల్ వక్ఫ్‌బోర్డు సుప్రీంకోర్టుకు తన అభిప్రాయాన్ని సూచనప్రాయంగా తెలిపింది. ఈ వ్యవహారంలో వివిధ హిందూ సంస్థలు చేస్తోన్న డిమాండ్‌కు మద్దతుగా ముందుకొచ్చిన తొలి ముస్లిం సంస్థ యూపీ షియా బోర్డే అవుతుంది. అయితే అదే సమయంలో బాబ్రీ మసీదు స్థలం తమ సొంత ఆస్తి అని, ఈ వివాదానికి సామరస్యపూర్వక పరిష్కారానికి చర్చలు జరిపే హక్కు తమకు మాత్రమే ఉందని కూడా వక్ఫ్‌బోర్డు స్పష్టం చేసింది.

ఆగస్టు 9

క్విట్ ఇండియా ఉద్యమ 75వ వార్షికోత్సవం

♦ క్విట్ ఇండియా దినోత్సవ 75 వ వార్షికోత్సవాన్ని దేశ వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ 'సంకల్పం నుంచి సిద్ధి వరకు' అనే నినాదాన్ని ఇచ్చారు. పీడిస్తోన్న సమస్యల నుంచి దేశానికి విముక్తి కల్పించి, 2022 నాటికి సరికొత్త భారతావనిని తీర్చిదిద్దడానికి ప్రజలు ప్రతిజ్ఞ తీసుకోవాలని మోదీ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రూపొందించిన ఎనిమిది తపాలా బిళ్లలను రాష్ట్రపతి భవన్‌లో జరిగిన ఎట్‌హోం కార్యక్రమంలో విడుదల చేశారు.

గుజరాత్ రాజ్యసభ ఎన్నికలు

♦ గుజరాత్ నుంచి రాజ్యసభకు జరిగిన ఎన్నికల ఫలితాలు వెల్లడయ్యాయి. భాజపా నుంచి బరిలో దిగిన జాతీయ అధ్యక్షుడు అమిత్ షా, కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ సునాయాసంగా గెలుపొందగా, మూడో అభ్యర్థి బల్వంత్ సింగ్ రాజ్‌పుత్ మాత్రం ఓటమి పాలయ్యారు. సోనియా గాంధీ రాజకీయ కార్యదర్శి అహ్మద్ పటేల్ వెంట్రుకవాసిలో ఓటమిని తప్పించుకుని విజయం సాధించారు. గెలవడానికి అవసరమైన 44 ఓట్లను దక్కించుకున్న పటేల్ అయిదోసారి రాజ్యసభకు ఎన్నికయ్యారు.

ఆగస్టు 10

హమీద్ అన్సారీ పదవీ విరమణ

♦ రెండు విడతల్లో పదేళ్లపాటు రాజ్యసభ ఛైర్మన్, ఉప రాష్ట్రపతి హోదాల్లో సేవలందించిన మహ్మద్ హమీద్ అన్సారీ పదవీ కాలం పూర్తయ్యింది. ఈ నేపథ్యంలో ఆయనకు రాజ్యసభ ఘనంగా వీడ్కోలు పలికింది.

పెరగనున్న కేంద్ర ప్రభుత్వ వ్యయం

♦ కేంద్ర ప్రభుత్వ వ్యయం 2019-20 ఆర్థిక సంవత్సరం నాటికి రూ. 26 లక్షల కోట్లకు చేరే అవకాశం ఉందని పార్లమెంటుకు సమర్పించిన ఆర్థికశాఖ అధికార పత్రం వెల్లడించింది. మూలధన వ్యయం 25% పెరిగి, ఆ ఆర్థిక సంవత్సరం నాటికి రూ. 3.9 లక్షల కోట్లకు చేరుతుందని, ఒక్క రక్షణ రంగ వ్యయమే 22% పెరుగుతుందని ఈ నివేదిక పేర్కొంది. రెవెన్యూ వ్యయంతో కలిపి ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఖర్చు రూ. 21.46 లక్షల కోట్లుగా, వచ్చే ఏడాది రూ. 23.4 లక్షల కోట్లుగా ఉంటుందని తెలిపింది.

ఆగస్టు 11

వెంకయ్య నాయుడు ప్రమాణ స్వీకారం

♦ దేశ 15 వ ఉపరాష్ట్రపతిగా (వ్యక్తుల పరంగా 13) తెలుగుబిడ్డ ముప్పవరపు వెంకయ్య నాయుడు ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్రపతి భవన్‌లోని దర్బార్ హాల్‌లో రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించారు. వెంకయ్య భగవంతుడి పేరిట ప్రమాణం చేశారు.

♦ ఉపరాష్ట్రపతిగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం రాజ్యసభ అధ్యక్షుడిగా పదవీ బాధ్యతలు చేపట్టిన వెంకయ్య నాయుడు రాజ్యసభ కార్యకలాపాలను నిర్వహించారు. ఈ సందర్భంగా సభ్యులనుద్దేశించి స్ఫూర్తిదాయక ప్రసంగం చేశారు.

అంతర్జాతీయం

ఆగస్టు 6

ఉత్తర కొరియాపై ఆంక్షలు

♦ ఉత్తర కొరియాపై కఠిన ఆంక్షలను విధిస్తూ అమెరికా రూపొందించిన ఒక తీర్మానానికి ఐరాస భద్రతా మండలి ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. దీనివల్ల ఉత్తర కొరియాకు ఏటా 100 కోట్ల డాలర్ల మేర ఆదాయాన్నిచ్చే ఎగుమతులపై నిషేధం అమలవుతుంది. అమెరికా అధ్యక్షుడిగా డోనాల్డ్ ట్రంప్ బాధ్యతలు చేపట్టాక ఉత్తర కొరియాకు వ్యతిరేకంగా చేపట్టిన మొదటి చర్య ఇదే. దీనికి ఉత్తర కొరియా మిత్రపక్షం చైనా కూడా మద్దతు తెలపడం విశేషం.

ఆగస్టు 7

♦ వివాదాస్పద దక్షిణ చైనా సముద్రంలో చైనా కృత్రిమ దీవులను ఏర్పాటు చేయడం, వాటిపై నిర్మాణాలు చేపట్టడం, సైనికీకరణను అమెరికా, జపాన్, ఆస్ట్రేలియా ఖండించాయి. మనీలాలో జరిగిన ఆసియాన్ విదేశాంగ మంత్రుల సదస్సు సందర్భంగా కొన్ని ఆసియాన్ దేశాలు దక్షిణ చైనా సముద్ర వివాదం విషయంలో చర్చలపై చైనా విధి విధానాలకు అంగీకారం తెలిపాయి. ఇలా చైనా పట్ల ఆసియాన్ వైఖరి మెత్తబడిన తరుణంలో ఈ మూడు దేశాలు ఈ మేరకు సంయుక్త ప్రకటన విడుదల చేశాయి.

ఆగస్టు 9

వీసా రహిత ప్రవేశాన్ని ప్రకటించిన ఖతార్

♦ భారత్‌తో సహా 80 దేశాల ప్రజలకు వీసా రహిత ప్రవేశానికి అనుమతి ఇస్తున్నట్లు ఖతార్ ప్రకటించింది. ఈ 80 దేశాల ప్రజలు ఖతార్ చేరుకున్న వెంటనే అక్కడికక్కడే పర్యటక వీసాలను మంజూరు చేస్తారు.

వార్తల్లో వ్యక్తులు

ఆగస్టు 5

నీతి ఆయోగ్ వైస్ ఛైర్మన్‌గా రాజీవ్ కుమార్



♦ నీతి ఆయోగ్ తదుపరి వైస్ ఛైర్మన్‌గా డాక్టర్ రాజీవ్ కుమార్‌ను నియమిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ఆక్స్‌ఫర్డ్‌లో ఆర్థిక శాస్త్రంలో డీఫిల్, లఖ్‌నవూ విశ్వవిద్యాలయంలో పీహెచ్‌డీ చేసిన రాజీవ్ కేంద్ర విధానాల పరిశోధన సంస్థలో సీనియర్ ఫెలోగా ఉన్నారు. గతంలో ఫిక్కీకి సెక్రటరీ జనరల్‌గా, భారతీయ అంతర్జాతీయ ఆర్థిక సంబంధాల పరిశోధన మండలికి చీఫ్ ఎగ్జిక్యూటివ్‌గా పనిచేశారు.

ఆగస్టు 8

ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ దీపక్ మిశ్రా



♦ సుప్రీంకోర్టు తదుపరి ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ దీపక్ మిశ్రా నియమితులయ్యారు. ప్రస్తుత భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ జేఎస్ ఖేహర్ ఈనెల 27 న పదవీ విరమణ చేస్తోన్న నేపథ్యంలో ఈ నియామకం జరిగింది. దీపక్ 1977 లో న్యాయవాదిగా నమోదు చేసుకున్నారు. 1996 లో ఒడిశా హైకోర్టులో అదనపు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 1997 లో మధ్యప్రదేశ్ హైకోర్టుకు బదిలీ అయ్యారు. 2009 లో పట్నా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా, 2010 లో దిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టారు. 2011 లో సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు.

రాష్ట్రీయం - తెలంగాణ

ఆగస్టు 8

వయోపరిమితికి మరో రెండేళ్లు..

♦ పబ్లిక్ సర్వీస్ కమిషన్, ఇతర నియామక సంస్థల ద్వారా భర్తీ అయ్యే ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల గరిష్ఠ వయో పరిమితి పెంపుదలను మరో రెండేళ్లు అమలు చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. సాధారణ నియామకాలకు మాత్రమే పెంపుదల వర్తిస్తుందని, పోలీసు, అబ్కారీ, అటవీ, అగ్నిమాపక, జైళ్ల శాఖల్లాంటి యూనిఫాం సర్వీసులకు వర్తించదని పేర్కొంది. తెలంగాణ ఆవిర్భావం తర్వాత నిరుద్యోగుల వినతి మేరకు ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న 34 ఏళ్ల గరిష్ఠ వయోపరిమితిని 44 ఏళ్లకు పెంచుతూ 2017 జులై 27 న ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఆ గడువు 2017 జులై 26 తో ముగిసిపోయింది. తాజాగా దీన్ని మరో రెండేళ్లపాటు అంటే 2019 జులై 26 వరకూ అమలు చేసేందుకు ఆదేశాలిచ్చింది.

ఆగస్టు 10

ఎస్సారెస్పీ పునరుజ్జీవ పథకానికి శంకుస్థాపన

♦ ఎస్సారెస్పీ పునరుజ్జీవ పథకానికి సంబంధించిన వరద కాలువ వద్ద ఏర్పాటు చేసిన పైలాన్‌ను ముఖ్యమంత్రి కేసీఆర్ ఆవిష్కరించారు. అనంతరం పోచంపాడు వద్ద గోదావరి ఒడ్డున ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో రైతులను ఉద్దేశించి ప్రసంగించారు. మేడిగడ్డ నుంచి తరలించే జలాలతో 45 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తామని ప్రకటించారు. ప్రధాన గోదావరిలో ఎగువ రాష్ట్రమైన మహారాష్ట్ర నుంచి చుక్కనీరు రాకపోయినా శ్రీరాంసాగర్ ప్రాజెక్టు, కాలువలు నిత్యం జలకళతో ఉట్టిపడేలా రూ. 2 వేల కోట్లతో ఎస్సారెస్పీ పునరుజ్జీవ పథకానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది.

రాష్ట్రీయం - ఆంధ్రప్రదేశ్

♦ విశాఖపట్నంలో ఏర్పాటు చేసిన ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పెట్రోలియం అండ్ ఎనర్జీకి (ఐఐపీఈ) జాతీయ ప్రాధాన్యత హోదా కల్పిస్తూ లోక్‌సభలో ప్రవేశపెట్టిన బిల్లు ఆమోదం పొందింది. ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలోని 13 వ షెడ్యూల్‌లో పేర్కొన్న హామీ ప్రకారం కేంద్ర ప్రభుత్వం గతేడాది విశాఖపట్నంలోని ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ఐఐపీఈని ప్రారంభించింది. మిగతా జాతీయ విద్యా సంస్థల్లాగే డిగ్రీలు ప్రదానం చేసే స్వయం ప్రతిపత్తి కల్పించడానికి ఈ బిల్లును ఉద్దేశించారు.

ఆగస్టు 6

చిత్తూరు జిల్లాలో ఈ – క్లస్టర్

♦ చిత్తూరు జిల్లాలో 501 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేస్తున్న ఎలక్ట్రానిక్ ఉపకరణాల తయారీ క్లస్టర్ (ఈ-క్లస్టర్)కు కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ మంత్రిత్వ శాఖ తుది అనుమతులు జారీచేసింది.

ఆగస్టు 8

విజయవాడలో విద్యుత్‌సౌధ ప్రారంభం

♦ విజయవాడలోని గుణదలలో నిర్మించిన విద్యుత్ సౌధ, ఆంధ్రప్రదేశ్ స్టేట్ లోడ్ డిస్పాచ్ సెంటర్ (ఏపీఎస్ఎల్‌డీసీ)ను సీఎం చంద్రబాబుతో కలిసి గవర్నర్ నరసింహన్ ప్రారంభించారు. సంతోషానికి చిహ్నంగా ఈ భవనాలకు 'సమృద్ధి' అనే పేరు పెట్టాలని గవర్నర్ సూచించారు.

ఆగస్టు 9

ప్రపంచ ఆదివాసీ దినోత్సవం

♦ ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా అరకులో నిర్వహించిన కార్యక్రమంలో సీఎం చంద్రబాబు, గవర్నర్ నరసింహన్ పాల్గొన్నారు. రాష్ట్రంలో 34 తెగల్లో 27.39 లక్షల మంది గిరిజనులు ఉన్నారు. వీరి సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని రూ. 3,520 కోట్లు కేటాయించినట్లు సీఎం తెలిపారు.



రచయిత
- సీహెచ్. కృష్ణప్రసాద్
విషయ నిపుణులు

IBPS - RRBs Recruitment

No. of Questions: 80 **Maximum Marks: 80** **Time: 45 Mts.**

ప్రతిభ

IBPS Officers Prelims Model Paper - 2017

(నిన్నటి తరువాయి)

Directions (Q.31 - 35): Below is given a passage followed by several possible inferences which can be drawn from the facts stated in the passage. You have to examine each inference separately in the context of the passage and decide upon its degree of truth or falsity. Mark answer

1) If the inference is "definitely true" i.e. it properly follows from the statement of facts given.
2) If the inference is "probably true" though not "definitely true" in the light of the facts given.
3) If the data are inadequate i.e. from the facts given you cannot say whether the inference is likely to be true or false.
4) If the inference is "probably false" though not "definitely false" in the light of the facts given.
5) If the inference is "definitely false" i.e. it cannot possibly be drawn from the facts

Note: Each of the five questions has only one distinct answer i.e. no two questions can have the same answer. If you get same answer for more than one question, consider both again and decide which one of the two would more definitely be that answer and same way review other also.

The first time I saw The Wizard of Oz, the story bewitched me the second time I saw The Wizard of Oz, the special effects amazed me. The third time I saw The Wizard of Oz, the photography dazzled me. Have you ever seen a movie twice, three times? You notice subtleties and hear sounds you completely missed the first time around. It's the same on the phone. Be-cause your business conversations are more consequential than movies, you should listen to them two, may be three times. Often we have no clear idea of what really happened in our phone conversation until we hear it again. You'll find shadings more significant than the colour of Toto's collar - and more scarecrows than you imagined who 'haven't got a brain!' How do you listen to your important business conversations again? Simply legally and ethically tape record them. I call the technique of recording and analyzing your business conversations for subtleties Instant Replay.

31. The movie The Wizard of Oz' will help improve business conversation.

32. For most, if they watch a movie more than once, different aspects in different order, like special effects, photography, story, music etc. would impress in a better way.

33. The tips are given for understanding business conversation.

34. The advice is being given to the sales team.

35. The author watches most movies more than twice.

Directions (Q.36 - 40): In each of the questions/ set of questions below are given two statements followed by two conclusions numbered I and II. You have to assume everything in the statements to be true even if they seem to be at variance from commonly known facts and then decide which of the two given conclusions logically follows from the information given in the statement. Give answer

1) If only conclusion I follows.
2) If only conclusion II follows.
3) If either conclusion I or conclusion II follows.
4) If neither conclusion I nor conclusion II follows.
5) If both conclusions I and II follow.

36. Statements: Some pins are clips.
Some clips are pens.
Conclusions: I. Some pins are pens.
II. No pin is a pen.

(Q.37-39):
Statements: All D's are A's.
All A's are C's.

37. Conclusions: I. Some C's are D's.
II. Some A's are D's.

38. Conclusions: I. All D's are C's.
II. Some D's are not A's.

39. Conclusions: I. All A's are D's.
II. All C's are A's.

40. Statements: All doors are windows.
Some windows are clips.
Conclusions: I. Some clips are doors.
II. Some windows are doors.

Quantitative Aptitude

41. 8 men can complete a piece of work in 20 days. 8 women can complete the same work in 32 days. In how many days will 5 men and 8 women together complete the same work?
1) 16 days 2) 12 days 3) 14 days
4) 10 days 5) None of these

42. The area of a square is 1024 sq. cm. What is the respective ratio between the length and the breadth of a rectangle whose length is twice the side of the square and breadth is 12 cm. less than the side of the square?
1) 5 : 18 2) 16 : 7 3) 14 : 5
4) 32 : 5 5) None of these


43. The sum of five consecutive even numbers of set-A is 220. What is the sum of a different set of five consecutive numbers whose second lowest number is 37 less than **double** of the lowest number of set -A?
1) 223 2) 225 3) 235
4) 243 5) None of these

44. The bus fare for one person is Rs. 420 from Agra to Aligarh and train fare between the same places for one person is equal to threefourth the bus fare for two persons between the same places. What is the total fare paid by 2 persons travelling by bus and 4 persons travelling by train between the two places?
1) Rs. 3,360 2) Rs. 3,460 3) Rs. 3,440
4) Rs. 3,406 5) None of these

45. The respective ratio between the speeds of a car, a jeep and tractor is 3 : 5 : 2. The speed of the jeep is 250 percent of the speed of the tractor which covers 360 km in 12 hours. What is the average speed of car and jeep together?
1) 60 km/hr. 2) 75 km/hr. 3) 40 km/hr.
4) Cannot be determined
5) None of these

Directions (Q.46 - 50): Study the following bar-graph carefully and answer the following questions.

Earnings (in rupees) of three different persons on four different days



46. What is Gita's average earnings over all the days together?
1) Rs.285 2) Rs.290 3) Rs.320
4) Rs.310 5) Rs.315

47. What is the total amount earned by Rahul and Naveen together on Tuesday and Thursday together?
1) Rs.1,040 2) Rs.1,020 3) Rs.980
4) Rs.940 5) Rs.860

48. Gita donated her earnings of Wednesday to Naveen. What was Naveen's total earnings on Wednesday after Gita's donation?
1) Rs.520 2) Rs.550 3) Rs.540
4) Rs.560 5) Rs.620

49. What is the difference between Rahul's earnings on Monday and Gita's earnings on Tuesday?
1) Rs.40 2) Rs.20 3) Rs.50
4) Rs.30 5) Rs.10

50. What is the respective ratio between Naveen's earnings on Monday, Wednesday and Thursday?
1) 7 : 3 : 5 2) 8 : 6 : 5 3) 8 : 7 : 4
4) 9 : 5 : 4 5) 9 : 3 : 4

Directions (Q.51 - 55): Study the following table carefully to answer the questions that follow:

Monthly Rent (in Rs. thousands) at five different places in six different years

	Place				
Years	Churchgate	Dadar	Kandivali	Borivali	Virar
2005	5.3	3.8	1.5	2.7	1.1
2006	12.5	8.3	3.4	4.8	2.1
2007	16.7	11.7	5.5	6.6	1.8
2008	20.9	13.6	9.8	12.7	3.6
2009	25.8	14.5	11.5	14.1	5.5
2010	30.3	20.9	15.6	15.9	7.8

51. In which place the monthly rent did not increase consistently from year 2005 to 2010?
1) Churchgate 2) Dadar 3) Kandivali
4) Borivali 5) Virar

52. In which year at Churchgate, the monthly rent increased more than 100 percent from the previous year?
1) 2006 2) 2007 3) 2008
4) 2009 5) 2010

53. What was the difference between the monthly rent at Dadar in the year 2009 and Borivali in the year 2007?
1) Rs.7,600 2) Rs.7,900 3) Rs.8,100



4) Rs.8,600 5) None of these

54. Monthly rent at Kandivali in the year 2008 was approximately what percent of the total monthly rent at Virar over all the years together?
1) 30 2) 33 3) 38 4) 42 5) 45

55. Which city was most expensive in terms of rent?
1) Churchgate 2) Dadar 3) Kandivali
4) Borivali 5) Virar

Directions (Q.56 - 60): In the following questions two equations numbered I and II are given. You have to solve both the equations and - Give answer

1) If $x > y$ 2) If $x \geq y$
3) If $x < y$ 4) If $x \leq y$
5) If $x = y$ or the relationship cannot be established

56. I. $5x^2 - 18x + 9 = 0$
II. $20y^2 - 13y + 2 = 0.$

57. I. $x^3 - 878 = 453$
II. $y^2 - 82 = 39$

58. I. $\frac{3}{\sqrt{x}} + \frac{4}{\sqrt{x}} = \sqrt{x}$ II. $y^3 - \frac{(7)^{7/2}}{\sqrt{y}} = 0$

59. I. $9x - 15.45 = 54.55 + 4x$
II. $\sqrt{y + 155} - \sqrt{36} = \sqrt{49}$

60. I. $x^2 + 11x + 30 = 0$ II. $y^2 + 7y + 12 = 0$

Directions (Q.61 - 65): What will come in place of the question mark (?) in the following number series?

61. 7 20 46 98 202 (?)
1) 420 2) 410 3) 310
4) 320 5) None of these

62. 210 209 213 186 202 (?)
1) 138 2) 77 3) 177
4) 327 5) None of these

63. 27 38 71 126 203 (?)
1) 212 2) 202 3) 301
4) 312 5) None of these

64. 435 354 282 219 165 (?)
1) 103 2) 112 3) 120
4) 130 5) None of these

65. 4 200 369 513 634 (?)
1) 788 2) 715 3) 734
4) 755 5) None of these

Key

31-5	38-1	45-1	52-1	59-5
32-4	39-4	46-2	53-2	60-3
33-1	40-2	47-4	54-5	61-2
34-2	41-1	48-3	55-1	62-2
35-3	42-5	49-1	56-1	63-5
36-3	43-5	50-5	57-2	64-3
37-5	44-1	51-5	58-5	65-3.

(మిగతా ప్రశ్నలు రేపటి పేజీల్లో)

Mail your feedback to..
pratibhadesk@eenadu.net

కానుకలు ఇస్తారా.. కాసులు చెల్లిస్తారా?

● మిగిలిపోయిన చంద్రన్న తోఫా ● డీలర్ల వద్దే రూ.50.81లక్షల విలువైన కానుకలు

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా రంజాన్ పండగను పురస్కరించుకొని ముస్లింకార్డుదారులకు చంద్రన్న రంజాన్ తోఫా అందిస్తోంది. ఇందుకు కోట్లాది రూపాయలు వెచ్చిస్తోంది. రెండు మాసాలు గడిచినా మిగిలిపోయిన కానుకలు తిరిగి ఇచ్చేయకుండా చౌకదుకాణాల డీలర్లు జాప్యం చేస్తున్నారు. చివరకు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ స్పందించారు. డీలర్ల నుంచి కానుకలు స్వాధీనం చేసుకుంటారా లేక కానుకలయ్యే డబ్బులు వసూలు చేస్తారా అంటూ సివిల్‌సప్లై డీఎంకు లేఖ రాయగా అది ఈనెల 8న జిల్లా పౌరసరఫరాల అధికారికి చేరింది. చంద్రన్న రంజాన్‌తోఫా సంబంధించి మిగిలిపోయిన చక్కెర, సేమియా, గోధుమ పిండి, నెయ్యి, బ్యాగులను తిరిగి ఇవ్వాల్సి ఉంది. బ్యాగులు మినహా మిగిలిన సరకులు తిరిగి చెల్లించాలని, లేదంటే డబ్బులు కట్టాలని ఆదేశాలు వచ్చాయి. జిల్లాలో 2,23,642 మంది ముస్లింకార్డుదారులు ఉండగా 2.23 లక్షల కానుకలను సరఫరా చేశారు. జూన్ 26న రంజాన్ నిర్వహించగా ఆనెలలో 19 నుంచి నెలాఖరు వరకు డీలర్లు కానుకలు ఈ.పాస్‌లో వేలిముద్రలు స్వీకరించి పంపిణీ చేశారు. మిగిలిపోయిన రూ.50.81లక్షల విలువైన కానుకలను డీలర్లు తప్పనిసరిగా పౌరసరఫరాల గోదాములకు స్వాధీనం చేయాల్సి ఉంది. లేనిపక్షంలో ఒక్కో కిట్‌కుగాను పూర్తి ఖరీదు రూ.304 చెల్లించాలి. రెండు మాసాల తర్వాత తీరిగ్గా రాష్ట్ర పౌరసరఫరాల శాఖ సరకులకు ధరలు నిర్ణయించడంతో డీలర్లు తలలు పట్టుకుంటున్నారు. కానుకలు లేకపోతే డబ్బులు చెల్లించాల్సి వస్తుందని ముందుగానే తెలిస్తే మిగిలిపోయిన వాటిని తమ సొంత అవసరాలకు వినియోగించుకొనేవారం కాదు కదా అంటూ వాపోతున్నారు.

కమిషనరేట్ నిర్ణయించిన ధరలు

సరకు	పరిమాణం	వాస్తవ ధర
చక్కెర	కిలో	రూ. 45.72
సేమియా	కిలో	రూ. 36.86
గోధుమపిండి	కిలో	రూ. 27.31
నెయ్యి	100 గ్రాములు	రూ. 39.15

జిల్లాలో మిగిలిపోయిన తోఫా వివరాలు

సరకు	పరిమాణం	మొత్తం
చక్కెర	17,667 కేజీలు	రూ. 16,15,470
సేమియా (వర్మిసెల్లి)	16,546 కేజీలు	రూ. 6,09,885.56
గోధుమపిండి	16,162 (కిట్లు)	రూ. 22,06,921.10
నెయ్యి	16,586 కిట్లు	రూ. 6,49,341.90
బ్యాగులు	19,719	-----------
మొత్తం	---------	రూ. 50,81,619.04



చంద్రన్న కానుకలు పంపిణీ చేస్తున్న నేతలు (పాతచిత్రం)

కానుకలు ఇవ్వకపోతే డబ్బు వసూలు చేస్తాం

- సుబ్రహ్మణ్యం, డీఎస్‌వో

మిగిలిపోయిన కానుకలను డీలర్లు తిరిగి వెనక్కు ఇచ్చేయాలి. లేని పక్షంలో నిర్దేశిత మొత్తం చెల్లించాలని ఉత్తర్వులు వచ్చిన మాట వాస్తవమే. విషయాన్ని జేసీ దృష్టికి తీసుకెళ్లాం. ఏఎస్‌వోలు, తహసీల్దార్లకు ఈ ఉత్తర్వులు పంపి డీలర్లు వాటిని గోదాముల్లో స్వాధీనపరిచేలా చర్యలు తీసుకుంటాం. లేనిపక్షంలో డీలర్ల నుంచి డబ్బులు వసూలు చేస్తాం. కానుకలు తిరిగి వెనక్కు ఇవ్వకుండా, వాటి పూర్తిధర చెల్లించకుండా డీలర్లు తప్పించుకోలేరు. ప్రతినెలా ఆర్వో చెల్లించే సమయంలో వసూలు చేసేలా చర్యలు తీసుకుంటాం.



జనసందోహం నడుమ సాగుతున్న రథోత్సవం

రమణీయం.. సిద్ధేశ్వరుని రథోత్సవం

ఆలూరు పట్టణం, న్యూస్‌టుడే : ఆలూరు పట్టణం కోటవీధిలో వెలసిన సిద్ధేశ్వరస్వామికి రథోత్సవం సోమవారం సాయంత్రం అంగరంగ వైభవంగా జరిగింది. వేలాది మంది భక్తుల జయజయధ్వానాల నడుమ తేరు ముందుకు సాగింది. స్థానిక తేరు బజారు నుంచి బసవన్న కట్ట వరకు భక్తులు పోటీపడి లాగారు. అంతకుముందు సిద్ధేశ్వరస్వామి ఆలయం నుంచి స్వామి ఉత్సవ విగ్రహాన్ని పల్లకిలో తీసుకొచ్చి రథంలో ఆశీనులను చేశారు. అర్చకులు రేణుకారాధ్యస్వామి ఆధ్వర్యంలో విశేష పూజలు జరిపారు. అనంతరం రథోత్సవం ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని తిలకించేందుకు వివిధ ప్రాంతాల నుంచి వేలాదిమంది భక్తులు తరలివచ్చారు. కోలాటం, చెక్కభజన చూపరులను అలరించాయి. పంచాయతీరాజ్ కమిషనరు రామాంజనేయులు, రాష్ట్ర జలవనరుల కమిటీ సభ్యుడు కుమార్‌గౌడ్, సర్పంచి రుక్మిణి తదితరులు రథోత్సవంలో పాల్గొన్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఆలూరు, హాలహర్వి ఎస్సైలు ధనుంజయ, కృష్ణమూర్తి ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.



విశేష అలంకరణలో సిద్ధేశ్వరస్వామి

ఇంటిలిజెన్స్ ప్రాంతీయ అధికారికి రాష్ట్రపతి పతకం

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే: పోలీసుశాఖ ఇంటిలిజెన్స్ ప్రాంతీయ అధికారి డి.నరహరకి అరుదైన గౌరవం దక్కింది. ఈయన సేవలను మెచ్చిన రాష్ట్ర ప్రభుత్వం చేసిన సిఫారసు మేరకు కేంద్రం రాష్ట్రపతి పతకం (పీపీఎం) ప్రకటించింది. అనంతపురం జిల్లాకు చెందిన ఈయన 1985లో ఎస్ఐగా పోలీసుశాఖలో చేరారు. నెల్లూరు, ప్రకాశం జిల్లాలో పనిచేసి 2002లో సీఐగా పదోన్నతి పొంది ప్రకాశం, గుంటూరు జిల్లాల్లో పనిచేశారు. 2010లో డీఎస్పీగా పదోన్నతి పొంది ప్రకాశం జిల్లాలో 2014 ఏఎస్పీగా పదోన్నతి పొంది ఇంటిలిజెన్స్ ప్రాంతీయ అధికారిగా నియమితులయ్యారు. 2003లో సేవాపతకం, 2006లో ఇండియన్ పోలీసు పతకం, 2014లో ఉత్తమ సేవాపతకం అందుకున్న ఈయన ఇప్పటి వరకు 172 నగదు, ఉత్తమసేవల పురస్కారాలు అందుకున్నారు. రాష్ట్రపతి పతకానికి ఎంపికైన నరహరని ఉన్నతాధికారులు అభినందించగా, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.



నరహర



మహానందిలో నిత్యాన్నదానానికి రూ.లక్ష విరాళం అందజేస్తున్న దాత తరపు ప్రతినిధి (మధ్యలోని వ్యక్తి)

అన్నదానానికి విరాళం

మహానంది, న్యూస్‌టుడే: మహానంది పుణ్యక్షేత్రంలో దేవస్థానం ఆధ్వర్యాన నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి సోమవారం నంద్యాలకు చెందిన దాత గూడ లక్ష్మీశ్వరమ్మ తులసిరెడ్డి జ్ఞాపకార్థంగా వారి ప్రతినిధి మనోహర్ రెడ్డితో పంపిన నగదు రూ. లక్షను ఆలయ పర్యవేక్షకులు ఒ.వెంకటేశ్వర్లుకు అందజేశారు. దేవస్థానం తరపున ఆయనకు గుర్తింపు బాండును, తీర్థప్రసాదాలను అందజేసి అభినందించారు. మహానంది పుణ్యక్షేత్రంలో సోమవారం నిత్యాన్నదాన పథకానికి మరో దాత రూ.10,116 విరాళంగా అందజేశారు. నంద్యాలకు చెందిన రామ్మోహన్ అన్నదానం ఇన్‌ఛార్జి పార్వతికి ఆ మొత్తం అందజేశారు. దేవస్థానం తరపున గుర్తింపు బాండును, తీర్థప్రసాదాలను ఆయనకు అందజేశారు.

సమస్యల పరిష్కారం కోసం పోరాటం

కర్నూలు విద్య, న్యూస్‌టుడే: మున్సిపల్ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమంతో పాటుగా సమాంతరంగా తెలుగు మాధ్యమాన్ని కొనసాగించాలని, అపరిష్కృతంగా ఉన్న సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటం చేస్తామని రాష్ట్రోపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఇ.షణ్ముర్తి, జిల్లా ప్రధాన కార్యదర్శి హెచ్.తిమ్మన్న హెచ్చరించారు. సోమవారం స్థానిక సలాంఖాన్ భవనంలోని కార్యాలయంలో సంఘం జిల్లా అధ్యక్షులు జీవీఎస్.ప్రసాదరెడ్డి అధ్యక్షతన జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ పండిత, పీఈటీ, అప్‌గ్రేడ్ పోస్టులను పదోన్నతుల ద్వారా తక్షణమే భర్తీ చేయాలని, పురపాలక ప్రాథమికోన్నత పాఠశాలలో అవసరమైన పాఠశాల సహాయకుల పోస్టులు మంజూరు చేయాలన్నారు. మున్సిపల్ ఉపాధ్యాయులకు పీఎఫ్ సౌకర్యం కల్పించాలని, ప్రధానోపాధ్యాయుల గజిడెడ్ హోదా ఉత్తర్వు 40ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉర్దూ మాధ్యమ పాఠశాల సహాయకుల పోస్టులు మంజూరు చేయాలని, అర్ధ వేతన సెలవులు నగదుగా మార్చుకొనే విధానం అమలు చేయాలని, సర్వీసు రూల్స్‌లోని అనుమానాలను నివృత్తి చేయాలని కోరారు. సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు యు.సుబ్బరాయుడు, జి.బసవరాజు, రాష్ట్ర కార్యదర్శి ఎంఎండీ.షఫి, సి.రమేష్, కె.నారాయణ, ఎస్.గోకారి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న షణ్ముర్తి


412 మందికి ప్రశంసా పత్రాలు

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే: 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మంగళవారం ఉదయం 9 గంటలకు కొండారెడ్డి బురుజు సమీపంలోని పోలీసు కవాతు మైదానంలో జరగనున్నాయి. కలెక్టర్ ఎస్.సత్యనారాయణ జాతీయజెండాను ఆవిష్కరించనున్నారు. అనంతరం పోలీసు దళాల గౌరవ వందనం స్వీకరించనున్నారు. ఉదయం 9.35 గంటలకు స్వాతంత్ర్య దినోత్సవ సందేశం, అనంతరం సాయుధ దళాల కవాతు ఉంటుంది. స్వాతంత్ర్య సమరయోధులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, పుర ప్రజలు, ఆహ్వానితులను కలిసి అభినందనలు తెలియజేయనున్నారు. 9.56 గంటల నుంచి 11 గంటల వరకు బాలబాలికల సాంస్కృతిక కార్యక్రమాలు జరగనున్నాయి. ఉత్తమ సేవలందించిన 19 మంది జిల్లా అధికారులు, ఉద్యోగులు మొత్తం కలిసి 412 మందికి ప్రశంసా పత్రాలను కలెక్టర్ చేతుల మీదుగా అందజేయనున్నారు. జిల్లా సచివాలయంలో జేసీ ప్రసన్న వెంకటేష్ జాతీయ జెండాను ఆవిష్కరించనున్నారు.

పారదర్శకత ఏదీ?

కర్నూలు నేరవిభాగం : ప్రశంసా పత్రాల విషయంలో పారదర్శకత లోపిస్తోంది. ప్రధానంగా పోలీసుశాఖ విషయంలో ప్రతిసారి విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఈ ఏడాది డీఎస్పీ స్థాయి మొదలు హోంగార్డులు, మినిస్టీరియల్ ఉద్యోగులు కలిపి 72 మంది ఉండగా, కుటుంబ మంత్రణానికి సంబంధించి ముగ్గురు ఉన్నట్లు జాబితా వెల్లడించారు. దీనిని పరిశీలిస్తే నిజాయతీగా పనిచేసిన పోలీసులకు, కష్టపడి రాత్రిబంవళ్లు గస్తీ విధులు నిర్వర్తించే పోలీసులకు ఇచ్చిన దాఖలాలు లేవు. కోవెలకుంట్ల భారీ చోరీ కేసులో నిందితుడిని పట్టించి, రికవరీ చేసిన కానిస్టేబుల్ చిన్నబ్బికి, నంద్యాలలో ఒకటిన్నర కేజీ బంగారు రికవరీలో కీలకంగా పనిచేసిన కానిస్టేబుల్‌కు లభించలేదు. రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఫ్యాక్షన్ హత్య జరిగిన నేపథ్యంలో సంబంధిత అధికారి జాబితాలో ఉండటం విశేషం. ఇలా చెబుతూపోతే అధికశాతం అనర్హులే తేలుతారు. ప్రతిసారి అనర్హులకు, అధికారుల సేవలో తరించే సిబ్బందికి ప్రశంసాపత్రాలు ఇవ్వటంతో మిగిలినవారు నిరాశనిస్పృహకు లోనవుతున్నారు.

దేశభక్తి ఉప్పొంగే ప్రదేశాలివి!



పంద్రాగస్టు అనగానే దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన రోజని ఎవర్ని అడిగినా చెబుతారు. దాన్ని సాధించడానికి జరిగిన ఉద్యమాలు... పోరాటం సాగించిన నేతలు గుర్తొస్తారు. మరి ఆనాటి పోరాటాలు జరిగిన ప్రదేశాలు మీకు తెలుసా? ఆ ప్రదేశాలను తల్చుకుంటే చాలు అప్పటి ఉద్యమాలు గుర్తొచ్చి దేశభక్తి ఉప్పొంగుతుంది. అవే ఇవి!

బారక్‌పూర్, పశ్చిమ్‌బంగ

ప్రథమ స్వాతంత్ర్య సమరం మొదలైంది ఇక్కడి నుంచే. తన కమాండర్లపై మంగళ్ పాండే తిరుబాటు చేస్తున్నట్టు ప్రకటించడంతో 1857 సిపాయీల తిరుగుబాటు ప్రారంభమైంది. బ్రిటిష్ పాలకులపై దాదాపు రెండు వందల ఏళ్లపాటు సాగిన పోరాటానికి ఇదే తొలిమెట్టు.

ఝాన్సీ, ఉత్తర్ ప్రదేశ్



రాణి ఝాన్సీ లక్ష్మీ బాయికి చెందిన ఈ నగరంలో సిపాయీల తిరుగుబాటు మరో మలుపు తిరిగి పాలకులపై యుద్ధంగా మారడానికి వేదికైంది.

చంపారన్, బిహార్



గాంధీజీ తొలి విజయానికి వేదిక ఇది. బ్రిటిష్‌వారు ఆహార ధాన్యాలకు బదులు వాణిజ్యపంటల్ని పండించమని బలవంతం చేశారు. గాంధీజీ భారత దేశానికి తిరిగొచ్చాక ఈ అంశంపై వ్యతిరేకిస్తూ చంపారన్ సత్యాగ్రహం నిర్వహించారు. ఇలా అహింసా ఉద్యమం మొదలైంది.



జలియన్ వాలా బాగ్, పంజాబ్

తెల్ల దొరల దురాగతానికి నిదర్శనంగా నిలిచిన ప్రాంతమిది. ఏప్రిల్ 13, 1919లో బ్రిటిష్ సైనికులు డయ్యర్ ఆధ్వర్యంలో అమాయక ప్రజలపై కాల్పులు జరిపారు. ఈ దుర్ఘటనలో 379 మంది మరణించారు. 1200 మందికి పైగా గాయాల పాలయ్యారు.



చౌరీ చౌరా, ఉత్తర్ ప్రదేశ్

1922లో సహాయ నిరాకరణ ఉద్యమం ఉధృతంగా జరుగుతున్నప్పుడు ఈ ప్రాంతం వార్తల్లోకెక్కింది. పోలీసుల దౌర్జన్యాలపై ఆగ్రహించిన ప్రజలు చౌరీ చౌరా పోలీస్ స్టేషన్ని దహనం చేశారు. కొంతమంది పోలీసులు ప్రాణాలు కోల్పోయారు. దీంతో గాంధీజీ ఆ ఉద్యమాన్ని నిలిపివేశారు.

కాకొరి, ఉత్తర్ ప్రదేశ్



ఉద్యమాల కోసం డబ్బు అవసరమయ్యింది. దీంతో 1925 ఆగస్టు 9న బ్రిటిష్ ప్రభుత్వం రవాణా చేస్తున్న నిధి నుంచి ఉద్యమకారులు ఎనిమిది వేల రూపాయల్ని లూటీ చేశారు. ఈ సంఘటన ప్రభుత్వాన్ని కలవరపెట్టింది. చరిత్రలో బ్రిటిష్‌వారి సంపద లూటీ జరగడం ఇదే ప్రథమం.

దండి, గుజరాత్



స్వాతంత్ర్య సమరంలో ముఖ్య ఘట్టమైన ఉప్పు సత్యాగ్రహం జరిగింది ఇక్కడే. 1930లో ఉప్పుపై పన్ను పెంచినందుకు నిరసనగా దాన్ని ప్రభుత్వ వ్యతిరేకతకు సాధనంగా గాంధీజీ ఈ ఉద్యమాన్ని నిర్వహించారు. భారత స్వాతంత్ర్య పోరాటంపై బ్రిటిష్ వారి దృక్పథం మారడానికి ఇది ఎంతో దోహద పడింది.

చీరాల - పేరాల, ఆంధ్రప్రదేశ్



స్వాతంత్ర్యోద్యమంలో తెలుగు వారి పోరాట పటిమకు చీరాల - పేరాల కేంద్రంగా నిలిచాయి. స్వాతంత్ర్య సమరయోధుడు దుగ్గిరాల గోపాలకృష్ణయ్య ఆధ్వర్యంలో జరిగిందిది. అసలు ఉద్యమం ఎలా వచ్చిందంటే... 1919లో బ్రిటిష్ ప్రభుత్వం (గతంలో గుంటూరు జిల్లా) ప్రకాశం జిల్లాలోని చీరాల-పేరాల గ్రామాలను కలిపి పురపాలక సంఘంగా చేయడంతో ప్రజలపై పన్నుల భారం అధికమైంది. ఈ రెండు గ్రామాల్లోని 15,000 జనాభా ఆదాయం నాలుగు వేల రూపాయలు. కానీ బ్రిటిష్‌వారు పన్నుల పేరుతో నలభైవేల రూపాయలు లాక్కునే ప్రయత్నాలు చేశారు. దీన్ని వ్యతిరేకిస్తూ పురపాలక సంఘం రద్దు చేయాలని ప్రజలంతా ఉద్యమించారు. దుగ్గిరాల గోపాలకృష్ణయ్య నాయకత్వంలో ఆందోళన మొదలుపెట్టారు. వేయి మంది సభ్యులతో 'రామదండు' అనే స్వచ్ఛంద సంస్థను ఏర్పాటు చేశారు. విజయవాడ కాంగ్రెస్ సమావేశాల సందర్భంగా గాంధీజీ వచ్చినప్పుడు సమస్యను ఆయనకు వివరించారు. మహాత్ముడు చీరాలను సందర్శించి ఊరు ఖాళీ చేస్తే మున్సిపాలిటీ దానంతట అదే రద్దవుతుందనే సూచన ఇచ్చారు. దీంతో ఆ రెండు గ్రామాల ప్రజలు ఊరు వదిలేసి పక్కనే ఉన్న ప్రదేశంలో 'రామ్‌నగర్' పేరుతో కొత్త నివాసాలు ఏర్పాటు చేసుకున్నారు. 11నెలల పాటు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటూ ఉద్యమాన్ని కొనసాగించారు.

హాయ్! బుజ్జీ!!



ఎప్పుడూ నిజం మాట్లాడితే కష్టాల్లో అందరూ మనకు తోడుగా ఉంటారు
– గాంధీజీ

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Pull = లాగు
- అపరాధం = తప్పు

నవ్వుల జల్లులు!

వనజ: దుస్తులుతకవే అంటే ఇంటికి తీసుకెళతానంటావేంటి?

పనిమనిషి: ఇప్పుడివి ఉతికే ఓపిక లేదమ్మా. మా ఇంట్లో వాషింగ్ మెషీన్‌లో వేసి తెస్తా!

- పీవీ రమణకుమార్, చిలకలూరి పేట

చిలిపి ప్రశ్న

నింగీ నేలా కలిసేదెప్పుడు?

- కృష్ణవేణి, విశాఖపట్నం


ఏమిటిది?

పదాల అమరికను బట్టి వచ్చే పదబంధాన్ని కనిపెట్టగలరా?



బొమ్మల్లో ఏముంది?

బొమ్మల ఆంగ్ల పేర్లు గడుల్లో రాసి రంగు గడుల్లోని అక్షరాల్ని వరుసగా చదివితే ఓ సందేశం వస్తుంది.



జవాబులు: బొమ్మల్లో ఏముంది:1. Bird 2. Nose 3. Dove 4. Bear 5. Jeep 6. Cave 7. Corn 8. Door 9. Tree 10. Neck 11.Cart 12. Gems 13. Hand 14. Ball 15. Yawn దాగిన సందేశం: INDEPENDENCE DAY **చిలిపిప్రశ్న:** కలిపి రాసినప్పుడు! **ఏమిటిది:** Get up and go

స్వాతంత్ర్య స్ఫూర్తి.. వికాస దీప్తి

జిల్లాలో ప్రప్రథమం

జిల్లాలో తొలి విద్యాసంస్థ: నంద్యాలలో బాలుర బోర్డింగ్ హైస్కూల్ (1855)
జిల్లాలో మొదటి కళాశాల: ఉస్మానియా కళాశాల
తొలి రైలు బ్రిడ్జి: తుంగభద్రానదిపై మంత్రాలయం వద్ద నిర్మించారు.
జిల్లాలో మొదటి పంచాయతీ: కోడుమూరు (1959)
జిల్లా పరిషత్ తొలి చైర్మన్: కోట్ల విజయభాస్కర్‌రెడ్డి
కర్నూలు తొలి పార్లమెంట్ సభ్యులు: హెచ్ సీతారామిరెడ్డి (కాంగ్రెస్ 1952)
నంద్యాల తొలి పార్లమెంట్ సభ్యులు: శేషగిరిరావు (ఇండిపెండెంట్ 1952)
మొట్టమొదట విద్యుత్తు వెలుగు వచ్చింది : కర్నూలు పట్టణం (1928)
జిల్లా నుంచి వెలువడిన తొలి పత్రిక: అరుణోదయం పక్ష పత్రిక.
జిల్లా సహకార సంఘాల వ్యవస్థాపకులు: మాచాని సోమప (ఎమ్మిగనూర్ వీకర్స్ ఆపరేటివ్ సొసైటీ -1938)
తొలి పశుక్షేత్రం : బనవాసి (1928)
రాయలసీమలో అతిపెద్ద మార్కెట్ యార్డ్: ఆదోని
వైద్యకళాశాల తొలి పిన్సిపల్: డాక్టర్ సి. వెంకటరామయ్య
మొదటి రిజిస్ట్రేషన్ కారు: ఏపీక్యూ అప్పటి కలెక్టర్ బి.ఎన్ దత్తా పేరు మీద రిజిస్టర్ అయింది.

- 1952లో కర్నూలులో ప్రారంభించిన బీఈడీ కళాశాల రాయలసీమ ప్రాంతంలో మొదటిది.
- 1857లో జిల్లాలో మొదటి సారిగా ముత్యాలపాడు గ్రామంలో బాలికల కోసం ప్రత్యేక పాఠశాలను ప్రారంభించారు.
- రాష్ట్రంలో ప్రభుత్వ నిర్వహణలో ఏరాటైన మొట్టమొదటి రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల సిల్వర్ జూబ్లీ కళాశాల. ఆంధ్రరాష్ట్రం అవతరించి 25 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా దీనిని కర్నూలులో ఏరాటు చేశారు.
- జిల్లాలో మొదటి సారిగా గుర్తింపు పొంది రిజిస్టర్ అయిన గ్రంథాలయం పత్తికొండ రీడింగ్ రూం. ఇది 1920 రిజిస్టర్ అయింది.
- తొలి పత్తి వ్యవసాయ పరిశోధనా స్థానం నంద్యాల కేంద్రంగా 1966లో ఏరాటైంది. ఆతర్వాత ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానంగా రూపుదిద్దుకొంది.


జిల్లా న్యాయస్థానం

కర్నూలు సాంస్కృతికం, న్యూస్‌టుడే : నాటి స్వాతంత్ర్య సంగ్రామంలో బ్రిటిష్ వారి నియంతృత్వ పాలనకు వ్యతిరేకంగా జిల్లా వాసులు అలుపెరగని పోరాట స్ఫూర్తిని కనబరిచారు. గాడిచెర్ల హరిసర్వోత్తమరావు, వనం శంకర శర్మ, నివర్తి వెంకట సుబ్బయ్య, టి.చిందంబరం, ఆర్‌కే రామ్, గామాగో, చిదంబరం, మేడం వెంకయ్య శెట్టి, ఖాదర్‌బాద్ నరసింగరావు లాంటి అనేక మంది నాయకత్వం వహించి ప్రజలను ఏకం చేయ సాగారు. గాడిచెర్ల విజయభేరి, ప్రేమ, తుంగభద్ర, దక్కన్ వైశ్య, మాణిక్య ప్రభు, ఉపాధ్యాయ, భద్రవాణి లాంటి పత్రికలు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వెలువడుతూ ప్రజలను చైతన్యవంతులను చేశాయి. శంకర నారాయణ భజన మందిరం, హిందూ, మహమ్మదీయ సంఘం, యూనియన్ క్లబ్, దేశాభిమాని సభ లాంటి సంస్థలు ప్రజల్లో స్వాతంత్ర్య కాంక్ష పెరగడానికి, ఉద్యమం వైపు అడుగులు వేయడానికి ఎంతగానో కృషి చేశాయి. స్వాతంత్ర్యం సిద్ధించడంలో జిల్లా సమరయోధుల పాత్ర ఎంతో ఉంది. 70 సంవత్సరాల స్వాతంత్ర్య భారతావనిలో స్ఫూర్తి రగిలించిన ప్రతి యోధుని గురించి భావితరాలు వారు తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. వారి త్యాగాలను స్మరించుకోవాలి.

సంగ్రామంలో కర్నూలు సర్క్యులర్‌కు ప్రముఖ స్థానం

జాతీయ కాంగ్రెస్ నాయకత్వంలో 1942న క్విట్ ఇండియా ఉద్యమం ప్రారంభమైంది. నాడు మహాత్మాగాంధీ డూ ఆర్ డై అని పిలుపునిచ్చారు. బ్రిటిష్

ఏడు దశాబ్దాల స్వాతంత్ర్య వికాసం

ప్రభుత్వం దేశవ్యాప్తంగా ప్రముఖ నాయకులను అరెస్ట్ చేసింది. నడిపించే నాయకులు లేకపోయినా లక్షలాది మంది ప్రజలు రోడ్ల మీదకు వచ్చి నినదించారు. సమ్మెలు, హర్తాళ్లు చేశారు. ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలిగించారు. ఆ సమయంలో కర్నూలులో కొందరు విప్లవ భావాలతో ఒక సర్క్యులర్ రూపొందించారు. దీన్నే కర్నూలు సర్క్యులర్ అని అంటారు. ఆంధ్రదేశమంతటా ప్రజలు టెలిఫోన్ తీగలను తెంపివేయాలని, రైలు పట్టాలను తొలగించి వేయాలని, కార్మికులు సమ్మెకు పిలుపునివ్వాలని, రైల్లో టికెట్ లేకుండా ప్రయాణాలు చేయాలని ప్రభుత్వానికి ఎటువంటి పన్నులు చెల్లించ కూడదని, ప్రభుత్వ ఆజ్ఞలు దిక్కరించాలని పిలుపునిస్తూ ఒక సర్క్యులర్ రూపొందించారు. ఇది రాష్ట్ర మంతటా సంచలనం రేపింది.

- జిల్లాలో క్విట్ ఇండియా ఉద్యమం నాటికి ఇక్కడ ఉద్యమం మరింత తీవ్ర రూపం దాల్చింది. అనేక మంది ప్రభుత్వ ఆజ్ఞలు దిక్కరిస్తూ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారు. హర్తాళ్లు, సమ్మెలు చేశారు. ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలిగించి జైళ్లకు వెళ్లారు. ఈ సమయంలో కర్నూలులోని రాణితోట మైదానంలో జాతీయజెండా ఎగురవేసి వందేమాతర గీతాన్ని ఆలపించాలని తలిచారు. కానీ ప్రభుత్వ నిర్బంధం వల్ల ఎవరూ సాహసించ లేకపోయారు. అటువంటి సమయంలో తిప్పారెడ్డి అనే దేశభక్తుడు కొందరు పిల్లలను తోడుగా తీసుకెళ్లి ధైర్యంగా జెండా ఎగురవేశారు. కర్నూలు సర్క్యులర్ ఘటనతో స్వాతంత్ర్య ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసింది.


జిల్లా పరిషత్ కార్యాలయం

- టీజీ లక్ష్మయ్య శ్రేష్ఠి వెంకమ్మ దంపతులకు 1912 ఫిబ్రవరి 22న ఆదోని పట్టణంలో టీజీఎల్ తిమ్మయ్య శ్రేష్ఠి జన్మించారు. ఈయన చెన్నైలోని పచ్చయ్యప్ప కళాశాలలో ఇంటర్మీడియట్ చదివారు. క్విట్ ఇండియా ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నందుకు రెండు వందల రూపాయలు జరిమానా చెల్లించి అల్లీపురం క్యాంప్ కారాగారంలో 1942 సెప్టంబర్ 7 నుంచి ఆరు నెలల పాటు కఠిన శిక్షను అనుభవించారు. అఖిల భారత కాంగ్రెస్ కమిటీ సభ్యులుగా ఎంపికయ్యారు. వీరికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తామ్రపత్రాన్ని ప్రదానం చేసి సన్మానించింది. హరిజనోద్ధరణకు ఎనలేని సేవ చేసి గాంధేయ సిద్ధాంతాలను అమలు పరచటంలో ఆదర్శవాదిగా పేరుపొందారు.

పంద్రాగస్టు పండగ


నాటి జ్ఞాపకాలు

భారత్ పటానికి ఖైదీల రూపు

ఆదోని గ్రామీణ, న్యూస్‌టుడే : ఆదోనిలోని ప్రత్యేక ఉప కారాగార ఖైదీలు ప్రతిభ చూపారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని 10 రోజులుగా శ్రమించి భారత్ పటాన్ని తీర్చిదిద్దారు. డోన్ పట్టణంలోని శ్రీరాంనగర్‌కు చెందిన బి.రామాంజనేయులు నెల రోజుల కిందట కిడ్నాప్ కేసులో ఆదోని కారాగారానికి వచ్చారు. అతను బేల్దారు పనిచేస్తున్నారు. తనకు ఉన్న పనితనంతో ఇండియా పటాన్ని తయారుచేయాలన్న ఆలోచన వచ్చింది. ఇందుకు జైలర్ రామకృష్ణ యాదవ్ సహకారం అందించడంతో సిమెంటు, ఇసుకతో ఇండియా పటాన్ని తీర్చిదిద్దారు. గోళీలతో తెలుగు, ఇంగ్లిషు, హిందీలో ఇండియా అని రాశారు. ఆదోని పట్టణం రాయనగర్‌కు చెందిన ఆనంద్‌కు ఎంసీ కేసులో 15 రోజుల శిక్ష పడింది. ఆయన సైతం రామాంజనేయులుకు సహకరించారు. రంగులు వేసి అందంగా తీర్చిదిద్దారు. ఈ ఇద్దరు ఖైదీలను జైలర్ రామకృష్ణ యాదవ్ ప్రత్యేకంగా అభినందించారు.


ఖైదీలు వేసిన ఇండియా పటం


రామాంజనేయులు, ఆనంద్

వేప ఆకులో భారతదేశ చిత్రం



ఆదోని సాంస్కృతికం, న్యూస్‌టుడే : ఆదోని మండలం అలసందగుత్తి జడ్పీ ఉన్నత పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న సి.మురళీ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని వేప ఆకులో భారతదేశ చిత్రాన్ని రూపొందించారు. డ్రాయింగ్ ఉపాధ్యాయుడు కీరా ఆధ్వర్యంలో మురళి ఆకును చాకచక్యంగా కత్తిరించి దేశ చిత్రపటాన్ని తయారుచేయడం విశేషం. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రియాజుద్దీన్, ఉపాధ్యాయులు నర్సయ్య, మాధవీలత, అనిత, భాస్కర్, సత్య విద్యార్థిని అభినందించారు.

వీరులారా మీకు.. వేలవేల వందనాలు

ఆలూరు పట్టణం, చిప్పగిరి, న్యూస్‌టుడే : తెల్లదొరలపై తిరగబడి స్వాతంత్ర్య పోరాటంలో చెరగని ముద్ర వేసుకున్నారు ఆలూరు నియోజకవర్గంలోని కొంత మంది సమరయోధులు. నియోజకవర్గంలో మొత్తం 12 మంది స్వాతంత్ర్య సమరయోధులు ఉన్నారు. ఇందులో 11 మంది మరణించగా.. చిప్పగిరి మండలం నేమకల్లు గ్రామానికి చెందిన అక్బర్ అలి చరిత్రకు గుర్తుగా మన మధ్య ఉన్నారు. అప్పట్లో వీరిని గుర్తించి సత్కారాలు కూడా చేశారు. ఇలా ఉండగా ఆలూరుకు చెందిన స్వాతంత్ర్య సమరయోధులు డి.గోవిందదాసు నియోజకవర్గ శాసనసభ్యులుగా సైతం సేవలందించారు.

సమరయోధులకు గుర్తుగా స్తూపం: స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్న సమరయోధుల గుర్తుగా ఆలూరులోని మండల పరిషత్తు కార్యాలయం వద్ద స్తూపాన్ని సైతం ఏర్పాటు చేశారు. సంజీవరెడ్డి, గోవిందదాసు, అక్బర్‌అలీ, పుల్లా అయ్యపరెడ్డి, హెచ్. బసవన్నగౌడ్, బొగ్గుల బాలయ్య, నరసింహారెడ్డి, రామకృష్ణారెడ్డి, హనుమప్ప నాయక్, పాపయ్యచౌదరి ఆనాడు స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్నారు. గాంధీజీతో పాటు స్వాతంత్ర్య ఉద్యమంలో నాయకత్వం వహించారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా తెల్లదొరలను ఎదురుంచి జైలు జీవితం అనుభవించారు. 1942లో క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని ఆంగ్లేయులను ఎదురించడంతో వీరిని అరెస్టు చేసి బళ్లారిలోని హాళీపూర్ జైలులో కొన్ని రోజుల పాటు ఉంచారు.


స్తూపం

ఉద్యమాల్లో అక్బర్ అలీ పాత్ర..: చిప్పగిరి మండలం నేమకల్లు గ్రామానికి చెందిన అక్బర్ అలీ స్వాతంత్ర్య ఉద్యమంలో తనవంతుగా పాత్ర పోషించారు. గ్రామానికి చెందిన సంజీవరెడ్డి, సీతారామిరెడ్డిల నేతృత్వంలో జాతీయ నాయకుల సమావేశాలకు హారవుతూ వారి ఆదేశాల మేరా ఉద్యమాలు నడిపారు. దండి సత్యాగ్రహం నుంచి క్విట్ ఇండియా ఉద్యమం వరకు పలు పోరాటాల్లో పని చేశారు. క్విట్ ఇండియా ఉద్యమంలో భాగంగా కల్లు దుకాణాలను అడ్డుకోవడం, వందేమాతరం గీతాలాపన, గోబ్యాక్ నినాదాలు చేస్తు ఆంగ్లేయుల ఆగ్రహానికి గురయ్యారు. దీంతో ఆయన్ను బళ్లారిలోని జైలుకు తరలించినట్లు అక్బర్ అలి గుర్తు చేశారు.


ఎం.అక్బర్ అలీ